

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 19 • పేజీలు : 12 • శనివారం 19 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


## సుప్రీం చారిత్రక నిర్ణయం



◆ సుప్రీం చరిత్రలో మరో కొత్త అధ్యాయం
◆ కేసుల విచారణ లైవ్ స్ట్రీమింగ్‌కు యత్నం
◆ ప్రత్యేక యాప్ ద్వారా వీక్షించేలా ఏర్పాట్లు
◆ లైవ్ స్ట్రీమింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం
◆ లైవ్ స్ట్రీమింగ్ చేయాలని రెండేళ్ల క్రితం నిర్ణయం
◆ ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ 'సేన లబ సేన' కేసు

**న్యూఢిల్లీ,అక్టోబరు 18 :** సుప్రీంకోర్టు చరిత్రలో మరో కొత్త అధ్యాయం మొదలు కానుంది. ఇకపై సుప్రీంలో జరిగే అన్ని కేసుల విచారణను లైవ్ స్ట్రీమింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందు కోసం రూపొందించిన యాప్ ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ మిగతా 7లో



## ప్రజల ఆకాంక్షల మేరకు నడవాలి

పార్టీ ఎమ్మెల్యేలు,ఎంపీలు,ఎమ్మెల్సీల సమావేశంలో చంద్రబాబు నాయుడు

**అమరావతి,అక్టోబరు 18 (ఆంధ్రపత్రిక):** గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైకాపా సర్వనాశనం చేసిందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు విమర్శించారు. ఆ పార్టీ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. వ్యవస్థలన్నింటిని దెబ్బతీసి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... ఈ సమావేశం పట్ల రాష్ట్రం మొత్తం ఎందుకు ఆసక్తి కనబరుస్తుందో ప్రతీ ఒక్కరూ గ్రహించాలన్నారు. చేసిన పనులను ఎప్పటికప్పుడు సమీక్షించుకుని పార్టీ భవిష్యత్తు దృష్ట్యా నిర్ణయాలు తీసుకోవాల్సిన మిగతా 7లో

◆ ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనావనం చేసిన వైకాపా
◆ వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టించిన జగన్
◆ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన పార్టీ టిడిపి
◆ వైసిపి చేయని తప్పులు లేవని..అందుకే ప్రజలు చిత్తుగా ఓడించారు..
◆ ప్రజలు గెలవాలి..రాష్ట్రం నిలబడాలి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాం..
◆ ఎన్ని అరాచకాలు చేయకపోతే 151 సీట్లు వచ్చిన వైసిపి 11కి పడిపోయిందో ప్రతీ ఒక్కరూ గ్రహించాలి
◆ రైతుల భాగస్వామ్యంతోనూ పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తాం
◆ 2029లో మళ్లీ గెలవాలంటే ఎన్డీఏను అనుసంధానం చేసుకోవాలి
◆ ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ ఎమ్మెల్యేలను భాగస్వాముల్ని చేస్తా..

## ఢిల్లీలో మళ్లీ పెరిగిన కాలుష్యం



**న్యూఢిల్లీ,అక్టోబరు 18 :** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం భారీగా పెరిగిపోయింది. దీపావళి పండుగకు ముందే గాలి నాణ్యత బాగా క్షీణించింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ తక్కువగా ఉన్నట్లు కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం.. ఎన్‌సీఆర్‌లో ఘజియాబాద్‌లో 265, నోయిడాలో 243, గ్రేటర్ నోయిడాలో 228 సహా పలు ప్రాంతాల్లో మిగతా 7లో

## మరోసారి రష్యా పర్యటనకు మోదీ



**న్యూఢిల్లీ,అక్టోబరు 18 :** భారత ప్రధాని నరేంద్ర మోదీ రష్యా పర్యటన ఖరారైంది. మాస్కో అధ్యక్షతన వచ్చే వారంలో జరగనున్న బ్రిక్స్ సదస్సులో మోదీ పాల్గొనున్నారు. ఈమేరకు భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. రష్యాలోని కజన్ వేదికగా ఈనెల 22 నుంచి 24 వరకు 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈసదస్సుకు హాజరవ్వాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ స్వయంగా మిగతా 7లో

## గవర్నర్‌ను రీకాల్ చేయండి..

- కేంద్రానికి సీఎం స్టాలిన్ డిమాండ్



**చెన్నై,అక్టోబరు 18 :** తమిళనాడులో మరోసారి ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య వివాదం రాజుకొంది. గవర్నర్ ఆర్ఎన్ రవి ఉద్దేశపూర్వకంగానే 'ద్రవిడ' అనే పదం పలకకుండా దాటవేశారని ముఖ్యమంత్రి స్టాలిన్ ఆరోపించారు.జాతి ఐక్యతను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన ఆయన్ను మిగతా 7లో

## ఉచిత ఇసుక విధానంలో మార్పులు..



- రీచ్‌ల నుంచి ఇసుకను ట్రాక్టర్లలో తీసుకెళ్లేందుకు అనుమతి
- ఉచిత ఇసుక విధానంలో మార్పులు చేసిన ఏపీ ప్రభుత్వం

**అమరావతి,అక్టోబరు 18 (ఆంధ్రపత్రిక):** ఏపీలో ఉచిత ఇసుక విధానంలో మార్పులు చేస్తూ గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్‌మీనా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక అవసరాలకు రీచ్‌ల నుంచి గతంలో ఎడ్లబండ్ల ద్వారానే ఇసుక తీసుకెళ్లేందుకు మిగతా 7లో



## ఐదేళ్లలో రాక్షస పాలన

- తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరు..
- తెదేపా కార్యాలయంపై దాడి జరిగి నేటికి మూడేళ్లు
- మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి, అక్టోబరు 18 (ఆంధ్రపత్రిక):** ఈసా రైనా ప్రతిపక్ష హోదా వస్తుందేమోనని జగన్ ఆశిస్తున్నారని మంత్రి అనగాని మిగతా 7లో

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం?



- తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ హెచ్చరిక - 21 నుంచి ఏపీలో భారీ వర్షాలు - బంగాళాఖాతంలో అల్పపీడనం మారే ఛాన్స్

**అమరావతి,అక్టోబరు 18 (ఆంధ్రపత్రిక):** తెలుగు రాష్ట్రాల ప్రజలకు మరో బాంబు లాంటి వార్తను చెప్పింది.ఓ వాయుగుండం ఇలా తీరం దాటిందో లేదో.. మరో అల్పపీడనం బంగాళాఖాతంలో ముంచు కొస్తోందని హెచ్చరించింది. ఈ నెల 20న ఉత్తర అండమాన్ మిగతా 7లో

## అమరావతి డ్రోన్ సమ్మిట్



◆ 22,23 తేదీలలో అమరావతి డ్రోన్ సమ్మిట్ నిర్వహణ
◆ ఎపి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న డ్రోన్ సమ్మిట్
◆ అధికారులతో సమీక్షించిన సిఎస్ నీరబ్‌కుమార్

7లో

## 21న అమరులకు నివాళులు..

◆ అక్టోబర్ 21 నుండి 31 వరకు సంస్మరణ దినోత్సవాలు
◆ సర్వీస్ హోంగార్డ్ మరణిస్తే ఎక్స్‌గ్రేషియా అందిస్తాం..
◆ ఏపీ డీజీపీ ద్వారక తిరుమలరావు



**అమరావతి,అక్టోబరు 18 (ఆంధ్రపత్రిక):** అక్టోబర్ 21న సంస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవాడలో నిర్వహిస్తున్నామని.. మిగతా 7లో

## ఉచిత ఇసుక అంటే ఇదేనా..!





◆ మా ప్రభుత్వంలో ఇసుక దోపిడీకి అవకాశం లేకుండా చేశాం..
◆ పారదర్శకంగా ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాం..
◆ ఇసుక తీసే కాంట్రాక్టర్లు అందరూ తెలుగుదేశం పార్టీకి చెందిన వారే
◆ ఉచిత ఇసుక అని చెప్పి..ఇసుకను ఎక్కువ ధరకు విక్రయించడం ఎందుకు?
◆ సిఎం చంద్రబాబునాయుడుపై మాజీ సిఎం వైఎస్ జగన్ మండిపాటు..

**అమరావతి,అక్టోబరు 18 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక అందుబాటులోకి తీసుకొస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ఎన్నికలకు ముందే ప్రజలకు హామీ ఇచ్చారు.అనుకున్నట్లే మిగతా 7లో



## 'సాక్షి'పై పరువు నష్టం దావా కేసు..

◆ విశాఖ కోర్టుకు హాజరైన మంత్రి లోకేశ్
◆ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటాం..
◆ తప్పుడు ప్రచారాలు మానుకోండి
◆ తదుపరి విచారణ నవంబరు 15కు వాయిదా..

**విశాఖ,అక్టోబరు 18 (ఆంధ్రపత్రిక):** ప్రజా కోర్టులో ఎన్డీయే ప్రభుత్వం గెలిచిందని, పరువు నష్టం కేసులో కూడా గెలుస్తామనే మిగతా 7లో

## బస్సులో ప్రయాణించిన వైఎస్ షర్మిల

◆ చంద్రబాబు అధికారంలో వచ్చి నాలుగు నెలలు
◆ రాష్ట్రంలో మహిళలు ఉచిత ప్రయాణం ఎప్పుడు
◆ పథకం అమలు చేయడానికి ఇబ్బందులు ఏమిటి ?
◆ ఆర్టీసీకి డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని అని నా ?
◆ ఇప్పుడు మహిళల కోసం 300 కోట్లు ఖర్చు చేయలేరా ?
◆ మీ సూపర్ సిక్స్ హామీల్లో 4 పతకాలు మహిళలవే..





**విజయవాడ,అక్టోబరు 18 (ఆంధ్రపత్రిక):** ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇవాళ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. తోటి ప్రయాణికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బస్సులో ఆమెతో మరొకరు సెల్ఫీ తీసుకున్నారు.పల్లె వెలుగు బస్సులో షర్మిల విజయవాడ మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# సచ్ఛరితులు వచ్చేనా?

రాజకీయాల్లో నేరచరితులు పెరిగిపోతున్నారని మేధావులు ఘోషించడమేకాదు,నివేదికలు కూడా అవే చెబుతున్నాయి.ఇది చాలా ప్రమాదకరమైన పరిణామం.చాప కింద నీరులా చటసభల్లోకి నేరస్తులు తామర తంపరల్లాగా చేరిపోతున్నారనే అంశం దేశానికి మంచిది కాదు. నివేదికల ప్రకారం ప్రస్తుతం దేశంలో 4వేలకు పైగా క్రిమినల్ కేసులు తాజా,మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఉన్నాయని సమాచారం. సుప్రీంకోర్టు మొదలు వివిధ హైకోర్టుల నుంచి అందిన నివేదికలు ఈ అంశాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. ఇందులోసిట్టింగ్ ప్రజాప్రతినిధులపై సగానికి పైనే కేసులు ఉన్నట్లు తెలుస్తోంది.వీటిపై సత్వరమే విచారణ జరిపి శిక్షించాలని కొందరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు వేస్తూ ఉద్యమబాట పడుతున్నారు.ఈ కేసులపై విచారణ వేగవంతం చెయ్యాలని సుప్రీంకోర్టు ఇప్పటికే సూచించింది.నేరచరితులైన నేతలను విచారించడానికి ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చెయ్యాలని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు కూడా జారీచేసింది.తీవ్రనేరాలకు సంబంధించి యావజ్జీవిత ఖైదుకు శిక్షార్హమైన కేసులు 413ఉంటే, అందులో 174మంది సిట్టింగ్ ప్రజాప్రతినిధులు ఉండడం ఆశ్చర్యకరం. ఉత్తరప్రదేశ్,బీహార్, కర్ణాటక,మహారాష్ట్రలో తీవ్ర నేరచరిత కలిగిన నేతలు ఎక్కువగా ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి.చాలా కేసుల్లో తీవ్రమైన నేరాలకు పాల్పడినవారిపై ఇంతవరకూ ఛార్జిషీటు కూడా దాఖలు కాలేదనే సమాచారం.ఉత్తరప్రదేశ్ కు చెందిన 446, కేరళకు చెందిన 310 కేసుల్లో ఎంపీలు /ఎమ్మెల్యేలు ఉన్నట్లుగత నివేదికలు చెప్పాయి. తెలుగు రాష్ట్రాల్లో తాజా,మాజీ ప్రజాప్రతినిధులపై263 కేసులు ఉన్నాయని అంటున్నారు. ప్రజాప్రతినిధులుగా ఉన్న నేరస్తులకు శిక్ష పడాలని హక్కుల ఉద్యమనేత అశ్వినీకుమార్ ఉపాధ్యా య ఆ మధ్య ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు.ఈ కేసులో సుప్రీంకోర్టుకు సహాయం చెయ్యడానికి అమికస్ క్యూరీగా సీనియర్ న్యాయవాదివిజయ్ హన్సారియా నియమితులయ్యారు కూడా. పెండింగ్ కేసులకు సంబంధించిన అఫిడవిట్ ను హన్సారియా సుప్రీం కోర్టులో సమర్పించడం కూడా జరిగింది.ఈ గణాంకాలను చూస్తే భయం వేస్తోంది.ప్రజల తరపున నిలిచి,సమస్యలు పరిష్కరించి,సంక్షేమం చేపట్టి,విచక్షణాయుతంగా సమాజాన్ని, రాష్ట్రాలను,దేశాన్ని ప్రగతివైపు నడిపించాల్సినప్రజారథ సారథులు ప్రజాప్రతినిధులు.వారే నేరస్తులుగా ఉంటే, నేరచరితులే చట్టసభలకు ప్రాతినిధ్యం వహిస్తే, రాజ్యాంగస్ఫూర్తి, ప్రజాస్వామ్య పరిరక్షణ,సామాజికనైతికత ఏమైపోవాలని బాధ్యతగల పౌరులు గగ్గోలు పెడుతూనే ఉన్నారు.ఒకప్పుడు ఎక్కువమందిసత్ శీలురు చట్టసభల్లో ఉండేవారు. చిన్న ఆరోపణ వచ్చినా,చిన్న మరక అంటినా వెంటనే పదవికి రాజీనామా చేసి,తమ నైతికతను చాటుకొని స్ఫూర్తిగా నిలిచిన నేతలు మొన్నమొన్నటి వరకూ ఉన్నారు.క్రమేపీ నైతికత కలిగినవారు రాజకీయాల్లోకి రావడం తగ్గిపోయింది.నేరచరితులై వచ్చినవారు,వచ్చిన తర్వాత నేరస్తులుగా మారిపోతున్నవారు పెరిగిపోతున్న దశలో రాజకీయ సమాజం ఉండడం చాలా బాధాకరం. చట్టాలు చెయ్యవలసినవారే చట్టవ్యతిరేక కార్యాలు చేపడితే,రాజకీయాలుఎటు పోతున్నాయని ప్రశ్నించుకోవాలి,ఆవేదన చెందాలి.అదే సమయంలో ఇక్కడ ఒక అంశాన్ని గుర్తుపెట్టుకోవాలి.రాజకీయ కక్షల్లో భాగంగా నిందలు వెయ్యడం వేరు,నిందలు మొయ్యడంవేరు, నిజంగా నేరస్తులై ఉండడం వేరు.ముందు నేరం రుజువవ్వాలి. రుజువై,శిక్ష పడే పరిస్థితి రావాలి.నిష్పక్షపాతం,న్యాయం,ధర్మం విచారణా తీరులో అమలవ్వాలి.నేరస్తుడుగా రుజువైన వ్యక్తిని ఎన్నికలకు అనర్హుడిగా ప్రకటించాలి.నేరస్వభావుడికి,నేరచరితుడికి ఓటు వెయ్యకుండా ప్రజలుతమ పాత్రను పదునుగా పోషించాలి.ఎలక్షన్ కమీషన్, న్యాయవ్యవస్థలు, రాజ్యాంగశక్తులు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ వృత్తిధర్మాన్ని పాటించగలిగే పటిష్ఠమైన పరిస్థితులు నెలకొని ఉండాలి.ఇవన్నీ కాస్త ఆలోచన ఉన్న పౌరులను తొలుస్తున్న ప్రశ్నలు. తప్పు ఎక్కడ ఉందని ప్రశ్నించుకుంటే,అడగడుగునా కనిపిస్తోంది.ఈ ప్రక్షాళన ఆచరణలో సాధ్యమా? అన్నది పెద్ద ప్రశ్న.ప్రతి తప్పుకు-ఇంకొక తప్పుతో ముడిపడి ఉన్న వ్యవస్థలో మనం ఉన్నాం.పండిట్ జవహర్ లాల్ నెహ్రూ,లాల్ బహదూర్ శాస్త్రి, మొరార్జీదేశాయ్, పటేల్, ప్రకాశంపంతులు వంటి నేతల చరిత చరిత్ర పుటల్లోకి వెళ్ళిపోయింది. ఇప్పటికీ సత్ శీలురైన ప్రజాప్రతినిధులు లేకపోలేదు.కాకపోతే,ఆ సంఖ్య తగ్గిపోతూ ఉండడమే ఆవేదన రగిల్చే అంశం.పెండింగ్ కేసులు సత్వరం పరిష్కారం కాకపోవడానికి సిబ్బంది కొరత ఒక కారణం.రాజకీయ వత్తిళ్లు,ప్రభావం ప్రధానమైన కారణాలుగా భావించవచ్చు.చట్టాల్లో ఉండేకొన్ని లోపాలు లేదా తమకు అనుకూలంగా ఉండేకొన్ని అంశాలు కూడా నిజమైన నేరస్తులను శిక్ష పడకుండా రక్షిస్తూ ఉన్నాయనే వాదనలు కూడా ఉన్నాయి.నేరస్వభావిని అధికారపు అందలం ఎక్కకుండా ఆపటం ప్రజల చేతుల్లోనే ఉంది,అది ఓటుకున్న శక్తి. నేరస్తుడ్ని ఎన్నికల నుంచి బహిష్కరించడం రాజ్యాంగ శక్తుల్లో ఉంది.ఇవన్నీ కచ్చితంగా జరిగితే,జరగనిస్తే మంచివాళ్లు రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉంటుంది.కోట్లాది రూపాయల డబ్బుమయంగా మారినఎన్నికల ప్రక్రియ మారకపోతే నేరచరితుల సంఖ్య ఇంకా పెరగడం తప్ప,తరగడం జరిగేపని కాదు. టిఎన్ శేషన్ వంటి అధికారులు పుట్టుకురావాలని మొన్నామధ్య సుప్రీం న్యాయమూర్తులు కూడా వ్యాఖ్యానించారు.కెజె రావు వంటి వారు కలిసి 'ఎలక్షన్ వాచ్' ద్వారా అక్రమాలను వెలికితీయడానికి కొంత ప్రయత్నం చేశారు.ఇటువంటి ప్రయత్నాలు ఎంతోకొంత సహకరించినా,మూల వ్యవస్థలలో మార్పులు రాకాపోతే ఆశించిన న్యాయం జరుగదు.ప్రస్తుత సామాజిక దృశ్యంలో,నైతికత అనే మాటఒక ఆచరణ సాధ్యంకాని అంశంగానే మిగిలివుంది.అసమర్థుడి మొదటి లక్షణం గానే నిలిచివుంది.మనిషి ఆశాజీవి కదా,ఏదో రోజు పెనుమార్పు,సరికొత్త చైతన్యం వస్తాయని ఆశిద్దాం. రావాలని బలంగా కోరుకుందాం

# అణు భౌతిక శాస్త్ర పితామహుడు రూథర్‌ఫోర్డ్



ఎర్నెస్ట్ రూథర్‌ఫోర్డ్ (ఆగస్టు 30 1871 - అక్టోబరు 19 1937) న్యూజీలాండ్ కు చెందిన ఒక రసాయన శాస్త్రజ్ఞుడు. ఆయనకు అణు భౌతిక శాస్త్ర పితామహుడు అనే బిరుదు గలదు. రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి (1908) పొందాడు. అణువులలో శక్తితో కూడిన కేంద్రకం వుంటుందని కనిపెట్టాడు.పరమాణువులో ఎలక్ట్రాన్, ప్రోటాన్, న్యూట్రాన్ అనే మూడు ముఖ్యమైన మూలకణాలున్నాయి. ఈ కణాలు పరమాణువులో ఏ విధంగా అమరి ఉన్నాయో తెలియ జెప్పేదే పరమాణు నిర్మాణం. దీనికి సంబంధించి శాస్త్రవేత్తలు ఎన్నో నమూనాలను ప్రవేశ పెట్టారు. అందులో రూథర్ ఫర్డ్ నమూనా ఒకటి. తను చేసిన కణ పరిక్షేపణ ప్రయోగ పరిశీలనల ఆధారంగా ఈ నమూనాని ప్రతిపాదించాడు. అణువు యొక్క రూథర్‌ఫోర్డ్ నమూనా (లేదాగ్రహ మండల నమూనా, ఇదే సిద్ధాంతం ఆ తరువాత బోర్ నమూనా లేదా కక్ష్యా నమూనాగా ఏర్పడడానికి దోహద పడింది) ను ప్రతిపాదించాడు. ఆయన రూథర్‌ఫోర్డ్ ఖ-కణ పరిక్షేపణ ప్రయోగాన్ని బంగారు రేకు గుండా ఖ-కణ పరిక్షేపణ ప్రయోగంచేసి కెంద్రకం యొక్క ఉనికిని కనిపెట్టాడు. 1908లో రసాయనిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. న్యూజిలాండ్ లోని నెల్సన్ లో 1871 ఆగస్టు 30న జన్మించిన రూథర్‌ఫర్డ్ కు చిన్నతనం లోనే సైన్స్ పట్ల అభిరుచి కలిగింది. పదేళ్లకే ఎలిమెంటరీ ఫిజిక్స్ పుస్తకాన్ని క్షుణ్ణంగా చదివేశాడు. న్యూజిలాండ్ విశ్వ విద్యాలయంలో స్కాలర్‌షిప్‌తో చేరిన అతడు బీఏ, ఎమ్‌ఏ, బీఎస్సీ డిగ్రీలు సాధించాడు. ఇంగ్లండ్ లోని కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తూనే అత్యంత వేగంగా ప్రయాణించే విద్యుదయ స్కాంత తరంగాలను కనిపెట్టి ప్రపంచ రికార్డు సాధించాడు. ఇరవై ఏడేళ్ల వయసులోనే కెనడా లోని మెగిల్ విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్‌గా చేరి పరిశోధనల్లో నిమగ్న మయ్యాడు. అక్కడే యురేనియం, థోరియంలాంటి రేడియోధార్మిక పదార్థాలు వెలువరించే ఆల్ఫా, బీటా వికిరణాలను ఆవిష్కరించాడు. రేడియో ధార్మిక విఘటనం నియమాలను ప్రతిపాదించాడు. ఒక రేడియో ధార్మిక పదార్థంలో ఉండే సగం పరమాణువులు విఘటనం చెందడానికి పట్టే 'అర్థ జీవిత కాలం' ను నిర్వచించాడు. ఈ సూత్రం ప్రకారం రేడియో డేటింగ్ పద్ధతి ద్వారక్వ భూమి వయస్సును కూడా కనుగొనవచ్చని చెప్పాడు. అలాగే కృత్రిమ మూలకాల పరివర్తన ద్వారా నైట్రోజన్‌ను, ఆక్సిజన్‌గా మార్చవచ్చని తెలిపాడు. ఈ పరిశోధనలకు 1908లో నోబెల్ బహుమతి అందుకున్నాడు. కెనడా నుంచి ఇంగ్లండ్ తిరిగి వచ్చిన తర్వాత పలుచటి బంగారు రేకుపై ధనావేశమున్న ఆల్ఫా కిరణాలను ప్రసరింప చేసినప్పుడు 20000 కణాలలో ఒకటి వెనక్కి తిరిగి రావడాన్ని గమనించాడు. అందుకు కారణం పరమాణువులో ధనావేశమున్న కేంద్రకం ఉండటం కారణంగా కేంద్రకంలో ఉండే ప్రోటాన్లు వాటిని వికర్షించడమేనని కనుగొన్నాడు. సూర్యుడి చుట్టూ గ్రహాలు తిరుగుతున్నట్టే, పరమాణువు ల్లోని కేంద్రకం చుట్టూ ఎలక్ట్రాన్లు తిరుగుతూ ఉంటాయని ప్రతిపాదించాడు. ఇదే రూథర్‌ఫర్డ్ పరమాణు నమూనాగా పేరొందింది. దీనినే గ్రహ మండల నమూనా అంటారు. ఆ తర్వాత కేంద్రకంలో ప్రోటాన్లతో పాటు న్యూట్రాన్లు ఉంటాయని ఊహించాడు. రసాయన చర్యలతో ఒక మూలకాన్ని వేరొక మూలకంగా మార్చలేం. కానీ కేంద్రక చర్యలతో ఒక మూలకాన్ని మరొక మూలకంగా మార్చవచ్చు. స్థిరమైన మూలక కేంద్రకాలను ఖ - కణం లేదా ప్రోటాన్‌తో తాడించడం వల్ల వాటిని వేరొక మూలకాలుగా మార్చొచ్చు. ఈ ప్రక్రియను కృత్రిమ పరివర్తనం అంటారు. రూథర్‌ఫర్డ్ మొదటిసారిగా నత్రజనిని ఆక్సిజన్‌గా మార్చాడు. ఆ విధంగా ఏర్పడిన మూలకాలు కొన్ని రేడియో ధార్మికతను ప్రదర్శిస్తాయి. వాటిని రేడియో ఐసోటోపులు అంటారు. వాటిని మనం వైద్య రంగంలో, వ్యవసాయ రంగంలో, పరిశ్రమల్లో ఉపయో గిస్తున్నాం .ఆయన శిష్యుల్లో చాలా మంది నోబెల్ బహుమతులు సాధించడం విశేషం. అనేక అవార్డులు సాధించిన ఆయన గౌరవార్థం 104 అణుసంఖ్య ఉన్న మూలకానికి రూథర్‌ఫోర్డియం అని పేరు పెట్టారు. **రామ కిష్టయ్య సంగన భట్ల**

# విశ్వనాథ సత్యనారాయణ వితరణ గుణం!



విశ్వనాథ తనకున్నా లేకున్నా గుప్తదానాలు చేయటం వారి స్వభావం. లెక్చరర్ గా పనిచేస్తూ, పేద విద్యార్థులకు ఫీజులు వగైరాలు కట్టటం సరేసరి. తన పరిసరాలలో ఉండేవారిని అవసరానికి ఆదుకోవటం ఆయనకు అలవాటు. ఆ అలవాటు రాను రాను బలపడిందే తప్ప ఏమాత్రం తగ్గలేదు. ఉందా లేదా అనే ఆలోచనయే లేదు. చేతికి వచ్చింది వెంటనే యిచ్చెయ్యటమే! చిటిపొట్టి దానాలను చెప్పుకోవలసిన పనేలేదు.వారి మహనీయమైన దాతృత్వానికి అద్దంపట్టిన రెండు సంఘటనలను మీ ముందుంచుతాను.1 విశ్వనాథ కొంతకాలం కరీంనగర్ కాలేజీకి ప్రిన్సుపాలుగా పనిచేశారు. ఆరోజులలో జువ్వాడి గౌతమ రావుగారు, చొక్కారావుగారు వగైరా జగిత్యాలలో వారికి ఘన సన్మానం చేసి10వేలరూపాయల పర్సు యిచ్చారు.కవిసామ్రాట్ తిరుగుప్రయాణంలో ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దర్శనానకి వచ్చారు. గుడిప్రాకారం దాటి ముఖమండపం వైపు అడుగులేశారు. అంతే మంత్రముగ్ధునివలె చేతులు జోడించి అరమోడ్పు కనులతో శ్రద్ధగా వినసాగారు. అక్కడ వేదవిదులైన బ్రాహ్మణులు సుస్వరంగా వేదపారాయణ చేస్తున్నారు. ఆపారాయణ పూర్తి అయ్యేవరకూ పారవస్యంతో అక్కడే నిలబడి. పారాయణ ముగియగానే తన జేబులో నున్న 10వేలరూపాయలకట్టను ఆబ్రాహ్మణుల ముందుంచి నిర్వికారంగా వెనుదిరిగి కారెక్కారు. అచ్చెరువందటం చూచిన వారి వంతైంది. 2 ఇప్పుడు నేచెప్పబోయే రెండవది. ఇది వారి ఔదార్యానికి, పరాకాష్ఠ. రామాయణ కల్పవృక్ష తపః పలంగా వారికి జ్ఞానపీఠం అవార్డు దక్కింది. అవార్డు ద్వారా లక్షరూపాయల పారితోషికం గూడా లభించింది. రోజులు గడుస్తున్నాయి. ఒకనాడు అనుకోని అతిథియై తన చిన్ననాటి మిత్రుడు కొల్లిపర సూరయ్యగారి కుమారుడు విశ్వనాథ యింటికి వచ్చాడు. అతిథిమర్యాదలు, కుశలప్రశ్నాదికాలు అయినవి. "నీవెందుకొచ్చావురా?" అన్నారు విశ్వనాథ.ఆకుర్రాడు సిగ్గుపడుతూ, కొంచెసంకోచిస్తూ, ఒక కాగితం విశ్వనాథకు అందించాడు. అది ప్రోనోటు. 50వేలరూపాయలకు వ్రాయబడింది. అదిచూడగానే విశ్వనాథ బిత్తరపోయారు. ఇదెందుకురా? అన్నారు. పాపం కుర్రాడు భయపడుతూ, "బాబయ్య గారూ! మాచెల్లికి పెళ్ళిసంబంధం కు దిరింది. మిమ్మల్నడిగి అప్పుగా 50వేలు తెమ్మని నాన్న పంపాడు. ఇన్నాడు" అంతే విశ్వనాథ భగ్గుమన్నారు."ఏరా! మీనాన్న ఏమనుకుంటున్నాడు?. నేనిక్కడ వడ్డీవ్యాపారం చేస్తున్నా ననుకుంటున్నాడా? ప్రోనోటు అందుకాపోరా! పో! నాదగ్గర డబ్బులేదు. ఉన్నా ఇవ్వను. ఈమాట మీనాన్నతో చెప్పు. ఇంక నడువ్!"- అంటూ అతిదారుణంగా ఆపిల్లవాణ్ణి మందలించి పంపేశారు.గుడ్లనీరు నించుతూ ఆపిల్లవాడు మెల్లగా అక్కడ నుండి జారుకొన్నాడు. మరికొంత సేపటి విశ్వనాథ తేరుకు న్నారు. చొక్కా తొడుకుకొని భుజంమీద ఉత్తరీయం అలం కరించు కొని చెక్ పుస్తకం జేబులో పెట్టుకొని తిన్నగా బ్యాంకుకి వెళ్ళి 50వేలు డ్రాచేసి చేతిసంచీలో పెట్టుకొని జట్కాయెక్కి సరాసరి కొల్లిపర సూరయ్య యింటిముందు దిగారు. అప్పటి కక్కడి వాతావరణం చాలా వేడివేడిగా ఉంది. కొడుకు చెప్పిన మాటలు విని సూరయ్య "బాబయ్యగారి కోపం తాటాకుల మంటరా! అది క్షణ కాలమే! నీకు తెలియదులే వారి తత్వం. వారి హృదయం వెన్నముద్దరా? పోనీలే మనకు ప్రాప్తం లేదు. నీవేమీ బాధపడకు. అంటూ వీధి అరుగు మీద కూర్చుని కొడుకును సముదాయిస్తున్నారు. అంతలో నవ్వుతూ విశ్వనాథ అక్కడ ప్రత్యక్షం! బాబయ్యగారొచ్చారు, బాబయ్యగారొచ్చారని ఆడమగ సంభ్రమ పడుతూ వారికి స్వాగతం పలికారు.విశ్వనాథ పాదప్రక్షాళనం చేసి అరుగు మీద సూరయ్య గారికి దగ్గరగా జరిగి కూర్చుని సూరయ్య వీపు నిమురుతూ కుశలాదికములడిగి, "ఎన్నో ఆడపిల్లరా? ఆ పెళ్ళికూతురు? ఏదీ ఇటురమ్మను"- అన్నారు . పెళ్ళికూతురు వినయంగా వచ్చి విశ్వనాథ పాదాలకు నమస్కరించింది. కాబోయే పెళ్ళికూతుర్ని పైకిలేపి ఆశీర్వదిస్తూ, చేతిసంచీలోని 50వేలరూపాయలు ఆపిల్ల చేతిలో ఉంచి జట్కాయెక్కారు."సూరయ్యా! నీకూ నాకూ మధ్య రుణ మేమిటిరా? నీ కూతురి పెళ్ళికిది నా చదివింపు. రుణపత్రం పంపావని కోపం వచ్చిన మాట నిజమే దాన్ని మరచిపో!"- అని నిర్లిప్తంగా యింటికి మరలారు.ఇక అవార్డు శేషం 50 వేలతో తమ స్వగ్రామంలోని శిథిలమౌతున్న శివాలయాన్ని జీర్ణోద్ధారంగావించారు. ఇంతకీ సూరయ్య గారెవరు? వారికీ వీరికీ గల సంబంధం ఏమిటి అని గదూ మీ సందేహం. అయితే వినండి సూరయ్య గారూ వీరూ చిన్ననాటి స్నేహితులు. ఒకేగ్రామం. వీధిబడిలో కలిసి చదువుకున్నారు. నాడు కలిమికి వారసుడైన సూరయ్య తరువాత సంపదపోయి కష్టాలలో పడ్డాడు. అయినా చిన్ననాడు వారింట తానసుభవించిన సుఖభోగాలను విశ్వనాథ మరువలేదు. సమయానికి స్నేహితుని ఆదుకొని స్నేహం విలువయేదో నిరూపించారు. **సేనాధిపత్యం రమేష్**

# కఠిన చట్టాలతోనే మానవ అక్రమ రవాణా అడ్డుకోవాలి

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి ఏడున్నర దశాబ్దాలు గడిచినప్పటికీ సమాజాన్ని పట్టిపీడిస్తున్న అత్యంత హేయమైన మానవ అక్రమ రవాణా వ్యారానికి అడ్డుకట్ట వేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయి. సంతలో పశువులను వస్తువులను అమ్మినట్లు మనుషులకు వెల కట్టి విక్రయించే విధానాన్ని23 వ రాజ్యాంగ అధికరణం నిషేధించినప్పటికీ ప్రభుత్వాలలో అమలు చేయాలన్న క్రియా శీల సంకల్పం కొరవడం వల్ల ఈ వ్యారం అప్రతిహతంగా కొనసాగుతుంది. మానవ అక్రమ రవాణా ద్వారా వ్యభిచారం' వెట్టి చాకిరి బిక్షాటన 'అవయవాలను దొంగిలించడం కోసం బాలలను మహిళలను మాయం చేసే మాఫియా రాజ్యమేలుతుంది.కేంద్ర ప్రభుత్వ గణాంకాలు మానవ అక్రమ రవాణా 2019బి2021సం" రాల మధ్య కాలంలో దేశంలో అదృశ్యమైన బాల బాలికలు మహిళలు 13 లక్షలకు పైగా వున్నారని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో వెల్లడించిన గణాంకాల పట్ల సామాజిక ఆర్థికవేత్తలు విశ్లేషకుల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నగరాల్లో మహిళల మిస్సింగ్ కేసులు పిల్లల అపహరణ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. పోలీస్ రికార్డుల్లోకి రాని కేసులు అనేక సంఖ్యలో వున్నాయి.దేశములో పలు రాష్ట్రాలలో మానవ అక్రమ రవాణా వ్యాపారం చాప కింద నీరులా జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ఉత్తరప్రదేశ్ 'బీహార్ రాష్ట్రాలలో అత్యధిక కేసులు నమోదు అయినట్లు నోబెల్ బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి ఫౌండేషన్ జరిపిన అధ్యయనంలో తేలింది.మానవ అక్రమ రవాణా సర్వేతప్పి పోయిన బాలలు చాలా మంది ఇటుక బట్టిలలో బాల కార్మికులుగా వీధి బాలలుగా బస్టాండులో రైల్వే స్టేషన్లు ఫుట్పాతుల్లో బిక్షాటన చేస్తున్నారు. అక్రమ రవాణా కు గురైన వారు బిక్షాటన 'బి దొంగతనం వ్యభిచారం వృత్తుల్లో ఉన్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. కిరా తకుల చెరలో చిక్కుకొని శారీరక మానసిక లైగింక హింసకు గురౌతున్నారు. అల్పవేతనాలకు ఎక్కువ పనిగంటలు అసంఘటిత ప్రైవేట్ రంగములో దుర్భర పరిస్థితుల్లో పనిచేస్తూ అనారోగ్యానికి అల్ప పౌష్టికాహారానికి గురౌతున్నారు. వీరి సంఖ్య దేశములో సుమారు 2కోట్ల పైగా వున్నారని అంచనాప్రపంచ దేశాలు మానవ అక్రమ రవాణా నియంత్రణ చర్యలు ప్రపంచ వ్యాప్తంగా మానవ అక్రమ రావాణా ను ఉక్కుపాదంతో నియంత్రిస్తుంటే మన దేశంలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు ఉదాసీన తను ప్రదర్శిస్తున్నాయి. మనుషుల తరలింపు లైంగిక.హింస దోపిడీ అక్రమ నిర్బంధం శ్రమ దోపిడీకి పాల్పడిన కేసుల్లో కఠినశిక్షలు విధిస్తున్నారు సింగపూర్ ఆస్ట్రేలియా కెనడా ఫిల్లిపెన్స్ .ఆస్ట్రియా దేశాల్లో మానవ అక్రమ రవాణా నిర్మూలనకు న్యాయవాదులకు న్యాయ.మూర్తులకుపోలీస్ అధికార్లకు ప్రభుత్వ అధికార్లకుకావలసిన శిక్షణ అందిస్తున్నారు పెద్ద ఎత్తున పరిశోధన వ్యూహాలను అమలు చేస్తున్నారు.సుప్రీమ్ కోర్ట్ సూచన అమలుమహిళా అభ్యుదయం బాలల సమగ్ర అభివృధి మాటలకే పరిమితమైంది ఓట్ల మీద చూపిన శ్రద్ధ మానవ అభివృధి పట్ల చూపడం లేదు. ప్రభుత్వాల వద్ద రాజకీయ సంకల్పం లోపించింది .భారత దేశ ప్రభుత్వం మానవ అక్రమ రావాణా ను అడ్డుకోవడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలన్న సుప్రీమ్ కోర్టు సూచన అమలుకు నోచుకోకవడం శోచనీయం. పేదరికం మానవ అక్రమ రవాణాదేశములో పేద మధ్య తరగతి యువతులను దారిద్రరేఖ కింద జీవిస్తున్న పేద బలహీన' తాడిత పీడిత 'వర్గాల గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారిని ఉద్యోగం ఆశ మాయ మాటలతో అక్రమ రవాణా వ్యాపారం చేస్తున్నారు. మానవ అక్రమ రావాణా మాఫియా గా ఏర్పడి పిల్లలను మహిళలను విదేశాలకు విక్రయిస్తున్నారు. కఠిన శిక్షలు మానవ అక్రమ రావాణా శారీరక మానసిక హింసకు పాల్పడిన వారికి పడే శిక్షలు 15 శాతానికి మించడం లేదని అధ్యయనంలో వెల్లడైంది. ప్రభుత్వం ఒక వ్యక్తిని హత్య చేస్తే విధించే శిక్షలు మానవ అక్రమ రావాణా కు పాల్పడిన.వారికి వర్తింప చెయ్యాలి. చట్టసభల్లో మహిళలకు సీట్లు రిజర్వేషన్స్ అమలు చెయ్యాలి మెరుగైన మహిళా భద్రత రక్షణ సంక్షేమం అభివృద్ధి పునరావాస చర్యలు ప్రభుత్వం చేపట్టాలి.మానవీయ విలువలు పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి పాటశాల కళాశాల స్థాయిలో మానవీయ విలువలు పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి.యూనివర్సిటీలలో ఉమెన్ డెవలప్మెంట్ స్టడీస్ కోర్సు ప్రవేశ పేట్టి మహిళా సామాజిక ఆర్థిక రాజకీయ వికాసం కోసం పరిశోధన అధ్యయనం చేపట్టాలి.అభివృద్ధితో మానవ అక్రమ రవాణాను అడ్డుకోవాలి ఆర్థిక వ్యవస్థలో పేదరికం 'నిరుద్యోగం నిరక్షరాస్యత ' ఆర్థిక అసమానతలు సామాజిక అసమానతలను' వలసలు లింగ వివక్ష 'ప్రాంతీయ అసమానతలు అరికట్టే ఆర్థికాభివృద్ధి వ్యూహాలను ప్రణాళికను రూపొందించి ప్రజల జీవన నాణ్యత ప్రమాణాలను పెంచాలి ఆర్థిక సామాజిక పంపిణీ న్యాయం చేకూర్చాలి.సామాజిక ఉద్యమంగ్రామస్థాయిలో గ్రామ సభ తల్లుల సంఘాలు మహిళా సంఘాలు యువజన సంఘాలు ఎన్'ఎస్'ఎస్పౌర సమాజం స్వచ్ఛంధ సంస్థలు మానవ అక్రమ రవాణా అడ్డుకోవడానికి ప్రజల భాగస్వామ్యంతో సామాజిక ఉద్యమాన్ని నిర్వహించాలి .పోలీస్ రెవెన్యూ న్యాయ నిపుణుల సమన్వయము తో మానవ అక్రమ రావాణా కు అడ్డు కట్ట వేయాలి. **నేదునూరి కనకయ్య**

# జర్నలిస్టులకు ఆదర్శం విద్వాన్ విశ్వం



రాజకీయం, సాహిత్యం, పత్రికా రచనల మూర్తిమంతం విద్వాన్ విశ్వం. తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖరరెడ్డి వంటి వామపక్ష రాజకీయ వాదుల సాహచర్యంతో కమ్యూనిస్టుగా తన రాజకీయ జీవితం ఆరంభించిన స్వాతంత్ర్య సమరయోధుడు విశ్వం. సంస్కృతం, ఆంగ్లం, తెలుగు భాషల్లో పండితులు. చిలుకూరి నారాయణరావు వంటి భాషా శాస్త్రజ్ఞుల శిష్యులుగా మద్రాసులో విద్వాన్ విశ్వం అయ్యారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం బెనారస్ వెళ్ళిన విశ్వానికి మదన మోహన మాలవ్యా లాంటి ప్రముఖుల ప్రశంసలకు పాత్రుడైనాడు. బళ్ళారిలో "ఆకాశవాణి" రహస్య పత్రికను నడిపినందుకు జైలు శిక్ష అనుభవించారు. మీజాన్, ప్రజాశక్తి, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి పత్రికల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. విద్వాన్ విశ్వం (అక్టోబర్ 21, 1915 – అక్టోబర్ 19, 1987) 1915, అక్టోబర్ 21న అనంతపురం జిల్లాలో తరిమెల గ్రామంలో ఒక విశ్వ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఆయన పూర్తి పేరు మీసరగండ విశ్వరూపాచారి. విశ్వం స్వగ్రామంలో చిన్నతనంలో రామాయణం శంకర శాస్త్రి వద్ద సంస్కృతం నేర్చుకున్నాడు. సంప్రదాయ పద్ధతిలో కర్నూలు, ప్రొద్దుటూరులలో సంస్కృత కావ్య నాటక అలంకారాలను, తర్క శాస్త్రాన్ని అభ్యసించాడు. మద్రాసు విశ్వ విద్యాలయం నుండి సంస్కృతం లో, ఆంధ్రంలోనూ విద్వాన్ పట్టా పుచ్చుకున్నాడు. అనంతపురంలో చిలుకూరు నారాయణ రావు వద్ద శిష్యరికం చేశాడు. కాశీ విశ్వ విద్యాలయంలో పరిశోధన చేస్తూ అనారోగ్యం వలన పూర్తి చేయలేక పోయాడు. కాశీ నుండి అనంతపురం తిరిగి రాగానే తరిమెల నాగిరెడ్డితో కలిసి రాజకీయ కార్యకలాపాలు ప్రారంభించాడు. ప్రజలను చైతన్య పరచటానికి గ్రంథ ప్రచురణ అవసరమని భావించి నవ్య సాహిత్యమాల అనే ప్రచురణ సంస్థ ఏర్పాటు చేసి నవ్యసాహితి అనే పత్రికకు సంపాదకత్వం వహించాడు. ఫాసిజం మొదలైన అంశాలపై పుస్తకాలను ప్రచురించాడు. దానితో బ్రిటీషు ప్రభుత్వం రాజద్రోహం క్రింద తరిమెల నాగిరెడ్డిని, విద్వాన్ విశాన్ని అరెస్టు చేసి మొదట బళ్ళారిలోని అల్లీపూర్ జైల్లోనూ ఆ తర్వాత తిరుచిరాపల్లి జైలు లోనూ నిర్బంధించింది. తిరుచిరాపల్లి జైలులో విశ్వం బెజవాడ గోపాలరెడ్డి వద్ద బెంగాలీ నేర్చుకున్నాడు. ఈ జైలులో రాజాజీ, టంగుటూరి ప్రకాశం వంటి నాయకుల సాహచర్యం లభించింది. ఈయన అనంతపురం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా, రాయలసీమ కాంగ్రెస్ కమిటీ కార్యాలయ కార్యదర్శిగా, అనంతపురం జిల్లా జాతీయ సభకు, జిల్లా లోక జన సంఘానికి, మండల క్షామ నివారణ సభకు, జిల్లా ఆంధ్ర మహాసభకు ప్రధాన కార్యదర్శిగా,జిల్లా రైతు మహాసభకు ఉపాధ్యక్షుడుగా పనిచేశాడు. ఉద్యమం, ఉపన్యాసం మాత్రమే కాకుండా మరింత లోతుగా రాజకీయాలు శాస్త్ర పద్ధతిలో వివరించడానికి పత్రికారంగం వైపు దృష్టి సారించాడు. అడవి బాపిరాజు ఆహ్వానించడంతో మీజాన్ పత్రికలో 1945లో అసిస్టెంట్ ఎడిటర్‌గా చేరి కొంతకాలం పనిచేశాడు. తరువాత విజయవాడలో ప్రజాశక్తి దినపత్రికలో అసిస్టెంట్ ఎడిటర్‌గా సుమారు మూడు సంవత్సరాలు పనిచేశాడు. "మీజాన్" పత్రికలో రచనా వ్యాసంగం, "ప్రజాశక్తి"లో సంపాదకత్వం పాండితీ భాషలోనే సులభ శైలిని సాధించ గలిగినా, పరిపాలనా యంత్రాంగపు నిర్బంధాలకు గురయ్యాడు. తర్వాత మద్రాసుకు తరలి వెళ్ళి అక్కడ బాల భారత్ విద్యాలయంలో సంపాదకుడిగా కొన్నాళ్ళు పనిచేశాడు. 1952 ఆగష్టు 15న ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక ప్రారంభమైనపుడు దానిలో ఎడిటర్ ఇన్‌చార్జ్‌గా చేరి 1959 వరకు పనిచేశాడు. 1959లో ఆంధ్రపత్రిక దినపత్రికలో అసిస్టెంట్ ఎడిటర్‌గా కొంతకాలం పనిచేసి 1960లో విజయవాడకు వచ్చి ఆంధ్రజ్యోతి దినపత్రికలో అసోసియేట్ ఎడిటర్‌గా పని చేశాడు. మళ్ళీ 1963లో ఆంధ్రప్రభ దినపత్రికకు అసోసియేట్ ఎడిటర్ చేరాడు. 1967లో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికకు సంపాదకుడిగా మారాడు. ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో పదవీ విరమణ చేసిన తరువాత 1981నుండి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణల విభాగానికి ప్రధాన సంపాదకునిగా వ్యవహరించాడు. ఈ సమయంలో విశ్వం కథా సరిత్సాగరాన్ని 12 సంపుటాలుగా తెనుగించాడు. "చందమామ"లో ద్విపద కావ్యం రూపంలో వ్రాసిన పంచతంత్ర కథలను బాపు బొమ్మలతో తి.తి.దే.ప్రచురణగా వెలువరించాడు. బ్రహ్మసూత్రాలు శంకరభాష్యం నాలుగు సంపుటాలను, అథర్వణ వేదాన్ని అనువాదం చేసి ప్రచురించాడు. శ్రీసాధన పత్రిక 1938-1939లో "విశ్వభావన" ఆంధ్రప్రభ వారపత్రిక 1952-1959లో తెలుపు - నలుపు ఆంధ్రపత్రిక దినపత్రిక 1958-1959లో "అవీ - ఇవీ" ఆంధ్రజ్యోతి దినపత్రిక 1960-1962లో "ఇవ్వాళ" ఆంధ్రజ్యోతి దినపత్రికలో టీకా-టిప్పణి ఆంధ్రప్రభ దినపత్రిక 1962-1966, ఆంధ్రప్రభ వారపత్రిక 1967-1987లో మాణిక్య వీణ తదితర శీర్షికలను నిర్వహించారు. 1987 అక్టోబర్ 19వతేదీన తుది శ్వాస వదిలాడు. పత్రికారంగంలో ఉన్నత విలువలు నిలబెట్టిన విశిష్ట పాత్రికేయులుగా నేటి తరం పాత్రికేయులకు విద్వాన్ విశ్వం ఆదర్శప్రాయుడు. విశ్వం గురించి ప్రముఖుల అభిప్రాయాలుదాశరథి...మనస్సు విప్పి మాట్లాడి సాటి రచయితలను తన వాళ్ళుగా భావించి సాటివారి శ్రేయస్సుని కోరేవారు అరుదు. ఆ సద్గుణం మేము విశ్వంగారిలో చూశాము.

# దోమలను పుట్టకుండా కుట్టకుండా చేద్దాం

## సహాయ మలేరియా అధికారి చిరసానిప్రభాకర్ రెడ్డి




తెనాలి,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక): తెనాలి పట్టణం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మరియు జిల్లామలేరియాధికారి వారి సంయుక్త సూచనలతో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని తెనాలి బాలాజీ రావు పేట నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్ రెడ్డి పాల్గొని ఫ్రైడే డ్రై డే పై ప్రజలలో అవగాహన కలిగించారు .ప్రజలందరూ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా ఇంటిలోను ఇంటి బయట నీటి నిల్వలు దోమల ఉత్పత్తికి మూల కేంద్రాలుగా మారుతాయని, కనుక ప్రజలు నీటి నిల్వలను తొలగించుకొనుట ద్వారా దోమల పుట్టుక మరియు ఉత్పత్తిని ఆపివేయవచ్చునని, ఇది ప్రజల అవగాహనతో మరియు సహకారంతో సాధ్యమని తెలిపారు. తెనాలి బాలాజీ రావు పేటలో స్థానిక వార్డు హెల్త్ సెక్రటరీ ఆశా కార్యకర్త మరియు మలేరియా సిబ్బందితో ఇంటింటికి సర్వే నిర్వహించి ఇంటి లోపల ఇంటి బయట దోమల పెరుగుదలకు కారణమైన మూలాలను గుర్తించి తొలగించారు వ్యాధులపై అవగాహన కలిగించే కరపత్రాలను పంపిణీ చేశారు ప్రజలు నీటి నిల్వలు లేకుండా చూసుకొనవలెనని వారానికి ఒకటి లేదా రెండుసార్లు నీటి నిల్వలను మార్చుకొనవలెనని, నీటి నిలువలపై మూతలు పెట్టుకొని ఉండవలెనని ,సాయంత్రం సమయంలో తలుపులు కిటికీలు మూసి ఉంచుట ద్వారా దోమలను ఇంటిలోనికి రాకుండా ఆపుకొనవచ్చునని, తద్వారా దోమ కాటు నుండి రక్షణ పొందవచ్చునని తెలిపారు. ప్రజలు దోమతెరలు వాడుకొనుట ద్వారా దోమకాటుకు గురికాకుండా ఉండవచ్చునని తెలిపారు. అనంతరము స్థానిక సచివాలయంలో అడ్మిన్ బి. శాంత కుమారితో కలిసి దోమ లార్వాలు దోమల ద్వారా వ్యాపించే వివిధ రకాల వ్యాధులను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ ఆరోగ్య పర్యవేక్షకులు దీపాల శ్రీనివాసరావు ఆరోగ్య కార్యకర్తలు షేక్ రషీద్, షేక్ నవీద్ వార్డు హెల్త్ సెక్రటరీ పి. శ్యామల ఆశా కార్యకర్త రమిజాన్ మరియు సచివాలయ సిబ్బంది కె.అభిరామ్,యంకళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలు కల్పించే రంగాలతో పాటు, విద్య,గృహ,నిర్మాణ రంగాలకు బ్యాంకులు ఇతోధికంగా రుణాలు మంజూరు చేయాలి

### కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక): ఉపాధి అవకాశాలు ఎక్కువగా కల్పించే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పారిశ్రామిక(ఎమ్మెస్ ఎం ఈ) రంగంతో పాటు విద్య, గృహ నిర్మాణ రంగాలకు బ్యాంకులు ఇతోధి కంగా రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బ్యాంకర్లకు సూచించారు.బ్యాంకర్లతో జిల్లాస్థాయి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్లో మీకోసం మీటింగ్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద ప్రభావిత జిల్లాగా గత డిసిసి సమావేశంలో ప్రకటించిన విషయం కలెక్టర్ గుర్తుచేస్తూ, రుణాలు మరో ఏడాది పాటు రిస్ట్రక్చరింగ్ చేయాలని జారీ చేసిన ఆర్.బి.ఐ. సర్కులర్ నిబంధనలు అన్ని బ్యాంకులు అమలు చేయాలని అన్నారు.రివర్స్ మార్ట్ గేజ్ స్కీం అమలు కావడం లేదని సీనియర్ సిటిజన్స్ నుండి ఫిర్యాదులు వచ్చాయని, బ్యాంకులు ఈ విధానం అమలు చేయాలన్నారు.ఎమ్మెస్ ఎం ఇ క్రింద ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఇతోధికంగా రుణాలు మంజూరు చేయాలని, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రాం కింద వివిధ బ్యాంకుల వద్ద పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని, వివిధ బ్యాంకులు విద్యా రుణాల పంపిణీ కలెక్టర్ సమీక్షిస్తూ పెండింగ్ క్లియర్ చేసి, ఇతోధి కంగా రుణాలు ఇవ్వాలన్నారు. టిడ్కో గృహాల లబ్ధిదారులకు బ్యాంకు రుణాల మంజూరు సమీక్షిస్తూ జిల్లాలో 356 కోట్ల రూపాయల రుణాలు అందించాల్సి ఉండగా, ఇప్పటివరకు 237 కోట్ల రూపాయల రుణాలు అందించారని, పెండింగ్ రుణాలు సత్వరమే అందించాలన్నారు.ఆక్వా రైతులకు రుణాల పంపిణీ సంబంధించి, దరఖాస్తు చేసిన వారికి కేడిసిసి బ్యాంక్ వద్ద 80 శాతం పెండింగ్ ఉన్నాయని, రుణాల మంజూరు వేగవంతం చేయాలన్నారు.వివిధ బ్యాంకులు ప్రత్యేక క్యాంపులు నిర్వహించి వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలు సాధించుటకు కృషి చేయాలని బ్యాంకులకు సూచించారు.ఈ సమావేశంలో ఎల్డిఎం జయవర్ధన్, ఆర్బిఐ మేనేజర్ ఎంకే సునీల్, ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ఎం రాజేష్, యూనియన్ బ్యాంక్ ఉప ప్రాంతీయ నిర్వహణ అధికారి తాతాజీ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఆర్ .వెంకట్రావు, టిడ్కో పిడి బి. చిన్నోడు, ఉద్యాన శాఖ అధికారి జే జ్యోతి, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## ఫీల్ గుడ్ విత్ ఫియామా' మెంటల్ వెల్‌బీయింగ్ సర్వే 2024

విజయవాడ,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక): మానసిక ఆరోగ్య సంభాషణలకు సం బంధించిన చర్చలు జరుగుతున్న ఈ సమయంలో, 'ఫీల్ గుడ్ విత్ ఫియామా మెంటల్ వెల్‌బీయింగ్ సర్వే 2024' పేరి ట ఐటీసీ భారతదేశంలో మానసిక ఆరోగ్యంపై అవగాహనలు, వాస్తవాలను అన్వేషించడాన్ని నాల్గవ ఏడాది కూడా కొనసాగించింది. నీల్సెన్ఐక్యూ సహకారంతో నిర్వహించిన ఈ సమీక్ష భారతదేశంలో మానసిక క్షేమం కోసం అవగాహన, వైఖరి, ప్రవర్తనల ల్యాండ్‌స్కేప్‌ను ఆవిష్కరిస్తుంది. వృత్తిపరమైన మద్దతును పొందడంలో నిరంతర అడ్డంకులను సూచిస్తూ మానసిక క్షేమం అవసరాన్ని గుర్తించడంలో ఇది ప్రగతి శీలతను ప్రతిబింబిస్తుంది.

## రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ నూజివీడు ప్రాంగణం

## పర్ఫార్మింగ్ ఆర్ట్స్ డిపార్ట్మెంట్ విద్యార్థుల విజయకేతనం



నూజివీడు అక్టోబర్ 18(ఆంధ్రపత్రిక ): ఏలూరు జిల్లా స్థాయి యువజన ఉత్సవాల లో రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ నూజివీడు విద్యార్థులు జానపద గీతం ప్రశాంత్ బృందం మొదటి స్థానంలో మరియు జానపద గీతం సోలో కళ్యాణ్ మొదటి స్థానంలో, జానపద గీతం నవ్య శ్రీ బృందం మూడవ స్థానం మరియు జానపద గీతం సోలో ప్రశాంత్ రెండవ స్థానంలోనూ, మరియు వకృత్వ పోటీలలో పద్మజ మూడవ స్థానంలో విజయం సాధించారు. ఇందులో మొదటి స్థానంలో నిలిచిన విజేతలు రాష్ట్రస్థాయి యోజన ఉత్సవాలలో పాల్గొనటకు అర్హత సంపాదించారు. ఈ విషయాన్ని పెర్ఫార్మింగ్ గార్ట్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి మంగళగిరి శ్రీధర్ తెలియజేశారు. ఈ విద్యార్థులను నూజివీడు ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ అమరేంద్ర కుమార్, పరిపాలన అధికారి బి. లక్ష్మణరావు మరియు డీన్ అకాడమిక్స్ రత్నాకర్ అభినందనలు తెలియజేశారు.

## పట్టబద్రుల ఎన్నికల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

### జిడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ వరప్రసాద్



పెదకూరపాడు,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక): మార్చి 2025 లో జరిగే పట్టబద్రుల ఎన్నికలకు సంబంధించి అర్హత కగలిగిన పట్టబద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిడిసిసి బ్యాంకు మాజీ డైరెక్టర్ ఎన్విఎస్ వరప్రసాద్ (బుజ్జి)అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని కచేరి సెంటర్లో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ పట్టభద్రుల ఓట్ల నమోదుపై నవంబర్ 2021 సంవత్సరానికి డిగ్రీ పూర్తయిన ప్రతి ఒక్కరు పట్టభద్రుల ఓటర్ నమోదుకు అర్హులేనని అన్నారు.గతవారం రోజులుగా పెదకూరపాడులో పట్టభద్రుల ఓటు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఓట్లు నమోదు చేస్తున్న నిర్వాహకులు అభినందనీయులని అన్నారు. ఈసందర్భంగా క్రోసూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రత్తిపాటి సురేష్ తన ఓటును నమోదు చేసుకున్నారు.డిగ్రీ ప్రొవిజనల్ జిరాక్స్ ,ఆధార్ జిరాక్స్ , ఓటర్ ఐడి జిరాక్స్,ఫోటోతో ఓటును నమోదు చేసుకోవాలని పట్టభద్రులకు సిఐ సూచించారు.ఓటు ఎంతో విలువైనదని బిఏ,బీకాం, బీఎస్సీ, బీటెక్, ఎంబీబీఎస్ ఏదైనా డిగ్రీ పూర్తయి మూడు సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాయపూడి సాంబశివరావు, జన చైతన్య సమితి నిర్వాహకులు వెలితోటి అనిల్ కుమార్ ఉన్నారు.

## పెదకూరపాడులో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ఏరియాలు పరిశీలన

### పెదకూరపాడు రైల్వే స్టేషన్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటుకు పరిశీలన చేస్తున్న సిఐ సురేష్



పెదకూరపాడు, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక): పెదకూరపాడులో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆయా ఏరియాలను శుక్రవారం జిడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్విఎస్ వరప్రసాద్, క్రోసూరు సిఐ పి సురేష్, అత్తోట మురళి ముకుంద రాయుడు ట్రస్ట్ ప్రతి నిధులు ఎస్ లక్ష్మీనారాయణ శంకరులు పరిశీలించారు. ప్రధానంగా కచేరి సెంటర్, రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, పాత బస్టాండ్, అంబేద్కర్ సెంటర్, ఆంజనేయస్వామి విగ్రహం వద్ద, సాయి బాబా గుడి ,పంచాయతీ కార్యాలయం, తదితర ప్రాంతాలను పరిశీలించి సుమారు 50 సీసీ కెమెరాలు ఏర్పాటుకు ఏరియాలను పరిశీలించారు. జిడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ వంప్రసాద్ సూచనలతో హైదరాబాద్ జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ అత్తోట మురళి ముక్కుంద్ సహకారంతో పిసిసి కెమెరాలు త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు వారి ప్రతినిధులు తెలిపారు. వారి వెంట ఉపాధ్యాయులు రాయపూడి సాంబశివరావు తదితరులు ఉన్నారు.

## 30 మిలియన్ పిల్లలను చేరుతున్న డెట్టాల్ బనేగా స్వాస్త్ ఇండియా



విజయవాడ,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక): రెకిట్స్ ఫ్లాగ్ షిప్ కాంపైన్, డెట్టాల్ బనేగా స్వాస్త్ ఇండియా (బిఎస్ఐ) అంతర్జాతీయ హ్యాండ్ వాషింగ్ దినోత్సవం 2024ను సంబరంలో భాగంగా, ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం చేతులు కడుక్కోవడం యొక్క ప్రాధాన్యతపై దేశ వ్యాప్తంగా 30 మిలియన్ పిల్లలకు అవగాహన కల్పిస్తోంది 'క్లీన్ హ్యాండ్స్ ఫర్ ఆల్: అడ్వాన్సింగ్ హెల్త్ ఈక్విటీ త్రూ హైజీన్' ఇతివృత్తంగా, ఈ కార్యక్రమం అన్ని స్థాయిలకు చెందిన పిల్లలకు ప్రధానమైన పరిశుభ్రత గురించి అవగాహన ఉండాలని, ఎవరూ ఈ విషయంలో వెనకబడకూడదని నిర్ధారించడంలో డెట్టాల్ బిఎస్ఐ యొక్క నిబద్ధతను తెలియచేస్తోంది. అంతర్జాతీయ హ్యాండ్ వాషింగ్ దినోత్సవం 2024 సందర్భంగా, బిఎస్ఐ కింద డెట్టాల్ స్కూల్ హైజీన్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం 100కు పైగా భాగస్వాముల మద్దతుతో 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలలో 30 మిలియన్ పిల్లలను నిమగ్నం చేసింది.

## ప్రత్యేక వైద్య నిపుణులుతో ఉచిత మెగా వైద్యశిబిరం

విజయవాడ,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక): రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో విజయవాడ పట్టణ పరిధిలోని వాంబేకాలనీలో ఇటీవల వరదల ప్రభావానికి గురై వివిధ అనారోగ్య పరిస్థితులు ఏర్పడిన దృష్ట్యా ఈ నెల 19 వ తేదీ శనివారం ఉదయం 9 గం నుండి 5 గం వరకు స్పెషలిస్ట్ డాక్టర్లతో ఉచిత మెగా ప్రత్యేక వైద్య శిబిరం పట్టణ ఆరోగ్య కేంద్రం,వాంబే కాలనీ GXL - G . block., నందు ఏర్పాటు చేయడం జరిగినది.ఈ శిబిరం నందు గుండె వ్యాధుల,ప్రసూతి వైద్య , పిల్లలు వైద్య నిపుణులతో పాటు సాధారణ వ్యాధుల నిపుణులు, ఎముకలు వ్యాధి నివారణ నిపుణులు, తదితర ప్రత్యేక వైద్య నిపుణులు సేవలు అందించడం జరుగుతుందని, అదేవిధంగా ఉచిత రక్త పరీక్షలు చేసి వైద్య నిపుణులు సలహా మేరకు ఉచితంగా మందులు అందించబడునని సంబంధిత న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు తెలపడం జరిగినది.ఈ అవకాశంను వాంబే కాలనీ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది.

## వైకాపా సోషల్ మీడియా పెయిడ్ ఆర్టిస్టులపై కేసులు పెట్టండి

### ఏపీ డిజిపికి బహుజన ఐకాస బాలకోటయ్య విజ్ఞప్తి

విజయవాడ,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక): వైకాపా ఐదేళ్ళ పాలనలో సోషల్ మీడియా వేదికగా మహిళలపై, నాయకులపై దుర్భాషలాడిన వైసిపి సోషల్ మీడియా పెయిడ్ ఆర్టిస్టులపై కూడా కేసులు పెట్టి, విచారించాలని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య ఎపి డిజిపి ద్వారకా తిరుమలరావుకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మహిళల వ్యక్తిగత జీవితాలపై, నాయకుల వ్యక్తిత్వంపై అత్యంత నీచాతి నీచంగా టివి డిబేట్ లలో, సోషల్ మీడియా లో కొంత మంది పశువుల్లా మాట్లాడారని తెలిపారు. అప్పటి వైకాపా నాయకులు వారిని ప్రోత్సాహించి, పారితోషికాలు ఇచ్చేవారని, డబ్బులు , పదవుల ఆశలు చూపేవారని, దీంతో అమెరికా నుంచి ఒకరు, చెన్నై నుంచి మరొకరు నలుమూలల నుంచి పెట్రేగి పోయోవారని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అండ చూసుకుని అడ్డంగా, అడ్డగోలుగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.బోరు గుడ్డ అనిల్ అనే రౌడీ షీటర్ను దళితుడిగా చూడొద్దని, నేరగాడిగా చూడాలని అన్నారు. ఏ కులంలో పుట్టినా, నేరస్తులకు నేరమే వారి కులంగాను, మతం గానూ ఉంటుందని స్పష్టం చేశారు. అమరావతి మహిళలపై, ఆయా రాజకీయ పార్టీల అధికార ప్రతినిధులపై జుగుప్సాకరంగా వ్యవహరించిన వారిపై చర్యలు లేకుంటే, భవిష్యత్తులో మళ్ళీ వీళ్ళు సమాజాన్ని కలుషితం చేస్తారని బాలకోటయ్య అభిప్రాయపడ్డారు.

## విద్య క్రీడలను సమన్వయం చేసుకోవాలి



నూజివీడు, అక్టోబర్ 18(ఆంధ్రపత్రిక ): విద్యార్థులు విద్యను మరియు క్రీడలను సమన్వయం చేసుకొని విద్యాభ్యాసాన్ని పరిపూర్ణం గావించాలని జాతీయ అథ్లెటిక్స్ కోచ్ మరియు ద్రోణచార్య అవార్డు గ్రహీత నాగపురి. రమేష్ అన్నారు. మండలంలోని తోటపల్లి లో గల హీల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు ఇటీవల జరిగిన చెకుముఖి సైన్స్ సంబరాలు -2024 లో ప్రథమ స్థానం సాధించిన సందర్భముగా జరిగిన అభినందన కార్యక్రమములో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మానసిక ఉల్లాసం, శరీర ధృఢత్వం, పోటీతత్వం, పట్టుదల, నిర్ణయాలు తీసుకోగలిగిన సామర్థ్యం పెరుగుతాయాన్నారు.

ఉద్యోగ మరియు ఉపాధి రంగాలలోనూ, దేశానికి పేరు ప్రతిష్టలు సాధిం చడము లోను క్రీడల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్య ప్రసాద్, ప్రిన్సి పాల్ బి. సాయిబాబు, అథ్లెటిక్స్ కోచ్ శ్రీనివాస రెడ్డి, హీల్ అంధ పాఠశాల ఇన్స్ట్రక్టర్ ఎస్. రుష్మంత్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి సామాగ్రి విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

బాపట్ల ,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక): దీపావళి సందర్భంగా తాత్కాలి కంగా ఏర్పాటు చేసుకునే దుకాణదారులు తప్పనిసరిగా జిఎస్టి అను మతులు తీసుకోవాలని బాపట్ల జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. శ్రీదేవి తెలిపారు.శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా దీపావళి సందర్భంగా దుకాణాలు పెట్టుకునే వారు ముం దస్తుగా తమ శాఖ ద్వారా అనుమతులు తీసుకోవాలన్నారు. వారు విక్ర యించే మొత్తానికి జీఎస్టీ ముందస్తుగానే చెల్లించాలన్నారు. 18 శాతం జిఎస్టి ఉంటుందన్నారు. అలాగే హెూల్సేల్ వ్యాపారస్తులు రిటైల్ అమ్మకాలపై తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలన్నారు. జిల్లావ్యాప్తంగా 25 మండలాల్లో హెూల్సేల్ వ్యాపారస్తులు 10 వరకు ఉన్నారని వెల్లడించారు. రేపల్లె 2, చెరుకుపల్లి 2, బాపట్ల 1,స్వర్ణ 1,చీరాల 1 కొన్ని ప్రాంతాల్లో మిగతా షాపులు ఉన్నట్లు పేర్కొన్నారు. వ్యాపారస్తులు 200 పైగా కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికీ స్వచ్ఛందంగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. అలాగే వినియోగదారులు కూడా బిల్లులు అడిగి తీసుకోవాలని అన్నారు. అనుమతులు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసి బాణా సంచా విక్రాయాల చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విజయవంతంగా పల్లె పండుగ వారోత్సవాలు



చీరాల,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిర్వహించిన పల్లె పండుగ వారోత్సవాలు చీరాల మండలంలో విజయవంతంగా జరిగాయని ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ వారోత్సవాల సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. రూ 2.24 కోట్ల నిధులతో 46 పనులు జరుగుతున్నాయని చెప్పారు.50 మిని గోకులాల నిర్మాణ పనులు పలు దశల్లో ఉన్నాయన్నారు. శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశామని అన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వాతంత్ర అభ్యర్థి లగడపాటి



బాపట్ల ,అక్టోబర్ 18(ఆంధ్రపత్రిక ): రాబోయే కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా లగడపాటి వేణు గోపాల్ పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం బాపట్ల బీసీ సంఘ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలి, కల్తీ లేని విత్తనాలు, పురుగు మందులను సప్లై చేయాలి, 50 సంవత్సరాలు దాటిన రైతంగానికి పెన్షన్ పథకం అమలు చేసేలా కృషి జరుగు తుందన్నారు. ప్రైవేటు టీచర్లకు,లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి, పని గంటలు తగ్గించాలి, నిరుద్యోగులకు 5000 నిరుద్యోగ భృతి కల్పించాలన్నారు. కాం ట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి, ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి. అసంఘటిత ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి, 50 సంవత్సరాలు దాటిన తర్వాత 5000 పెన్షన్ ఇవ్వాలి,సంఘటిత ఉద్యోగులకు CPS ను రద్దుచేసి OPS ను అమలు చేయాలి, వృ ద్ధులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి.

ప్రతి మండల మునకు వంద పడకల వృద్ధాశ్రమం నెలకొల్పాలి, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టి కఠినమైన చట్టాలు తీసుకురావాలి, శాస్త్రీయ అవగాహన కల్పించి మూఢ విశ్వాసాలు వ్యతిరేక చట్టాన్ని, సహజ సంపదలపై ప్రజలకు పూర్తి హక్కులు ఉండాలి.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపండి, దేశ రక్షణ విభాగాలో ప్రైవేటు పెట్టుబడి ను ఆపాలి, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ ఆపాలి, రైతులకు, కౌలు రైతులకు50 సంవత్సరాలు దాటిన వారికి 5000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలి అన్నారు. కార్యక్రమంలోజి. శ్రీనివాసరావు, ఉప్పాల మురళి బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఈ -పంట నమోదు జాబితాలను రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించాలి: వ్యవసాయాధికారి



వేటపాలెం, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక): మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో ఈ- పంట నమోదు చేసుకున్న రైతుల జాబితాను ప్రదర్శించాలని మండల వ్యవసాయ అధికారి ఐ కాశి విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం దేశాయిపేట రైతు సేవా కేంద్రం 3 నందు మండల గ్రామ వ్యవసాయ సహాయకులకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు అందజేసే సేవా కార్యక్రమాల గురించి సమావేశంలో వ్యవసాయ సహాయకులకు వివరించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో నిర్వహించిన పంట ప్రయోగాలను ఆన్లైన్ చేయాలని, రైతు సేవా కేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా వినియోగించాలో వివరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలకు చెందిన గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# సబ్సిడీ సరుకులను అందించేందుకు సహకరించండి

## వంట నూనె దిగుమతిదారుల సమావేశంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



విజయవాడ,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు భారీ ఊరట కల్పించింది. పెరిగిన ధరల నుంచి ప్రజలను కాపాడేందుకు తక్కువ ధరకే వంట నూనెను అందించాలని నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా పామాయిల్ లీటరు 110/- రూ.. సన్‌ఫ్లవర్ ఆయిల్ 124/- రూ.. ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు.సివిల్ సప్లయ్స్ భవనంలో శుక్రవారం వంటనూనె దిగుమతిదారులతో మంత్రి నాదెండ్ల మనోహర్ సమావేశం జరిగింది.

ప్రజల నుంచి సబ్సిడీ వంట నూనె కు ఆదరణ పెరుగుతుందని అన్నారు. దీంతో సప్లైకి దిగుమతి దారులు నుంచి ఇబ్బందులు లేకుండా సప్లై పెంచడం కోసం ఈ సమావేశం అన్నారు.కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచిన నేపథ్యంలో వంట నూనెల ధరలు పెరిగే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సామాన్య ప్రజలకు ఇబ్బందులు తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశంగా సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. వంట నూనెల దిగుమతి దారులు సప్లై పెంచాలని మరియు సరైన సమయంలో సప్లై అందించాలని కోరడం జరిగింది.

**కందిపప్పు సరఫరాదారులను నీలదీసిన మంత్రి:** సివిల్ సప్లయ్స్ భవనంలో కందిపప్పు సరఫరాదారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. మార్కెట్ ధరలకు కందిపప్పు కొనుగోలు చేసి సబ్సిడీ ధరలపై పేదప్రజలకు కందిపప్పు సరఫరా చేయాలనే ప్రభుత్వ నిర్ణయానికి సరఫరా దారులు సహకరించక పోవడాన్ని మంత్రి నాదెండ్ల అసహనం వ్యక్తం చేశారు.టెండర్ లో పేర్కొన్న విధంగా పూర్తి స్థాయిలో కందిపప్పు సరఫరా చేయాలని, అదే విధంగా నాణ్యమైన కందిపప్పు సరఫరా చేయక పోతే చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

ప్రజల కోసం కూటమి ప్రభుత్వం నష్టాన్ని భరిస్తూ సబ్సిడీ పై కందిపప్పు అందించాలనే ఆశయంతో పనిచేస్తు ందని అందుకు అందరూ సహకరించాలన్నారు.

కందిపప్పు సరఫరా చేయడానికి ఇబ్బందులు ఉంటే తెలపాలన్నారు. కందిపప్పు సరఫరా విషయంలో జరిగిన జాప్యంపై సరఫరా దారులు చెప్పిన అంశాలను త్రోసి పుచ్చారు. సమావేశంలో సివిల్ సప్లయ్ కమీషనర్ వీరపాండ్యన్, సివిల్ సప్లయ్ ఎండీ మనజీర్ జిలాని ఉన్నారు .

## గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌ని మర్యాద పూర్వకముగా కలిసిన డా.డి.వి.జి.శంకరరావు



**విజయవాడ,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** డా.డి.వి.జి.శంకరరావు , రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌ని మర్యాద పూర్వకముగా కలవటం జరిగినది.ఈ సందర్భంగా కమిషన్ క్షేత్ర స్థాయిలో జరిపిన పర్యటనలయందు పలు గిరిజనుల సమస్యలను అధ్యయనం చేసిన పిమ్మట, కమిషన్ సిఫార్సులను, పరిశీలనార్థం గవర్నర్ దృష్టికి తీసుకు వెళ్ళటం జరిగినది.ముఖ్యంగా స్థానిక భాష పై అవగాహన లేని ఇతర రాష్ట్ర ఉపాధ్యాయుల నియామకము వలన ఏకలవ్య పాఠశాలలో గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న అవహహన సమస్యలను, తత్ఫలితముగా విద్యా ప్రమాణాలు లోపించటము గురించి గవర్నర్ దృష్టికి తీసుకు వెళ్ళటం జరిగినది ,గతంలో ఉన్న G.O. Ms. No.03 వలన గిరిజన ప్రాం తాల్లో గిరిజనులు సాను కూల ఫలితాలు పొందారు. తదనంతరం, సదరు ఉత్తర్వులు సుప్రీం కోర్టు రద్దు చేసినందున దాని బదులుగా గిరిజనుల సంక్షేమం కొరకు క్షేత్ర స్థాయి లో సమగ్ర సర్వే నిర్వహించుటకు కమిటీని ఏర్పాటు చేయవలసినది గానూ మరియు స్థానిక సంస్థల అభిప్రాయాలను కూడా పరిగణన లోనికి తీసుకొన వల సినదిగా అభ్యర్థించియు న్నారు.ఇంకను షెడ్యూల్ ఏరియా లోని కొండ ప్రాంతాలలో సరైన రవాణా సౌకర్యాలు లేకపోవటం వలన ఇప్పటికీ డోలి తరహా ప్రమాదకర రవాణా జరగటం కూడా గవర్నర్ కి దృష్టికి తీసుకు రావటం జరిగినది. ఈ విషయమై గవర్నర్ సానుకూలంగా స్పందించారని కమిషన్ చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ డా.డి.వి.జి.శంకరరావు మరియు కమిషన్ కార్యాలయ సిబ్బంది గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ని మర్యాద పూర్వకంగా కలవటం జరిగినది.

# సంక్షేమ పథకాలను విస్మరించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

**సమావేశంలో మాట్లాడుతున్న జడ్ పి టి సి గనియా**



**ఎ.కొండూరు ,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, సూపర్ సిక్స్ పథకాలను విస్మరించి, అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని జడ్ పి టి సి సభ్యులు భూక్యా గనియా విమర్శించారు. శుక్రవారం ఎ.కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం హాలులో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం నాలుగు నెలల పాలనలో అభివృద్ధి సంక్షేమ పథకాలను పూర్తిగా విస్మరించి ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత ఇసుక పథకాన్ని అమల్లోకి తీసుకొస్తామని చెప్పి, ఆ పథకానికి తిలోదకాలు ఇచ్చి ఇసుక రీచ్ లో నుండి 45 లక్షల టన్నుల ఇసుకను అక్రమంగా దొంగ చాటుగా ఇతర రాష్ట్రాలకు తరలించి కోట్లాది రూపాయలు గడిస్తున్నారని ఆరోపించారు.

మద్యం షాపులను అధికార పార్టీ చెందిన, నాయకులు బినామీ పేర్లతో దక్కించుకొని సిండికేట్లుగా మారి అధిక ధరలకు విక్రయిస్తూ మందుబాబుల జేబులకు చిల్లులు పెడుతున్నా రన్నారు. మద్యం షాపులను ప్రైవేటు యజమానులకు అప్పగించడం వలన ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలోనే కృష్ణా జలాల సరఫరా పథకం మంజూరయిందని, గ్రాంట్ విడుదలలో జాప్యం జరగటం వలన నిర్మాణ పనులు ఆగిపోయాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మారడం వలన కృష్ణా జలాల సరఫరా పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చి గ్రామీణ ప్రాంతాల్లో పైప్ లైన్ నిర్మాణ పనులు చేపట్టా రని, ఆ పథకం తమ ప్రభుత్వం హయాంలోనే జరిగిందని ఎన్డీఏ కూటమి నాయకులు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామాల్లో సచివాల యాల భవన నిర్మాణాలు, వెల్నెస్ సెంటర్లు, వైసీపీ ప్రభుత్వంలోనే నిర్మించా రని, ప్రతి గ్రామానికి ఒక కోటి రూపాయల అభివృద్ధి పనులకు ఖర్చు చేసి నట్లు తెలిపారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ఎన్ఆ ర్ఈజీఎస్ గ్రాంట్ 5 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ఆ నిధులతోనే ఎన్డీఏ ప్రభుత్వం గ్రామాల్లో పల్లె పండుగ పేరుతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేస్తున్నట్లు తెలిపారు.

ఎంపీపీ నాగలక్ష్మి మాట్లా డుతూ మండలాభివృద్ధికి, అధికారులు, ప్రజాప్రతినిధులు, కలిసిక ట్టుగా కృషి చేయాలని కోరారు. ఎంపీడీవో హరిప్రియ మాట్లాడుతూ సమా వేశాని కి గైర్హాజరైన వివిధ శాఖలకు చెందిన అధికారులకు షోకాజ్ నోటీసు లు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డి సత్యవతి, పం చాయతీరాజ్ ఏఈ లక్ష్మి, ఎంఈఓ ఎం. రాజశేఖర్, ఎంఈఓ 2 ఈ ఎల్ సి కేశవరావు, అధికారులు, అనధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకులు దుర్గారావు మృతి



**ఎ.కొండూరు అక్టోబర్ 18 ( ఆంధ్రపత్రిక):** ఎ.కొండూరు మండలం, కంభంపాడు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు పొన్నెబోయిన చినదు ర్గారా వు(70) మృతి చెందారు. అనారో గ్యంతో బాధపడుతున్న ఆయన తిరువూరులోని ఒక ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స చేయిస్తుండగా శుక్రవారం ఉదయం మృతి చెందాడు మృతుడికి భార్య, సంతానం కుమారుడు ఉన్నారు. కంభంపాడు గ్రామంలో సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం ఆయన ఎనలేని కృషి చేశారు. గతంలో ఆయన కంభంపాడు ఎంపీటీసీ సభ్యులుగా పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం విస్తృతంగా కృషిచేశారు.

సుమారు పది సంవత్సరాల పాటు సిపిఎం పార్టీ శాఖా కార్యదర్శిగా పనిచేశారు. ఆయన మృత దేహాన్ని సి పి యం పార్టీ ఎన్ టీ ఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకలనాగేంద్ర ప్రసాద్, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు ఎస్ నాగేశ్వర రెడ్డి, సి పి యం పార్టీ సీనియర్ నాయకులు గుల్లపల్లి వెంకట రత్నం, జిల్లా మహిళా సంఘం ఉపాధ్యక్షులు ఎస్ కుమారి, సిపిఎం తిరువూరు పట్టణ కమిటీ సభ్యులు బి.వెంకటేశ్వర రావు, ఆకుల రవి, సిపిఎం పార్టీ ఎ. కొండూరు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, ఆళ్ల అమ్మిరెడ్డి, రావుల రామ కృష్ణ, పంబి వెంకటేశ్వర రావు, చిర్రా కనకయ్య, నాయకులు ఎస్ రామకృష్ణా రెడ్డి, దేశి రెడ్డి చిన్న లక్ష్మా రెడ్డి, పానెం ఆనందరావు మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు, సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు బి ఆర్ తులసి రావు, జిల్లాపార్టీ కార్యదర్శి డి వి కృష్ణ దుర్గా రావు శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# పల్లె పండుగ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి



**బల్లికురవ, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** మండలంలోని అంబడిపూడి గ్రామంలో జరిగిన "పల్లెపండగ కార్యక్రమం"లో అధికారులు, కూటమి నేతలతో కలసి పాల్గొన్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముందుగా రూ.30 లక్షల ఉపాధి హామీ నిధులతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించి, భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.అనంతరం గ్రామ ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో పల్లె పండగ కార్యక్రమం ఎంతో ఘనంగా జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.

**అనంతరం మీడియాతో మాట్లాడుతూ...**

అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి అన్నివిధాలుగా కృషి చేస్తానని కూటమి ప్రభుత్వం వచ్చిన 4 నెలల్లోనే రూ.4,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని,రాష్ట్రవ్యాప్తంగా 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రహదారులు ప్రారంభించామని,ఆనాడు జగన్ రెడ్డి ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు,25వేల గోకులాలు నిర్మించి పాడి రైతులకు అండగా ఉండేలా పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు,ఉద్యానవన రైతులకోసం 65 వేల ఎకరాల్లో పండ్ల తోటలు సాగుచేసి హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేలా ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. దీని వల్ల రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందన్నారు. జగన్ ప్రభుత్వం లో అవినీతి, దోపిడీయే యజ్ఞంగా పనిచేశారని 14లక్షల కోట్ల అప్పులు ప్రజల నెత్తిన పెట్టిపోయాడని ధ్వజమెత్తారు.అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. అధికారులు కూడా ప్రజలు మెచ్చేలా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి పునరంకితం కావాలని సూచించారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో వ్యవస్థలన్నీ ధ్వంసం అయ్యాయని.అభివృద్ధిని గాలికి వదిలేసి సంక్షేమం పేరుతో ప్రజలను సంక్షోభంలోకి నెట్టివేశాడన్నారు.కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర పునఃనిర్మాణానికి చర్యలు చేపట్టిందన్నారు. నూతన రోడ్లు,మరుగు కాలువల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. దశలవారీగా అన్ని గ్రామాలలో రోడ్లు, డ్రెయిన్లు అభివృద్ధి చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. అర్హులం దరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.కొత్త పించ న్లు అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.ఎన్నికల హామీ మేరకు దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నారు.నియోజకవర్గంలో అన్ని గ్రామాలను పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేస్తామన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు,ఎరువులు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు,అధికారులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ అక్షరాస్యతా కార్యక్రమంపై దృష్టిపెట్టండి

**- పథకం అమలుకు అధికారులు పటిష్ట సమన్వయంతో పనిచేయండి**

**- జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా**



**విజయవాడ,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** పదిహేనేళ్లకు పైబడిన వారిలో నిరక్షరాస్యులను గుర్తించి.. వారిని అక్షరా స్యులుగా తీర్చిదిద్దడంతో పాటు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత పెంపొందించేందుకు ఉద్దేశించిన ఉల్లాస్ (అండర్‌స్టాండింగ్ లైఫ్‌లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) కార్యక్రమం అమలుపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమం అమలుపై నిధి మీనా.. పాఠశాల విద్య, వయోజనవిద్య, డీఆర్‌డీఏ, గ్రామ-వార్డు సచివాలయాలు, ఐసీడీ ఎస్‌బీ సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా దృష్టిసారించాయని, పథకం లక్ష్యాల సాధనకు అధికారులు కృషిచేయాలని సూచించారు. నిరక్షరాస్యులైన స్వయం సహాయక సంఘాల సభ్యులతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోని ఆయాలు, కుక్‌లు, హెల్పర్లు, నైట్ వాచ్‌మ్యాన్లు, అంగన్వాడీ సహాయకులు తదితరులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాల్సి ఉందన్నారు. ఇందుకు జిల్లాస్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన, మండల స్థాయిలో ఎంపీడీవో ఛైర్మన్‌గా కమిటీలు పనిచేస్తాయన్నారు. వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం మూడేళ్లపాటు జరుగుతుందని, తొలిదశలో జిల్లాలో ఏడువేల మంది లబ్ధిదారులను గుర్తించి, అక్షరాస్యులుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. తొలుత విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ (వీవోఏ), క్లస్టర్ కోఆర్డినేటర్ల ద్వారా సమగ్ర సర్వే జరిపి లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. అదే విధంగా ప్రతి పదిమందికి ఒక వాలంటీర్ టీచర్‌ను గుర్తించాల్సి ఉందన్నారు. అనంతరం జిల్లాస్థాయిలో, మండలస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిం చాలని, నవంబర్ నుంచి సాయంత్రం సమయంలో రెండు గంటల పాటు తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తరగతులు పూర్తయిన తర్వాత ఎన్‌ఐవోఎస్/ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా అసెస్‌మె ంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పథకం అమల్లో ప్రతిభచూపిన వారికి తగిన గుర్తింపు కూడా ఉంటుందన్నారు. సమాజ శ్రేయస్సు లక్ష్యంగా అమలవుతున్న ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు, యువత తదితరులు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.సమావేశంలో ఉల్లాస్ కార్యక్రమ నోడల్ అధికారి జి.ప్రసాద్‌రావు, ఏపీవో ఎం.సింగయ్య, డీఈవో యూవీ సుబ్బారావు, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావుబీ గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక సేవలలో ఉద్యోగుల కీలకం

**సమర్థవంతమైన సేవలు ద్వారా పశుసంపదను బలోపేతం చేస్తాం: ఎన్ జి ఒ నేత ఎ.విద్యాసాగర్**



**విజయవాడ,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** సమర్థవంతమైన సేవలు అందించి పశు సంపదను మరంత బలోపేతం చేయడం లో భాగస్వామ్యలమవుతామని ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఏపి ఎన్ జి ఒ నేత విద్యాసాగర్ పశుసంవర్ధక శాఖ నూతన డైరెక్టర్ దామోదర్ నాయుడును కోరారు. పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన దామోదర్ నాయుడు డిపార్ట్మెంట్లో చాలా సీనియర్ ఆఫీసర్ అని, డిపార్ట్మెంట్ మీద ఉద్యోగుల సమస్యల మీద స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి అని అటువంటి అధికారి నూతన డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించటం శాఖ ఉద్యోగులందరికీ కూడా మంచి జరిగే విషయమని ఏపీఎన్జీ జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి సిహెచ్ పురుషోత్తమ నాయుడు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శాఖ నూతన డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన దామోదర నాయుడు ను శుక్రవారం ఆయన కార్యాలయం లో ఎన్ జి ఒ నేతలు మర్యాదపూర్వకంగా కలిసిన అభినందించారు. పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. పశుసంవర్ధక శాఖ అభివృద్ధికి ఉద్యోగులంతా సహకరించాలని దామోదర్ నాయుడు కోరారు. ఎన్ జీవో నాయకుడు ఏ విద్యాసాగర్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించి అలాగే డిపార్ట్మెంట్ కు సంబంధించి ఎంతో అవగాహన కలిగిన దామోదర్ నాయుడు ఆధ్వర్యంలో ఉద్యోగులకు సంబంధించిన సర్వీస్ మేటర్సు ప్రమోషన్ వివిధ విషయాల మీద పూర్తి న్యాయం జరుగుతున్న ఆశ భవాని వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమర్థవంతమైన సేవలు అందించి పశు సంపదను బలోపేతం చేసేందుకు కృషి చేస్తారని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించి శాఖాపరమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు.దామోదర నాయుడును కలిసినవారిలో ఎన్ జీ ఒ నాయ కుల రంగారావు, డివి రమణ, కృష్ణారెడ్డి, మజా నాయకురాలు రాజ్యలక్ష్మి వెటర్నరీ ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులు సేవ నాయక్, రామకృష్ణ, విశాఖపట్నం ఎన్జి జీవో కార్యదర్శి రవి శంకర్, వెటర్నరీ నాయకులు మదీనా, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఇంటి వద్దనే ఎల్వీపీఈఐ నేత్ర సంరక్షణ సేవలు ప్రారంభం



**విజయవాడ,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** రోగుల ఇంటి వద్ద సమగ్ర నేత్ర సంరక్షణను ప్రత్యక్షంగా అందించే ఉద్దేశ్యంతో "ఎల్విపిఇఐఏహోమ్" అనే పేరుతో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) నేత్ర వైద్య సేవలు ప్రారంభించింది. ఈ మేరకు ఎల్వీపీ ఈఐ స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ తో భాగస్వామ్యం చేసుకుంది. ఈ సందర్భంగా ఎల్విపిఇఐ ప్రతినిధి డా ప్రశాంత్ గర్గ్, స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ ప్రతినిధి కరుణా భాటియా మాట్లాడుతూ ముఖ్యంగా వృద్ధులు, చలన సంబంధిత సమస్యలున్నవారికి నాణ్యమైన కంటి ఆరోగ్య సంరక్షణ అందుబాటును వృద్ధి చేయడానికి "సీయింగ్ ఈజ్ బిలీవింగ్" కార్యక్రమంపట్ల బ్యాంక్ నిబద్ధతలో ఈ కార్యక్రమం ఒక కీలక భాగం అన్నారు. వృద్ధుల సంరక్షణలో పెరుగుతున్న డిమాండ్ తీర్చడానికి, సాంప్రదాయక ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపా యాలపై ఒత్తిడిని తగ్గించడానికి ఎల్విపిఇఐ ప్రాంగణంలు నుంచి నడపబడే ఎల్విపిఇఐఏహోమ్ వంటి వినూత్న ఆరోగ్య సంరక్షణా నమూనాలు కీలకమైనవిగా చెప్పారు.ఎల్విపిఇఐఏహోమ్ సేవలు సంస్థకు ఒక ఫోన్ కాల్ ద్వారా షెడ్యూల్ చేసుకోవచ్చునని, దాని తరువాత శిక్షణపొందిన ఒక విజన్ టెక్నీషియన్ లేదా ఆప్టోమెట్రిస్ట్ రోగి ఇంటిని సందర్శించి, ఒక సమగ్ర కంటి పరీక్ష చేస్తారని తెలిపారు.

# ఘనంగా ముగిసిన బాబా ఉరుసు మహోత్సవం

**అన్న దివ్య సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బాబా తనయులు బాబా దర్గా షరీఫ్ లో ప్రత్యేక ప్రార్థనలు దువా చేస్తున్న బాబా కుటుంబ సభ్యులు- సూఫీ ఆధ్యాత్మిక చక్రవర్తి అతావుల్లా బాబా - వేలాదిగా తరలివచ్చి మొక్కులు తీర్చుకున్న భక్తులు**





**ఎ.కొండూరు, అక్టోబర్ 18 ( ఆంధ్రపత్రిక):** సూఫీ ఆధ్యాత్మిక చక్రవర్తి విజయనగరం బాబా మెట్ట సూఫీ ధ్రువతార, అన్నార్తుల తేజో విరాట్, నిరుపేదల అక్షయపాత్ర షహీన్షాహ్ బాబా సయ్యద్ ఖాదర్ ఔలియా వారి ప్రియ శిష్యులు సదరన్ ఇండియా సూఫీ షహిన్షాహ్ - రోషన్ చరాగే దక్షిణ్ నఖీబుల్ ఔలియా బాబా సూఫీ ఖ్వాజా హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ ఔలియా (ర. అ)అని ఏ ఏ ఎం టి కే దర్బార్ పీఠాధిపతి సజ్జదా నషీన్, పీర్ జాదా ముహమ్మద్ ఖ్వాజా మొహియుద్దీన్ ఉద్బోధించారు.ఎ.కొండూరు మండలం చీమలపాడు ఏ ఏ ఎం టి కే దర్బార్ బాగ్దాద్ షరీఫ్ లో గత మూడు రోజులుగా జరుగుతున్న బాబా వారి తృతీయ ఉరుసు సుగంధ మహోత్సవం శుక్రవారం రాత్రితో ఘనంగా ముగిసింది. గత మూడు రోజులుగా ఏ ఏ ఎం టి కె దర్బార్ షరీఫ్ లో జరుగుతున్న ఉరుసు మహోత్సవాలకు ఉభయ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. బాబా దర్గా అండ్ దర్బార్ షరీఫ్ ను దేశ, నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు, ఆధ్యాత్మిక గురువులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక గ్రామస్తులు దర్బార్ పీఠాధిపతి ఖ్వాజా మొహియుద్దీన్, విజయనగరం ఖాదర్షా ఖాదర్ ఔలియా దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి, పీఠాధిపతి డాక్టర్ యండి. ఖలీలుల్లా షరీఫ్, ప్రముఖ వాస్తు శిల్పి దైవాజ్ఞ ఎండి గులాం జాఫర్ షరీఫ్, తాజ్ ఖాదర్ బాబు, కుమార్తె బొగ్దాది, కుటుంబ సభ్యులతో కలిసి బాబా దర్గా షరీఫ్ ను దర్శించుకుని సుగంధ పూలు,పరిమళ భరిత సుగంధ ద్రవ్యాలతో చాదర్ షరీఫ్ ను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు దువా చేశారు. చారిత్రక సూఫీ గంధ మహోత్సవం తృతీయ ఉరుసు ముబారక్ సూఫీ సైద్ధాంతిక సంప్రదాయ ప్రకారం వేలాదిమంది భక్తులు, రకరకాల డప్పు వాయిద్యాలు, ఫకీర్ల మేళ, మధ్య ఘనంగా భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ మూడు రోజుల పాటు దర్బార్ షరీఫ్ లో ఖురాన్ పఠనం నిర్వహించారు. వేలాదిమంది భక్తులకు మూడు రోజులపాటు లంగర్ షరీఫ్ లో అన్న దివ్య సమారాధన ద్వారా ప్రసాదాన్ని అందించారు. దర్బార్ పీఠాధిపతి సజ్జదా నషీన్,పీర్ జాదా ముహమ్మద్ ఖ్వాజా మొహియుద్దీన్ భక్తుల నుద్దేశించి ఆధ్యాత్మిక సందేశం ఇచ్చారు. అతావుల్లా బాబా సూఫీ యిజానికి సౌత్ ఇండియా చక్రవర్తని భక్తులు వేనోళ్లు కొనియాడుతుంటారన్నారు. ఎందరో ప్రజా ప్రతినిధులు, పాలకులు, అధికారులు, ఉద్యోగులు, సామాజికవేత్తలు, యువకులు బాబా వారి శిష్యులుగా ఉంటూ వారిని ఆరాధిస్తూ సూఫీ మార్గం సామాజిక సన్మార్గంగా విశ్వసిస్తూ ఆదరించటం వెనుక గురు పరంపరను అత్యంత పవిత్రంగా నడిపించిన వారు అంకుటితా దీక్ష తపస్సు దాగి ఉందని భక్తుల విశ్వాసమన్నారు. అలుపెరుగని అన్నదాతగా, ఆధ్యాత్మిక చక్రవర్తిగా చరిత్రగాంచిన అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదిరీ బాబా వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, వారి కరుణ కటాక్షాలు, కిరణాలు ప్రతి ఒక్కరిపై ప్రచురణ కావాలని దువా చేశారు.

# జిల్లాలో రహదారి ప్రమాదాలు నివారించడానికి పటిష్టమైన చర్యలు చేపట్టాలి

## కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక ):** జిల్లాలో రహదారి ప్రమా దాలు నివారించడానికి అన్ని భద్రత చర్యలు పకడ్బందీగా చేపట్టా లని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి ఛాంబర్ లో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించి ప్రమాదాలు, నివారణ తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లా రవాణా అధికారి జి మనీషా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గత మూడు సంవత్సరాల్లో జరిగిన రహదారి ప్రమాదాలను కలెక్టర్ కు వివరించారు. ఈ సంవత్సరం 569 ప్రమాదాలు జరగగా, అందులో 242 మంది చనిపోయారని, 541 మందికి గాయాల య్యాయన్నారు. నెలకు సరాసరి 26 మంది చనిపోయారన్నారు. ఆగస్టు నెలలో 69 ప్రమాదాలు జరగగా అందులో 32 మంది చనిపోయారని, 55 మంది గాయాలపాలయ్యారన్నారు. సెప్టెంబరు మాసంలో 53 ప్రమాదాలు సంభవించగా 23 మంది చనిపోయారని, 46 మందికి గాయాలయ్యాయన్నారు. ఈ సంవత్సరం జనవరిలో అత్యధికంగా 83 ప్రమాదాలు జరగగా, సెప్టెంబర్ లో తక్కువగా 53 ప్రమాదాలు జరిగాయన్నారు. జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా ప్రమాదాలు పరిశీలించి 61 బ్లాక్ స్పాట్లు గుర్తించడం జరిగిందన్నారు. అందులో అత్యధికంగా ఎన్ హెచ్ 65 మచిలీపట్నం-ఆటోనగర్ విజయవాడ జాతీయ రహదారిలో 30 బ్లాక్ స్పాట్లు ఉన్నాయన్నారు. అలాగే ఎన్ హెచ్ 16 గూడవల్లి-బొమ్మలూరు జాతీయ రహదారిలో 20 బ్లాక్ స్పాట్లు ఉన్నాయన్నారు. ప్రధానంగా పెనమలూరులో 11 బ్లాక్ స్పాట్లు ఉన్నాయని కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అత్యధికంగా 129 ప్రమాదాలు జరిగాయని, సెప్టెంబర్ మాసంలో 15 ప్రమాదాలు జరిగాయన్నారు. ఆ సమయంలోనే ఎందుకు ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టర్ ప్రశ్నించారు. పెనమలూరు ఎంవిఐ టీవీఎన్ సుబ్బారావు మాట్లాడుతూ ఆ సమయంలో రాకపోకలు చాలా రద్దీగా ఉం టుందని పెనమలూరు, కానూరు లో అండర్ పాస్ గాని, సిగ్నల్ సిస్టం గాని లేదని, అందువలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతు న్నాయని అయితే చనిపోవడం జరగలేదని గాయాలు అవుతు న్నాయని కలెక్టర్కి వివరించారు. అక్కడ ఉన్న కళాశాల వద్ద ఫ్లైఓవర్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రమాదాలు నివారించేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి ప్రాజెక్టు, పోలీసు, రవాణా శాఖల ప్రతినిధి బృందంతో ఒక కమిటీ ఏర్పాటు చేసి వారు ఉమ్మడిగా రహదారి వెంబడి పర్యటించి డివైడర్లను ఎక్కడెక్కడ చిన్న చిన్న గండ్లు కొట్టారో గుర్తించి వాటిని మూసివేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కొన్ని రహదారుల్లో వర్షపు నీరు నిల్వ ఉండి ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా అక్కడ ఇనుప కమ్మీలతో గ్రిల్స్ వేసి క్రింద నీరు పోయేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ఆ జాబితాను వచ్చే సమావేశానికి తీసుకుని రావాలన్నారు. జిల్లాలో 75 హిట్ రన్ను కేసులు నమోదయ్యాయని అందులో 9 కేసులకు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పటికే జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ ముంబై వారికి చెల్లింపు నిమిత్తం ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అలాగే మరో 10 కేసుల సంబంధించిన ప్రతిపాదనలు ఈరోజు శుక్రవారం పంపడం జరుగుతుందన్నారు. మరో 17 కేసులు సిద్ధమయ్యా యన్నారు. గన్నవరం విమానాశ్రయం వద్ద రహదారిలో విద్యుత్ దీపాలు వెలగడం లేదని ఆ మార్గంలో ప్రముఖులు ప్రయాణిస్తున్నందున వెంటనే దీపాలు వెలిగేలా చూడాలన్నారు. రహదారి మార్గంలో పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రార్థన మందిరాలు వచ్చే చోట సూచిక బోర్డులు ఏర్పాటుకు అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. జాతీయ రహదారిలో గ్రామాలు ఉన్నచోట ప్రజలు దాటు తూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని అక్కడ ముళ్లపొదలను తొలగించడంతోపాటు క్రాసింగ్ వద్ద డివైడర్ను బ్లాక్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏ ఆర్ ఎస్పీ ఎస్ వి డి ప్రసాద్, జాతీయ రహ దారి పీడీ శ్రీధర్ రెడ్డి, డి పి టి ఓ శ్రీవాణి, డీఎస్ఓ పార్వతి, ఆర్ అండ్ బి ఈ లోకేష్, మచిలీపట్నం ఉయ్యూరు గుడివాడ తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, భవానీ ప్రసాద్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రావణ కుమార్, ఎంవిఐ లు టివిఎన్ సుబ్బారావు, సిద్ధిఖ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి



**బాపట్ల ,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక) :** భూ సమస్యలన్ని పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసు కోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. జిల్లా స్థాయి రెవెన్యూ సదస్సు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. భూమి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్యాలయాలకు వచ్చే వారి పట్ల నిర్లిప్తంగా ఉండరాదని జిల్లా సంయుక్త కలెక్టర్ హెచ్చరించారు. బాధితుల సమస్యలు క్షుణ్ణంగా పరిశీలించిన తదుపరి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. నాణ్యతతో పరిష్కారంకాని అర్జీలన్నీ పునరా వృతం అవుతున్నాయని చెప్పారు. ప్రజలు సంతృప్తి చెందేలా వారి అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని సూచించారు. ఒకే ప్రాంతం నుంచి పలుమార్లు అర్జీలు వస్తుంటే కలెక్టరేట్ కు సమాచారం ఇవ్వాల న్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితుల సమస్యలు పరిష్కరించడంతోపాటు సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది డిప్యూటేషన్ కావాలని సిఫార్సులు చేస్తే సీసీఎల్ఏకు సరెండర్ చేస్తామని స్పష్టం చేశారు. రేషన్ దుకాణాలలో సమస్యలపై నమోదైన 142 అర్జీలను పరిష్కరించాలన్నారు. చౌక దుకాణాలలో ఖాళీలను షెడ్యూల్ ప్రకారం భర్తీ చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్ లో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం లక్ష్యం కాగా ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు మంచి ధర కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతుల కోసం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. నీటి సంఘాల ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం సమర్థంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇందుకోసం ముందస్తుగానే ఓటర్ల జాబితా రూపొ ఒదించాలన్నారు. నీటి తీరువా చెల్లింపులు, పంట కాల్వలపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులను ఓటరు జాబితాలో ఉండాలన్నారు. నేటి సంఘాల ఎన్నికలలో లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీలో నిర్లిప్తత ఉండరాదన్నారు. గుంటూరు పరిధిలోని శాసనమండలి గ్రాడ్యుయేట్ ఎన్నికల నోటిఫికేషన్ ఉన్నందున ఓటర్ల జాబితా సిద్ధం చేయాలన్నారు. నవంబర్ ఆరో తేదీలోగా వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలన్నారు.

పాత గుంటూరు జిల్లా పరిధిలోని మండలాలకు ఈ నోటిఫికేషన్ వర్తించనుందన్నారు. జాతీయ రహదారుల భూసేకరణలో బాధితులకు తక్షణమే పరిహారం అందించాలన్నారు. నష్టపోయిన రైతులకు మానవతా దృక్పథంతో పరిహారం అందేలా చూడాలన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు భూసేకరణ చేయాలని, జిల్లా కేంద్రంలో స్టేడియం నిర్మాణానికి అవసరమైన భూమి సర్వే చేసి నివేదిక ఇవ్వాలన్నారు. నీటి సంఘాల పరిధిలోని భూము లు అధిక స్థాయిలో ఆక్రమణలకు గురయ్యాయన్నారు. తక్షణమే ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవాలన్నారు. పి ఓ టి చట్టం ఉల్లంఘన కింద 613.07 ఎకరాల భూములు ఇతరుల చేతుల్లోకి వెళ్లాయని, పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్టీలలో 50 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్ పొందే అవకాశం ప్రభుత్వం కల్పించినందున ఆధార్ కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు తక్షణమే జారీ చేయాలని రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. భూముల సర్వే, తదితర అంశాలపై జిల్లా సంయుక్త కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆయా శాఖల జిల్లా అధికారులు, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# పాలియేటివ్ కేర్ పై అవగాహన తప్పనిసరి




**బాపట్ల ,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక) :** పాలియేటివ్ కేర్ పై అవగాహన తప్పని సరిగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ అన్నారు. ప్రపంచ పాలియేటివ్ కేర్ వారోత్సవాల ముగింపు కార్యక్రమం శుక్రవారం బాపట్లలో నిర్వహించారు. ఏఎన్ ఎం, సి హెచ్ ఓ, ఎం ఎల్ హెచ్ పి లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. పాలియేట్ కేర్ ప్రధానంగా క్యాన్సర్ రోగ గ్రస్తులకు బాధ తెలియకుండా సేవ చేయడానికి వారి కుటుంబ సభ్యులకు ఉపశమనం కలిగించడం ముఖ్యమని అన్నారు.

వృద్ధాప్యంలో ఉన్న వారిని రోగ నిర్ధారణతో సంబంధ ం లేకుండా సేవలు అందించడం పా లియేటివ్ కేర్ ముఖ్య ఉద్దేశ్యం అ ని అన్నారు అందుకొరకు కుటుంబం లోని సభ్యులకు దీనిపై ప్రత్యేక తర్ఫీదును ఇవ్వాలని అన్నారు. అనంతరం అవగాహన ర్యాలీ చేపట్టా రు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి వెంకటే శ్వర్లు , జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి బి. మరియమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత ఇసుకను వెంటనే ఇవ్వాలని కార్మికుల ధర్నా




**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 18, (ఆంధ్రపత్రిక) :** కూటమి పార్టీలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత ఇసుకను వెంటనే పంపిణీ చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)పశ్చిమ నగర కార్యదర్శి కె.శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వన్ టౌన్,వాగు సెంటర్లో మట్టి అండ్ లిఫ్ట్ కార్మిక యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో వాగు సెంటర్ నందు కార్మికులు నిరసన, ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో శంకరయ్య పాల్గొని మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు దాటిన ఇప్పటికీ ఉచితంగా ఇసుక ప్రజలకు అందుబాటులో లేకపోవడం బాధాకరం అన్నారు. ఒక ట్రాక్టర్ ఇసుక ఏడువేల నుండి ఎనిమిది వేల రూపాయలకు కొనాల్సిన దుస్థితి నెలకొందని ప్రభుత్వాన్ని విమర్శించారు. యూనియన్ గౌరవాధ్యక్షులు కె. సూరిబాబు మాట్లాడుతూ ఉచిత ఇసుక హామీని ప్రభుత్వం వెంటనే అమలుచేయాలని అన్నారు. ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం ఉచిత ఉచిత ఇసుక విధానాన్ని వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు నాయకులు ఈ వి.నారాయణ, సూర శ్రీను, సురా కనకారావు, లింగయ్య,వెంకట్రావు,రాజు,కృష్ణ, భద్రయ్య,బాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సమక్షంలో పుట్టినరోజు వేడుక చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన డాక్టర్ దంపతులు



**పెడన,అక్టోబర్18 (ఆంధ్రపత్రిక):** సుఖీభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఎం ఎన్ వి సత్యనారాయణ ( ఈ ఎన్ టి ) డాక్టర్ మరియు సతీమణి బిందు వాళ్ల కుమార్తె అయినా చిరంజీవి ధుతుశ్రీ జన్మదిన వేడుకలను సుఖీభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ అద్దంకి నాగ శంకర్ మాట్లాడుతూ దుతూ శ్రీ పుట్టినరోజు వేడుకను నిరుపేదల సమక్షం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని, పుట్టినరోజు పండుగను హంగులు ఆర్భాటాలకు పరిమితం చేయకుండా ఇలా నిరుపేదల సమక్షంలో జరుపుకోవడం,పేదవానికి ఒక పూట భోజనం పెట్టడం చాలా సంతోషాన్ని ఇస్తుందని ఫౌండేషన్ చైర్మన్ తెలిపారు. ఇంక ముందు కూడా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు పోతామని నాగ శంకర్ తెలియజేశారు.

# ఉత్సాహంగా పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

## దిశానిర్దేశం చేసిన కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ



**నెలకుర్రు (బందరు మండలం) అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** నెలకుర్రు, గొల్లపాలెం, తుమ్మల చెరువు , వాడపాలెం , కొత్త పల్లె తుమ్మల పాలెం గ్రామ పంచాయితీల నందు ఉత్సాహంగా పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ దిశానిర్దేశం చేసారు. పల్లె పండుగ వల్ల గ్రామ స్వరూపాలు సస్యశ్యామలంగా తయారవుతాయని తెలిపారు. క్లస్టర్ ఇంచార్జి వక్కపట్ల శ్రీనివాసరావు , చల్లా సీతారామయ్య , తూమాటి బసవ శంకర రావు అధ్యక్షతన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 5వ రోజు రోడ్ నిర్మాణాలకు భూమి పూజ చేయడం జరిగింది. సదరు కార్యక్రమం రాష్ట్రంలో ఉన్న 13,324 గ్రామ పంచాయితీల నందు నిర్వహించబడును. 4,500 కోట్ల నిధులతో 30 వేలకు పైగా పనులు చేపట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమైంది ఇందులో సీసీ రోడ్స్ , బి. టి.రోడ్స్ , ప్రభుత్వ భవనాలకు ప్రహరీ గోడ , సీసీ డ్రైనేజీలు, గోకులాలు మొదలగు పనులకు నిధులు కేటాయించడం జరిగి ంది . ఈ సందర్భంగా గత ప్రభుత్వం రోడ్ల విషయంలో అలస త్వం వహించింది, కానీ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి న కొన్ని రోజుల వ్యవధి లోనే అన్ని గ్రామ పంచాయితీలలో ప్రజ లకు అధికారం ఇచ్చి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించింది అని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జె.జగ్గయ్య, డొక్కా నిరం జనరావు,భవిరెడ్డి దానయ్య, తలారి నాగార్జున రావు, కంచర్లపల్లి సుబ్బారెడ్డి, మేడిశెట్టి రాజా, కునపరెడ్డి యానది రావు,కూనపరెడ్డి రజనీ,ఒడుగు నాగ పోత రాజు, ఒడుగు నాంచా రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాకొద్దు మద్యం దుకాణాలు

## ప్రజల నుంచి వెల్లువెత్తిన ఆందోళన-గుడి,బడి ఉన్న ప్రాంతంలో మద్యం దుకాణాలు తీసేయాలి: జిల్లా అధికారులకు వినతి





**బాపట్ల/ చీరాల అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక) :** గుడి బడి చర్చి ఉన్న తమ ప్రాంతాల్లో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయవద్దని ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ విషయమై శుక్రవారం బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా ప్రొహైబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు. అలాగే పలు ప్రాంతాల్లో ఆందోళన చేపట్టారు. చీరాల పట్టణం యాదవపాలెం కు చెందిన మహిళలు, ఈపురుపాలెం గ్రామానికి చెందిన పలువురు ఆందోళన బాట పట్టారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం విధానాన్ని తీసుకువచ్చి వైన్ షాపులు మంజూరు చేసింది. గత ప్రభుత్వం ఆచరించిన విధానం రద్దుచేసి నూతన మద్యం పాలసీ తెచ్చింది. దీనిలో భాగంగా ప్రైవేటు వ్యక్తులకు వైన్ షాపులు మంజూరు చేసింది. అయితే నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ప్రాంతాల్లో గుడి బడి మసీదు చర్చి దగ్గరలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక అధికారులు, రాజకీయ నాయకులు కలిసి ఫిర్యాదులు చేశారు. అనంతరం బాపట్ల జిల్లా కార్యాలయాలకు వెళ్లి మద్యం దుకాణాలు వేరే ప్రాంతాలకు తరలించాలని వినతులు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే తమ నివాసాల మధ్య వైన్ షాపులు ఏర్పాటు చేసి తమను ఇబ్బంది పెట్టడం పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం లో ఏర్పాటు చేసిన వైన్ షాపులను తొలగించాలని ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా....అనేక పోరాటాలు చేస్తే నాటి ప్రభుత్వం స్పందించకపోవడంతో నేడు కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించుకుంటే తమకు తగిన గుణపాఠం నేర్పిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లా అబ్కారీ అధికారులకు వినతీ పత్రం ఇవ్వడానికి మహిళలు వస్తే..... గంటల తరబడి బయట నిలబెట్టి ప్రభుత్వ ఆదాయం కోసం మందు షాపులు ఏర్పాటు చేస్తే వద్దంటారేంటని సిబ్బంది తమను హేళనగా మాట్లాడటం ఎంతగానో బాధించిందన్నారు. మహిళలని చులకనగా మాట్లాడితే తమకు అవకాశం వచ్చినప్పుడు ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పిస్తామని తెలిపారు. అలాగే ఈ పురు పాలెంలో సైతం ప్రజలు ఆందోళనకు దిగారు.

# వరద బాధితులకు విక్కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 18, (ఆంధ్రపత్రిక) :** విజయవాడ వరద బాధితులకు విక్కీ ఫౌండేషన్ తన వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందించడం అభినందించదగ్గ విష యమని బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా కోశాధికారి బలివాడ శివకుమార్ పట్నాయక్ అన్నారు.

నంద్యాల జిల్లా కోయిలకుంట్లకు చెందిన విక్కీ ఫౌండేషన్ నిర్వాహకులు విక్కీ గోపిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బుడమేరు వరద బాధిత మహిళలకు చీరలు, చిన్నారులకు బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కేఎల్ రావు పార్క్ రోడ్ లోని సర స్వతీ ప్లాజా లో జరిగిన కార్యక్రమంలో శివకుమార్ పట్నాయక్ పాల్గొని చీరల పంపిణీ ప్రారంభించారు.

కేఎల్ రావు నగర్ దీన దయాల్ నగర్, సిండికేట్ బ్యాంక్ కాలనీ, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల్లో బుడమేరు ముంపు బాధిత మహిళలకు చీరలు చిన్నారులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా పట్నాయక్ మాట్లాడుతూ విక్కీ గోపిరెడ్డి ఆధ్వర్యంలో వరద బాధితులకు బట్టలు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఫౌండేషన్ నిర్వాహకులు విక్కీ గోపిరెడ్డి మాట్లాడుతూ బాధితులు పడుతున్న ఇబ్బందులను గమనించి వారికి తమ వంతు సహాయం అందించాలని బట్టలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు.

అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శివ కుమార్ పట్నాయక్ సహకారంతో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్రీనాథ్, గుర్రం రాంబాబు, కిరణ్ కుమార్, పట్నాయక్, సతీష్ పాల్గొన్నారు.

# పాత రాజరాజేశ్వరిపేట ఇళ్ల సమస్యలను పరిష్కరించాలి

## వైసీపీ రాష్ట్ర నాయకులు పోతిన మహేష్ డిమాండ్




**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 18, (ఆంధ్రపత్రిక) :** పాత రాజరాజేశ్వరి పేట ఇళ్ల సమస్యలను కూ టమి ప్రభుత్వం పరిష్కరించాలని వైసీపీ రాష్ట్ర నాయకులు పోతిన మహేష్ డిమాండ్చేసారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన చేస్తూ కూటమి ప్రభుత్వానికి మానవత్వం సిగ్గులేవని, బుడమేరు వరదలు తాకిడికి పాత రాజరాజేశ్వరి పేట వాసులు అష్ట కష్టాలు పడి ఇప్పుడిప్పుడే కుదురుకుంటుంటే ఇల్లు ఖాళీ చేయాలని రైల్వే శాఖ అధికారులు దండోరా వేయడం దుర్మార్గమని విమర్శించారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైల్వే శాఖ అధికారులకు ప్రత్యా మ్నాయ స్థలాలు చూపించిన ఎందుకో వారు అంగీకారం తెలపలేదని పేర్కొన్నారు. పాత రాజరాజేశ్వరి పేట వాసులకు శాశ్వత ప్రాతిపదికన ఇళ్ల పట్టాలు మంజూరు చేయించి ఈ సమస్యకు పరిష్కారం చూపేలా స్థానిక ఎంపీ కేశినేని చిన్ని బాధ్యత తీసుకోవాలని అన్నారు. వారాలబ్బాయి స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరికి నియోజకవర్గ సమస్యలపై దృష్టి సారించే సమయం లేదని, వారు హైదరాబాద్, ఢిల్లీలో నివాసం ఉంటారని విమర్శించారు. గతంలో కూడా ఈ సమస్య పరిష్కారం కోసం పోరాటం చేశామని తెలిపారు. పాత రాజరాజేశ్వరి పేట వాసులను ఇబ్బంది పెట్టాలని చూస్తే ఖచ్చితంగా వారికి అండగా నిలబడతాం పోరాటం చేస్తామని పోతిన మహేష్ పేర్కొన్నారు.

# ముఠా ఆటోలకు రాస్తున్న కేసులు ఆపాలి

## వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసిపికి సిఐటియు వినతి



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 18, (ఆంధ్రపత్రిక) :** ముఠా కార్మికులు సరుకు ఎగుమతి,దిగుమతుల కోసం వినియోగిస్తున్న గూడ్స్ ఆటోలకు పోలీసు వారు రాస్తున్న కేసులను వెంటనే ఆపాలని వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు కి ముఠా వర్కర్స్ యూనియన్(సిఐటియు) నాయకత్వం శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ పత్రంలో ముఠా కార్మికులు ఎగుమతి,దిగుమతులు కోసం మారిన పరిస్థితుల్లో గూడ్స్ ఆటోల వినియోగం తప్పనిసరి అయిందని, సరుకు దిగుమతికి అదే ఆటోలో ముఠా కార్మికులు వెళ్లాల్సి రావటం తప్పనిసరని,ఈ పని పద్ధతిని అర్థం చేసుకుని ముఠా కార్మికులకు విధిస్తున్న కేసులు,చలానాలను ఆపాలని,అందుకు పోలీసు శాఖ వారు సహకరించి ముఠా కార్మికులకు ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఠా వర్కర్ యునియన్(సిఐటియు) నాయకులు జి.వెంకట్రావు(చౌదరి), కాశయ్య,ఏడుకొండలు,వెంకటేశ్వర్లు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు ట్రూ అప్ చార్జీలు రూ .8114 కోట్ల అదనపు భారం ప్రజలపై మోపవద్దు : సిపియం డిమాండ్




**మైలవరం, అక్టోబర్ 18: (ఆంధ్రపత్రిక):** ట్రూ అప్ చార్జీల పేరుతో వినియోగదారులపై మోపుతున్న విద్యుత్ భారాన్ని కూటమి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం మైలవరం పురవీధుల్లో సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి ఆంజనేయులు నాయకులు కోట కళ్యాణ్ మాట్లాడుతూ కరెంటు ట్రూ అప్ చార్జీలు 8,114 వేల కోట్ల భారం ప్రజలపై మోపొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలపై కరెంటు ట్రూ అప్ చార్జీల భారాన్ని వాడుకున్న కరెంటుకు అదనంగా ఈ ట్రూ అప్ చార్జీలు, సర్ చార్జీలు, సర్వీస్ ఛార్జీలు, పేరుతో విపరీతంగా ప్రజలపై భారాలు వేస్తున్నారని దీన్ని తక్షణమే ఆపాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది అన్నారు. కరెంటు చార్జీలు పెంచనని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం నేడు కరెంట్ చార్జీలు పెంచే విధంగా తిలోదకాలు దిద్దుతుందన్నారు. కరెంటు చార్జీలు పెంచితే కూటమి ప్రభుత్వానికి ప్రజలు షాక్ ఇస్తారని గతాన్ని గుర్తు చేసుకోవాలని హెచ్చరించారు. హై వోల్టేజ్ లో ఉన్న ప్రభుత్వానికి లో వోల్టేజ్ ప్రజలు గిఫ్టుగా ఇస్తారన్నారు. మరోపక్క ధరలు పెరిగి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ధరలు తగ్గించాల్సిన ప్రభుత్వం ధరలు పెంచుతూ ప్రజలపై భారాలు మోపడం సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సీహెచ్ సుధాకర్, మండల కమిటీ సభ్యులు ఆర్ రమేష్, సిహెచ్ రాజారెడ్డి, ఎస్ పౌలు, ఎం స్వామి, కోటా సురేష్, పి నాగేశ్వరరావు, ఎం కృష్ణ, ఎం ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## పలు వార్డుల్లో పర్యటించిన కమిషనర్



బాపట్ల, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక) :బాపట్ల పురపాలక సంఘము నందు పలు వార్డులలో మునిసిపల్ కమిషనర్ జి రఘునాథ రెడ్డి పర్యటించారు.పట్టణ త్రాగు నీటి శుద్ధి కర్మాగారాన్ని పరిశీలించి దాని సామర్థ్యం , శుద్ధీకరణ జరుగుతున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలైన 11వ వార్డు ఇందిరానగర్ కాలనీ, 3 వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ యానాది సంఘం, 7 వ వార్డు శారదపూరి కాలనీ, వెన్నెల కంటి నగర్ ల నందు పర్యటించి అధిక వర్షాల కారణంగా నిలిచిన వర్షపు నీటి తరలింపును దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.కమీషనర్ వారి వెంట అసిస్టెంట్ ఇంజనీర్..జి. ఉమామహేశ్వరరావు ,శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస రావు ,సిహెచ్ కరుణ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాం: అధ్యక్షుడు గోపి



బాపట్ల, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక) :మండలం పరిధిలోని పాండు రంగపురం గ్రామం నందు మౌనిత అనే బాలిక పుట్టుకతోనే ఎడమ కన్ను చూపు కోల్పోయింది. చిన్నారి తల్లిదండ్రులు జిల్లాలోని ప్రముఖ వైద్యులు వద్దకు కంటి వైద్యం కొరకు వెళ్ళగా కన్ను తీసి గవ్వ కన్ను వేయాలని తెలుపి మెరుగైన వైద్యం కోసం మధురై వెళ్లాలని సూచించారని ఆ చిన్నారి తల్లిదండ్రులు తెలిపారు. వైద్యం కోసం మధురై వెళ్లడానికి ఆర్థిక స్తోమత సరిపోదు అని సాయం కొరకు ఎదురుచూస్తున్న తరుణంలో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సమాచారం అందుకొని ఆ చిన్నారి కంటి చూపు ఆపరేషన్ చేయడం కోసం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాలిక కంటిచూపు అవసరానికి అయ్యే ఖర్చులో కొంత నగదను అందజేశారు . ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాస్, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ సువర్ణ రాజు,సభ్యులు బండి శ్రీనివాసరావు చెల్లి అశోక్ కుమార్, కందుల శ్రీకాంత్, రాజా రమేష్, విన్నకోట శీను తదితరులు పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థ చేపట్టిన 90 రోజుల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులు ముమ్మరం చేయాలి





గుంటూరు ,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక) : గుంటూరు నగర పాలక సంస్థ ప్రత్యేకంగా చేపట్టిన 90 రోజుల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ని ముమ్మరం చేయాలని, డ్రైవ్ పర్యవేక్షణకు విధులు కేటాయించబడిన అధికారులు మరింత శ్రద్ధగా పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ శుక్రవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుకోవదానికే 90 రోజుల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టామని, డ్రైవ్ పర్యవేక్షణకు విధులు కేటాయించబడిన 22 మంది సీనియర్ అధికారులు మరింత శ్రద్ధ చూపాలన్నారు. డ్రైవ్ లో భాగంగా స్పెషల్ ఆఫీసర్లు ఉదయం 5:30, మధ్యాహ్నం 2-30 గంటలకు ప్రతీ శానిటరీ డివిజనుకు వెళ్ళి పారిశుద్ధ్య కార్మికుల హజరు శాతము, వార్డు శానిటేషన్ కార్యదర్శుల పనిని తనిఖీ చేయాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరిగే విధంగా చూడటం, ఇంటి ఇంటి నుండి ఉత్పత్తి అయ్యే చెత్తను తడి, పొడిగా విభజించి నగర పాలక సంస్థ ఆటో, పుష్ కార్ట్ కు అందజేసే విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. నగరంలో సేకరించే చెత్తను ఎప్పటికప్పుడు కంపోస్ట్ యార్డ్ కి తరలించాలని, ట్రాక్టర్లు, ఆటోల మీద మైకులు ఏర్పాటు చేసి ప్రజలు రోడ్ల మీద చెత్త వేయకుండా ఉండే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రధాన రహదారులపై ట్రాఫిక్ కి అంతరాయం కల్గించే ఆవులను పట్టించి ప్రత్యేక వాహనముల ద్వారా నగరపాలక సంస్థ బందెల దొడ్డికి తరలించడం, వీధి కుక్కలను పట్టించి ఏబిసి ఆపరేషన్లు, వ్యాక్సిన్ కార్యక్రమములు తనిఖీ చేయాలని తెలిపారు. శివారు కాలనీలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమములు గ్యాంగ్ వర్క్ ద్వారా కాలువలు, వీధులు శుభ్రపర్చటం వంటి కార్యక్రమాల ద్వారా మొత్తం 90 రోజులలో గుంటూరు నగరాన్ని స్వచ్ఛ గుంటూరుగా తీర్చి దిద్దే విధంగా ప్రణాళికల ద్వారా పర్యవేక్షణ జరుగుచున్నది. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ని అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు, సిఎంఓహెచ్, ఎంహెచ్ఓలు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నార తెలిపారు.

## నేడు నీటి సరఫరా బంద్

బాపట్ల ,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక) : బాపట్ల పురపాలక సంఘం పరిధిలో త్రాగునీటి సరఫరా చేసే మెయిన్ పైపుకు లీకు ఏర్పడడం వలన శనివారం నీటి సరఫరా ఉండదని కమిషనర్ జీ.రఘునాధరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని మంచినీరు వాడకంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## దశాబ్దాల కల నెరవేరబోతుంది: ఎమ్మెల్యే నసీర్



గుంటూరు , అక్టోబర్ 18( ఆంధ్రపత్రిక ): గత కొన్ని దశాబ్దాలుగా చెట్లు, తుప్పలు, ముళ్ళపదులు, మురుగు నీటితో ఉన్న గుంటూరులోని లేబర్ వెల్ఫేర్ సెంటర్ స్థలాన్ని బాగుచేసి, దానిని వివిధ అభివృద్ధి పనులకు ఉపయోగించాలన్న కల నెరవేరబోతుందని ఎమ్మెల్యే మహమ్మద్ నశీర్ అన్నారు. కాకుమాని వారి తోట వద్ద గల 13.58 ఎకరాల కార్మిక శాఖ వారి స్థలాన్ని శుక్రవారం ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు, ఇందులో 6.15 ఎకరాల స్థలంలో గవర్నమెంట్ హాస్పిటల్ కేటాయించడం జరిగిందని,10 పది రోజులలో ఈ స్థలాన్ని 90 లక్షల రూపాయల ఖర్చుతో కాంపౌండ్ వాల్ నిర్మించటం జరుగుతుందని, ఇక్కడ గవర్నమెంట్ హాస్పిటల్ కు చెందిన ఆప్తమాలజీ, డెంటల్, ENT వంటి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు. వారం రోజులలోగా మొత్తం 13.58 ఎకరాల స్థలాన్ని చెట్లు కొట్టించి శుభ్రం చేసి చదును చేసి చూపించాలని అధికారులను ఎమ్మెల్యే నసీర్ ఆదేశించారు.

5.00 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని అలాగే ఈ మొత్తం స్థలం చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే నసీర్ అధికారులు ఆదేశించారు ఎన్నో సంవత్సరాలుగా ఈ స్థలం ఖాళీగా ఉండటం వల్ల అపరిశుభ్రంగా ఉండి అంటువ్యాధులను ప్రబలటానికి అవకాశంగా ఉందని, దీనిని అభివృద్ధి చేయాలన్న ఆలోచన చేసిన ఎమ్మెల్యే గారికి స్థానికులు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముప్పవరపు భారతి, గోళ్ళ ప్రభాకర్ , నరసింహారావు, రమేష్, ఏడుకొండలు, నరేష్, ఆనంద్, నాయుడు మధు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పనే పల్లె పండుగ ముఖ్య లక్ష్యం: కాగిత



కృత్తివెన్ను,అక్టోబర్ 18( ఆంధ్రపత్రిక ): కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారంనాడు పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కృత్తివెన్ను మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కృత్తివెన్ను మండలం , చినపాండ్రాక గ్రామంలో 20.00000 రూపాయలతో, ఇంతేరు గ్రామంలో 1700000 ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో చేపట్టే సీసీ రోడ్లు శంఖుస్థాపన కార్యక్రమం లో కాగిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ఒడుగు తులసి రావు. మండల తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య. కూనసాని చిన్న. దాసరి ఆదినారాయణ. పాశంనాగమల్లేశ్వరావు. తమ్ము ఏడుకొండలు. తమ్ము రంగారావు. విశ్వనాదపల్లి మల్లికార్జున రావు. పడమటి నాగు. పడవల రామకృష్ణ. పడమటి మోహన్ రావు. వాలిశెట్టి రామమూర్తి. పులిబాస్కరావు. పడమటిపోతరాజు, అప్రముతాలరాజు, మహ్మద్ వాజిద్. మహ్మద్ ఇర్ఫాన్. దాసరి ఏడుకొండలు, సర్పంచ్ బాయమ్మ.యాదంరెడ్డికొండ. అధికారులు శశి కుమార్. నగేష్. మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శంకర్ విలాస్ 98 కోట్లు నిధులు మంజూరు హర్షనీయం

### బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు



గుంటూరు, అక్టోబర్ 18( ఆంధ్రపత్రిక ): దశాబ్దాలుగా నగర ప్రజలు ఎంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న శంకర విలాస్ బ్రిడ్జి విస్తరణ పనుల కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కరి 98 కోట్లు నిధులు మంజూరు చేయటం హర్ష నియమని బిజెపి సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు కొనియాడారు. స్థానిక శంకర్ విలాస్ సెంటర్లో శుక్రవారం సాయంత్రం 4వ మండల అధ్యక్షులు పెమ్మరాజు సుధాకర్ ప్రధాన కార్యదర్శి పెద్దింటి శ్రీకృష్ణ చైతన్య ఆధ్వర్యంలో మోడీ నితిన్ గట్కరి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జూపూడి రంగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్నదని కేంద్రం ఇచ్చిన నిధులతో రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని తెలిపారు రాష్ట్ర రాజధానికి విశాఖ రైల్వే జోన్ పోలవరం ప్రాజెక్టుకు ఇతర ముఖ్యమైన అన్ని ప్రాజెక్టులకు కేంద్రం తమ వంతు సహకారాన్ని సంపూర్ణంగా అందజేస్తుందన్నారు నగరాభివృద్ధి ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన నిధులతో కొనసాగుతున్నది అన్నారు బ్రిడ్జి విస్తరణ పనులు పూర్తయితే నగర వాసుల ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు తగ్గుతాయి అన్నారు దీని అనుబ ంధంగా ముఖ్య ప్రధాన రహదారులు కూడా విస్తరణ చేయాల్సి ఉందన్నారు మోడీ నితిన్ ఘట్కరి కృతజ్ఞతలు తెలుపుతూ నినాదాలు చేశారు. అనంతరం లడ్లను పంపిణీ చేశారు .4వ మండల అధ్యక్షులు పెమ్మరాజు సుధాకర్, ప్రధాన కార్యదర్శి పెద్దింటి శ్రీకృష్ణ చైతన్య ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్ర మంలో కొత్తూరు వెంకట సుబ్బారావు, చెరుకూరి తిరుపతిరావు, కుమార్ గౌడ్, కొక్కెర శ్రీనివాస్, దారా అంబేద్కర్, దర్శనం శ్రీనివాస్, ఆవుల వెంకటేశ్వరరావు, తాడువాయి రామకృష్ణ, ప్రతాప ప్రసాదు ఆవుల వెంకటేశ్వర రావు, పెసల వెంకటేశ్వరరావు స్టాలిన్, జితేంద్ర గుప్తా, పార్థసారథి, చంద్రశేఖర్, సురేష్ చౌదరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఉద్యమంలో కొండపల్లి విల్సన్ కృషి అభినందనీయం

### చారువాక యువజన సంఘం అధ్యక్షులు చిన్నం డేవిడ్ విలియమ్స్



గుంటూరు , అక్టోబర్ 18( ఆంధ్రపత్రిక ): గుంటూరు లాడ్జి సెంటర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పాదాల చెంత దళిత నాయకుడు చారువాక యువజన సంఘం అధ్యక్షులు చిన్నం డేవిడ్ విలియమ్స్ ఆధ్వర్యంలో దళిత మహాసభ జిల్లా అధ్యక్షులు కొండపల్లి విల్సన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దళిత వివిధ దళిత ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం, కొండపల్లి విల్సన్ కేక్ కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ దళిత ఉద్యమ నేత కారంచేడు నుంచి చుండూరు వరకు ఎన్నో ఉద్యమాల్లో కీలక కీలకపాత్ర పోషించిన వ్యక్తి కొండపల్లి విల్సన్ అని అన్నారు. ముఖ్యంగా దళితులకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించడంలో దళితుల పక్షాన నిలబడిన పోరాటం చేసి దళితులకు న్యాయం చేసే వరకు నిరంతరం తన స్వరాన్ని వినిపిస్తూ దళితుల పక్షాన నేనున్నానని ఒక ధైర్యాన్ని నింపిన వ్యక్తి విల్సన్ అని అన్నారు. ముఖ్యంగా దళితుల యొక్క అభివృద్ధి అభ్యున్నత ధ్యేయంగా దళితులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి దళితుల ఐక్యతను చాటి చెప్పింది విల్సన్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చారువాక యువజన సంఘం అధ్యక్షుల చిన్నం డేవిడ్ విలియమ్స్ భీమ్సేన సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లపు నీలాంబరం, భీమ్ భారతి వ్యవస్థాపక అధ్యక్షులు పాగల్ ప్రకాష్. ప్రజా సంఘాల జేఏసీనామతోటి హృదయ శంకర్ రావు, ప్రజా పోరు పాటిబండ్ల కోటేశ్వరరావు,డాక్టర్ ఎంద్రపాటి,సాంబశివరావు. డాక్టర్ కర్ర హోసుకు బెంజిమెన్ టెన్నిస్ రాయ్ విప్పర్ల ముత్తయ్య,జజారి మురళి,బీఎస్పీ నాయకులు వరగాని, ఏడుకొండలు , ఓర్సు ప్రేమ రాజు గిరిధర్, గోమేంగో తదితరులు పాల్గొన్నారు.

## మురుగు పారుదలకు అడ్డంకిగా ఉన్న డ్రైన్లపై ఆక్రమణల తొలగింపు

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్



గుంటూరు , అక్టోబర్ 18( ఆంధ్రపత్రిక ): గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో డ్రైన్ల పై ఆక్రమణలను దశల వారీగా తొలగిస్తామని, ప్రజా సౌకర్యార్థం ఆక్రమణదారులు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ తెలిపారు. నగర కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం ప్రభుత్వ వైద్యశాల, రైల్ పేట ప్రధాన రహదారిలో డ్రైన్ మీద, రోడ్ల మీద ఆక్రమణలను ఏసిపి మల్లికార్జున ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళిక అక్రమ ఆక్రమణ దళం తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో డ్రైన్ల పై ఆక్రమణల వలన వ్యర్థాలు అడ్డుపడి వర్షం నీరు రోడ్ల మీదకు, ఇళ్లల్లోకి వెళ్లి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయా ప్రాంతాల్లో నిలిచిన నీటిని బెయిల్ అవుట్ చేయడానికి కూడా డ్రైన్ లో పారుదల లేక సాధ్యం కావడంలేదన్నారు. ఇప్పటికే నగరంలోని పలు ప్రాంతాల్లో డ్రైన్లపై ఆక్రమణలను గుర్తించి, వాటిని వారంతట వారే తొలగించుకోవాలని తెలియచేశామన్నారు.

స్పందించని ఆక్రమణలను ప్రజల ఇబ్బందుల దృష్ట్యా జిఎంసి పట్టణ ప్రణాలికాధికారులు తొలగిస్తారని స్పష్టం చేశారు. వార్డ్ సచివాలయాల వారీగా పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో గుర్తించి, వాటి తొలగింపుకు యాక్షన్ ప్లాన్ సిద్దం చేయాలని ఆదేశించామన్నారు.

ప్రస్తుత వర్షాల వలన నగరంలో ఏ ప్రాంతంలో నీరు నిలిచి ప్రజలు సమస్యలు ఎదుర్కొన్నారో ఆయా ప్రాంతాల్లో భవిష్యత్ లో సమస్యలు రాకుండా తగిన ప్రతిపాదనలు సిద్దం చేయాలన్నారు. నగర ప్రజలు కూడా ప్రధాన డ్రైన్లను వివిధ వ్యాపారాల పేరుతొ ఆక్రమణ చేసుకోవద్దని, తప్పనిసరిగా డ్రైన్ కి వెనుక వైపు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. డ్రైన్ల మీద, డ్రైన్ కి ముందుకు వచ్చి ఏర్పాటు చేసుకుంటే వెంటనే తొలగించడం జరుగుతుందన్నారు.

## వివిఐటిలో ప్రయుక్తి 2024 సాంకేతిక సదస్సు




గుంటూరు , అక్టోబర్ 18( ఆంధ్రపత్రిక ): వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ మరియు నిర్మాణ భ్రష్ట విద్యార్థి విభాగము ఆధ్వర్యంలో అక్టోబర్ 18, 19 తారీఖులలో రెండు రోజులపాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు ప్రయుక్తి 2కే24 సాంకేతిక వేడుకలను ప్రమఖ కన్స్ట్రక్షన్ కంపెనీ కోట కార్పోరేషన్ ఛీఫ్ కన్సల్టెంట్ కోట సుమన్, ప్రిన్సిపల్ డా? వై. మల్లికార్జునరెడ్డి ప్రారంభించారు. రెండు రోజులపాటు జరగనున్న ఈ సదస్సులో క్లాష్ ఆఫ్ మైన్స్, క్రిప్టిక్ క్విస్ట్, స్ట్రక్చరల్ కనెక్టివిటీ, క్లాష్ ఆఫ్ క్యాడ్ అంశాలపై సాంకేతిక పోటీలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు వివిధ సాంకేతిక కళాశాలల నుండి 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోట సుమన్ మాట్లడుతూ సివిల్ ఇంజనీర్లు నిర్మాణాలలో అర్టిఫిషిల్ ఇంటలెజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వినియోగం ద్వారా నిర్మాణాల నాణ్యతను ఏవిధంగా తెలుసుకోవచ్చో విద్యార్థులకు వివరించారు. పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టు విద్యార్థులు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిఐటి ప్రిన్సిపాల్ డా వై. మల్లికార్జునరెడ్డి, అడ్మిన్ డీన్ డా ఎన్. కుమారస్వామి, సివిల్ విభాగాధిపతి డా టి.శ్రీధర్ బాబ్, సంధానకర్త చందన సుఖేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 29న అద్దంకిలో మెగా జాబ్ మేళా కమిషనర్ డి రవీంద్ర



అద్దంకి, అక్టోబరు 18(ఆంధ్రపత్రిక):ఆంధ్ర ప్రదేశ్ శిక్షణ నైపుణ్యాభివృద్ధి సంస్థ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా అద్దంకి పట్టణంలో ఈనెల 29న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి రవీంద్ర తెలిపారు శుక్రవారం స్థానిక రోడ్లు రవాణా భవనాల బంగ్లా నందు జాబ్ మేళా బ్రోచర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా కమిషనర్ డి రవీంద్ర మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 50 పైగా వివిధ రకాల సంస్థలు పాల్గొంటున్నారని కావున 18 సంవత్సరాలు నిండిన ఇంటర్ ఐటిఐ డిగ్రీ ఇంజనీరింగ్ చదివిన యువతి యువకులు విద్యార్థులు నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ సంస్థల నందు ఉద్యోగం పొందిన వారికి 15 వేల నుండి 30 వేల వరకు జీతాలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగయ్య మున్సిపల్ అధికారులు టిడిపి నాయకులు నాగినేని రామకృష్ణ మన్నెం ఏడుకొండలు అశోక్ అనిల్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## దింటకుర్తికి చిరు సన్మానం



బంటుమిల్లి ,అక్టోబరు 18(ఆంధ్ర పత్రిక): బంటుమిల్లి శ్రీ కనక దుర్గమ్మ తల్లి 35వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ వాస్తు వ్యులు దింటకుర్తి నాగ శ్రీనివాస రావును (వాసు )కనక దుర్గమ్మ సేవ కులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయు లు కనక దుర్గమ్మ దేవాలయం తరు పున ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. చీరె , సారె, అమ్మవారి పసుపు, కుంకుమ, గాజులు బహూకరించారు. ఆయన వ్యాపారంలో రాణించాలని ఎస్.ఎస్.ఆర్. ఆకాంక్షించారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని నిరసన

### కంభంపాడు మెయిన్ సెంటర్లో నిరసన తెలిపిన సీపీఎం పార్టీ నాయకులు



ఎ.కొండూరు, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక): రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎ.కొండూరు మండలం కంభంపాడు మెయిన్ సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు మాట్లాడుతూ ట్రూఅప్ చార్జీల పేరుతో 2022-23 వ సంవత్సరం కట్టిన బిల్లులు సరిపోలేదని, మళ్లీ ఇప్పుడు అదనంగా 8 వేల కోట్లు రూపాయలు వసూలు చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఆ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేసారు. ఎన్నికల ముందు కరెంట్ చార్జీలు పెంచమని హామీ ఇచ్చి 4 నెలలు గడవక ముందే చార్జీలు పెంచడం ప్రజలను మోసం చేయడమే నన్నారు. సిపిఎం నాయకులు పి.ఆనందరావు మాట్లా డుతూ పెరుగు తున్న ధరలను అరికట్టా లని, ఉచిత ఇసుక ఇవ్వాలని, రైతు భరోసా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ ధర్నాలో సిపిఎం నాయకులు రావుల రామకృష్ణ, పంబి వెంకటే శ్వరావు, యోహాను, లక్ష్మయ్య, రావూరి బెనర్జీ, పరసా ఆంజనేయులు, జమలయ్య పాల్గొన్నారు.

# 21న అమరులకు నివాళులు..

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఏపీ డీజీపీ ద్వారక తిరుమల రావు పేర్కొన్నారు. అక్టోబర్ 21 నుండి 31 వరకు పదిరోజులు సంస్మరణ దినోత్సవాలు జరుపుతున్నామని ఆయన తెలిపారు. 31న జాతీయ ఐక్యత దినం వరకు జరుపుతామన్నారు. 21న అమరులకు నివాళులు అర్పిస్తామని, దేశంలో అమరు లైన అందరి పేర్లు చదువుతామన్నారు. అమరుల కుటుంబాలను సీనియర్లు అధికారులతో పరామర్శించే కార్యక్రమం ఉంటుందన్నారు. స్కూల్స్‌లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఓపెన్ హౌస్ కార్యక్ర మం చేపడతామన్నారు. వ్యాసరచన, వక్తృత్వం పోటీల నిర్వహణ ఉంటుందన్నారు. రక్త దాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు చేపడతామని డీజీపీ వెల్లడించారు. పోలీసు ఆరోగ్య భద్రత సంక్షేమం కార్యక్రమం 1999లో ప్రారంభం అయిందన్నారు. ఒక్కరికోసం అందరూ అందరి కోసం ఒక్కరూ అనే స్ఫూర్తితో ప్రతి నెల కొంత సాయం చేయడం ద్వారా చేపడుతున్నామన్నారు. రుణాలు అందించే ఏర్పాటు చేస్తామన్నారు. బీమా, ఎక్స్‌గ్రేషియా అందించే ఏ ర్పాటు చేస్తామన్నారు. నిలిచిపోయిన గ్రూప్ ఇన్సూరెన్స్‌ను పునరుద్ధరించడం జరిగిందన్నారు. ఫ్లాగ్ ఫండ్‌ను విద్యార్థుల స్కాలర్ షిప్ అందిస్తున్నామన్నారు. సర్వీస్ హోంగార్డ్ మరణిస్తే ఎక్స్‌గ్రేషియా అందిస్తామని డీజీపీ తెలిపారు.

# ఉచిత ఇసుక అంటే ఇదేనా..!

(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో అతి తక్కువ ధరకే ఇసుక తీసుకు వెళ్లడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవకాశం కల్పించింది. టన్ను ఇసుక అతి తక్కువ ధర మాత్రమే వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇసుక సొంతంగా తవ్వుకుని వెళితే వాళ్ళ దగ్గర ఎలాంటి రుసుము వసూలు చేయకూడదని ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైసీపీ అధినేత వైయస్ జగన్ చేస్తున్న ఆరోపణలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. శుక్రవారం తాడేపల్లి ప్యాలెస్ లోని నివాసంలో వైసీపీ అధినేత జగన్ మీడి యాతో మాట్లాడారు. ఉచిత ఇసుక అని చెప్పి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఆ ఇసుక ధరలు పెంచేసిందని మాజీ సీఎం జగన్ ఆరోపించారు. ఉచితంగా ఇసుక ఇస్తామని చెప్పడం ఎందుకు, ఆ ఇసుకను ఎక్కువ ధరకు విక్రయించడం ఎందుకు అని మాజీ సీఎం జగన్ ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇసుక తీసే కాంట్రాక్టర్లు అందరూ తెలుగుదేశం పార్టీకి చెందిన వారే అని, పక్కా ప్లాన్ ప్రకారం ఇది జరిగిందని జగన్ ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అనుకున్నదాని ప్రకా రమే ఇసుక కాంట్రాక్టులు దక్కించుకున్నారని జగన్ ఆరోపించారు. అందరూ దసరా పండగ బిజీలో ఉంటే చంద్రబాబు ప్రభుత్వం మాత్రం ఇసుక కాంట్రాక్టులు తెలుగుదేశం పార్టీ నాయకులకు అప్పగించిందని జగన్ ఆరోపించారు. మా ప్రభుత్వంలో ఇసుక దోపిడీకి అవకాశం లేకుండా పారదర్శకంగా ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని జగన్ అన్నారు.

# 'సాక్షి'పై పరువు నష్టం దావా కేసు..

(మొదటిపేజీ తరువాయి)

నమ్మకం ఉందని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. శుక్రవారం విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2019 వరకు ఎలాంటి విషపు రాతలు రాశారో.. ఇప్పుడూ అలాగే బ్లూ మీడియా విషపు రాతలు రాస్తోందని మండిపడ్డారు. తనపై చేసిన ఒక్క ఆరోపణను కూడా వైకాపా నిరూపించలేకపోయిందన్నారు. "ప్రజలు మా కుటుంబాన్ని దీవించి ఆరుసార్లు అవకాశమిచ్చారు. ప్రజలు ఇచ్చిన అవకాశాలను వారికి సేవ చేసేందుకే వినియోగించాం. బ్లూ మీడియాలో ఎలాంటి మార్పు రాలేదు.. ఇంకా తప్పుడు వార్తలు వేస్తున్నారు. ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం" అని లోకేశ్ స్పష్టం చేశారు. పరువుకు భంగం కలిగించేలా అసత్య కథనాలు ప్రచురించారని సాక్షి మీడియాపై నారాలోకేశ్ రూ.75 కోట్లకు పరువు నష్టం దావా వేశారు. ఈ కేసు విచారణ నిమిత్తం శుక్రవారం ఆయన విశాఖ కోర్టుకు హాజరయ్యారు. లోకేశ్ వేసిన పరువు నష్టం కేసులో తదుపరి విచారణ నవంబరు 15కు వాయిదా పడింది.

# ఉచిత ఇసుక విధానంలో మార్పులు..

(మొదటిపేజీ తరువాయి)

అనుమతి ఉండేది. ప్రస్తుతం రీచ్‌ల నుంచి ఎడ్లబండ్లతో పాటు ట్రాక్టర్లలో కూడా ఇసుక తీసుకెళ్లేందుకు అనుతిస్తూ ప్రభుత్వం ఇసుక విధానంలో మార్పులు చేసింది. ఉచిత ఇసుకపై సమీక్షించిన సీఎం చంద్రబాబు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

# ఐదేళ్లలో రాక్షస పాలన

(మొదటిపేజీ తరువాయి)

సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లు వైకాపా సాగించిన రాక్షస పాలనను ప్రజలు మర్చిపో లేరన్నారు. తెదేపా కార్యాలయంపై దాడి జరిగి రేపటికి మూడేళ్లవుతోందని గుర్తుచేశారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని మంత్రి హెచ్చరించారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం?

(మొదటిపేజీ తరువాయి)

సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని.. అది అక్టోబర్ 22 కల్లా పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం మారే ఛాన్స్‌లు ఉన్నాయని పేర్కొంది. ఆ తర్వాత ఉత్తర వాయువ్య దిశగా కదిలి మరింత బలపడనుందని ఐఎండీ స్పష్టం చేసింది. దీని ప్రభావంతో ఈ నెల 21 నుంచి ఏపీలోని పలు ప్రాంతాలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. నాలుగు రోజుల పాటు ఏపీకి వర్ష సూచన ఉన్నట్టు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అక్టోబర్ 22న అల్పపీడన ఏర్పడిన తర్వాత వర్షాల తీవ్రత మరింత కొనసాగే అవకాశం ఉందని ప్రకటించింది. అటు తెలంగాణకు భారీ వర్ష సూచన అలెర్ట్ ఇచ్చింది. ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్లగొండ, మహబూబాబద్, వరంగల్, హన్మకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణ పేట, గద్వాల జిల్లాలకు వర్షాలు అలెర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందంది. హైదరాబాద్ నగరంలోని కొన్ని ప్రాంతాలలో కూడా మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందట.

# అమరావతి డ్రోన్ సమ్మిట్

**అమరావతి,అక్టోబరు 18 (ఆంధ్రపత్రిక):** డ్రోన్ సమ్మిట్‌పై వివిధ శాఖల సెక్రెటరీలు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్లతో ఏపీ సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల 22, 23 తేదీలలో అమరావతి డ్రోన్ సమ్మిట్ జరగనుంది. డ్రోన్ సమ్మిట్ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ సమీక్ష నిర్వహించారు. జాతీయ స్థాయి డ్రోన్ సమ్మిట్ కావడంతో ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అమరావతి డ్రోన్ సమ్మిట్‌లో 5500కు పైగా డ్రోన్లను వినియోగించనున్నారు. డ్రోన్ సమ్మిట్ ఏర్పాట్లను స్పెషల్ చీఫ్ సెక్రటరీ సురేష్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు. 14 రకాల థీమ్స్‌తో డ్రోన్ సమ్మిట్‌ను అమరావతిలో నిర్వహించనున్నారు.

# ఢిల్లీలో మళ్లీ పెరిగిన కాలుష్యం

(మొదటిపేజీ తరువాయి)

గాలి నాణ్యత పూర్తిగా పడిపోయింది. ఇక, గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు అని ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదికలో తేలింది. ఆనంద్ విహార్‌లో గాలిలో నాణ్యత 339, ద్వారకలో 325గా ఉంది. ఢిల్లీలో గాలి కాలుష్యం పెరిగిపోవడంతో దీపావళికి టాపాసులపై ఢిల్లీ సర్కార్ నిషేధం విధించింది.

# మరోసారి రష్యా పర్యటనకు మోదీ

(మొదటిపేజీ తరువాయి)

మోదీని ఆహ్వా నించారు. అందులోభాగంగానే ఈనెల 22 నుంచి 23 వరకు మోదీ రష్యాలో పర్యటించనున్నారని విదేశాంగ శాఖ తెలిపింది. ఈసందర్భంగా బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో మోదీ ద్వైపాక్షిక చర్చలు నిర్వహిస్తారని వెల్లడించింది.

# గవర్నర్‌ను రీకాల్ చేయండి

(మొదటిపేజీ తరువాయి)

వెంటనే రీకాల్ చేయాలంటూ కేంద్రానికి లేఖ రాశారు. చెన్నైలోని దూరదర్శన్ గోల్డెన్ జూబ్లీ కార్యక్రమం జరిగింది. ఇదే ఈవెంట్‌లో హిందీ మాసోత్సవం కూడా నిర్వహించారు. హిందీని, హిందీ భాషేతర రాష్ట్రాల ఈవెంట్‌ను కలిపి నిర్వహించడాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ తొలుత తప్పుబట్టారు. అలాగే, ఈవెంట్ సందర్భంగా రాష్ట్ర గేయాన్ని ఆలపిస్తూ.. ద్రవిడ అనే పదాన్ని గాయకులు దాటవేయడంపై వివాదం నెలకొంది. దీనిపై దూరదర్శన్ తమిళ్ క్షమాపణ కూడా చెప్పింది. గాయకుల పొరపాటుగా పేర్కొంది. అదే ఈవెంట్‌లో పాల్గొన్న గవర్నర్ కూడా 'ద్రవిడ' అనే పదాన్ని ఉచ్చరించకపోవడాన్ని స్టాలిన్ తప్పుబట్టారు. దేశ ఐక్యతను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన ఆయన.. గవర్నర్ పదవికి ఏమాత్రం అర్హులు కాదంటూ ఆరోపించారు. రాష్ట్ర గేయంలో ఆ పదాన్ని ఉచ్చరించకపోవడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఒకవేళ జాతీయ గీతంలో ద్రవిడ అనే పదం వస్తే ఇలానే వదిలేస్తారా? అని ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగా తమిళనాడును, ఇక్కడి ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న గవర్నర్‌ను తక్షణమే రీకాల్ చేయాలని కేంద్రాన్ని స్టాలిన్ డిమాండ్ చేశారు. ఈ వివాదంపై గవర్నర్ కార్యాలయం స్పందించింది. ఈ వ్యవహారంలో గవర్నర్ ఆర్ఎన్ రవి తప్పేమీ లేదని పేర్కొంది.

# ప్రజల ఆకాంక్షల మేరకు నడవాలి

(మొదటిపేజీ తరువాయి)

అవసరం ఉందన్నారు. ఏ నమ్మకంతో ప్రజలు మనకు ఓటేశారో ఆ నమ్మకాన్ని అంతా నిలబెట్టుకోవాలని సూచించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. 'దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన పార్టీ తెదేపా. భవిష్యత్తులో పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనేది సమీక్షించాలి. ఐదేళ్లు తీవ్రంగా నష్టపోయి, కష్టనష్టాలు ఎదు ర్కొన్న కార్యకర్తల బాధను సమన్వయం చేసుకోవాలన్నారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినా.. ఈ విధం గా అధికారులు సహా వ్యవస్థలన్నీ నాశనమైన పరిణామాలు గతంలో చూడలేదన్నారు. వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టించటం, పరిమిత వనరుల కారణంగా అన్నీ సరిచేయటానికి సమయం పడుతోందని తెలిపారు. తనను జైల్లో పెడితే పవన్‌కల్యాణ్ వచ్చి పరా మర్శించి.. తెదేపాతో కలిసి పోటీ చేస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించారని గుర్తుచేశారు. మోదీ నుంచి అందరూ నేర్చుకోవాలని.. పట్టుదల, కృషి వల్లే ఆయన మూడోసారి ప్రధాని అయ్యారని కొనియాడారు. వైకాపా చేయని తప్పులు లేవని.. అందుకే ప్రజలు చిత్తుగా ఓడించారని చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కూటమికి 93 శాతం స్ట్రయిక్‌రేట్ ఇచ్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్నాం. రాష్ట్రంలో మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మిత్ర పక్షాలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలి. ఎన్నికల సీట్ల కేటాయింపులో తెదేపాకు అండగా ఉన్నవర్గాలకు ప్రాధా న్యం కల్పించాం. ఇంతవరకు ప్రాతినిధ్యం దక్కని వారికి అవకాశం కల్పించాం. 'ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాం అని వివరించారు. గెలిచాం మన పని అయిపోయిందని అనుకుంటే చాలా సమస్యలు వస్తాయి. ఎన్నికల సమయంలో ఉన్న పరిస్థితుల వల్ల పార్టీని నమ్ముకున్న కొంతమందికి సీట్లు ఇవ్వలేకపోయాం. న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చాం. ప్రజలు మనల్ని విశ్వసించారు.. దాని ప్రకారం ముందుకెళ్లాలి. ఇప్పుడు అందరిపై బాధ్యత ఉంది. కొత్త ఎమ్మెల్యేలు 65 మంది ఉన్నారు. 18 మంది కొత్త మంత్రులు ఉన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీల్లో దాదాపు 80 మంది వరకు కొత్త వారే. కుటుంబంలోనే భేదాభిప్రాయాలు ఉంటాయి. ఫ్యామిలీని ఐక్యంగా ఉంచేందుకు ఇంటిపెద్ద ఆలోచిస్తుంటారు. రాజ కీయ పార్టీ కూడా అంతే. నాపై ఆ బాధ్యత ఉంది. అధికారంలోకి రాగానే 7 అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. రాష్ట్రం లో ఏ అరాచకం చూసినా దాని వెనుక గంజాయి బ్యాచ్ ఉంటుంది. కేంద్రంలో అనుకూల ప్రభుత్వం వచ్చింది కనుక నిల దొక్కుకుంటున్నాం. 16,437 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ఇచ్చాం. వచ్చే ఫిర్యాదుల్లో 70 శాతం భూ ఆక్రమణలపైనే ఉన్నాయి. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. ప్రజలు మనల్ని అనుమానించే పరిస్థితి రాకూడదు. ప్రతి ఒక్క రికీ క్రమశిక్షణ ముఖ్యం. వరదలు వస్తే ఎలా పనిచేశామో చూశాం. యుద్ధప్రాతిపదికన పనులు చేశాం.. అందరినీ ఆదు కున్నాం. ఎన్ని అరాచకాలు చేయకపోతే 151 సీట్లు వచ్చిన వైసీపీ 11కి పడిపోయిందో ప్రతీ ఒక్కరూ గ్రహించాలని అన్నారు. 'మనమూ అదే తీరున వెళ్తే రాష్ట్రం మళ్లీ రావణ కాష్టమే.. తప్పు చేసిన వారిని వదిలి పెట్టకూడదు, అలాగని కక్షసాధింపులకు వెళ్లకూడదు... ఈ వ్యత్యాసాన్ని గమనించాలి. సంఘటిత శక్తిగా పని చేస్తేనే ప్రజల అంచనాలను అందుకోగలం. ఎన్డీఏలో ఎవ్వరు తప్పు చేసినా ఆ ప్రభావం ముఖ్యమంత్రి మీదే ఉంటుందని ప్రతీ ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి. నాయకుడికి విశ్వస నీయత రావాలంటే ఎంతో సమయం పట్టినా... చెడకొట్టుకోవా లనుకుంటే నిమిషం చాలు. నాతో సహా ఎవరికైనా ఇదే ఫార్ములా వర్తిస్తుంది. తదుపరి ఎన్నికలకు సిద్ధమవుతున్నామనే సంకేతం ఇచ్చేందుకే నిన్న ప్రధాని ఎన్డీఏ ముఖ్యమంత్రుల సమావేశంలో ఐదు గంటలు కూర్చున్నారు. ఇక్కడ మనమూ అదే సిద్ధాంతాన్ని అనుసరించాలి' అని స్పష్టం చేశారు. గత ఐదేళ్లు సాగిన అరాచకం కారణంగా నాతో సహా, ప్రజలు, నేతలు అంతా ఇబ్బంది పడ్డారు. గెలిచాం కాబట్టి ఇక మన పని అపోయిందనుకుంటే చాలా ఇబ్బందులు ఉంటాయని గుర్తించాలి. యువత, విద్యావంతులు ఇలా దాదాపు 65 మంది కొత్త ఎమ్మెల్యేలు వచ్చారు. మంత్రుల్లో 18 మంది కొత్తవారే ఉన్నారు. ప్రతీ ఇంట్లోనూ చిన్నపాటి సమస్యలుండి సమన్వయం చేసుకున్నట్లే... కుటుంబం లాంటి పార్టీలోనూ ఉండటం సహజం' అని చంద్రబాబు వెల్లడించారు. ఇసుక, మద్యం విధానాల్లో వైసీపీ చేసిన తప్పే పార్టీ నాయకులూ చేస్తానంటే ఊరుకోనని హెచ్చరించారు. ప్రజలు మనల్ని అనుమానించే పరిస్థితి వస్తే నేతలకూ ఇబ్బందే అని అన్నారు.

# ఇసుక సరఫరా సాంకేతిక సమస్య పరిష్కారం చెయ్యాలి

- సచివాలయం వద్ద ఆఫ్ లైన్ ద్వారా టోకెన్ జారీ చేసి సమస్య రాకుండా చూడాలి
- రవాణా ఇబ్బందులు లేకుండా అసోసియేషన్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలి
- ఆర్ ఎస్ కె వారీగా మిల్లర్లు, రైతులలో మాట్లాడి ఖరీఫ్ సేకరణ చేపట్టాలి
- వాడపల్లి ఇసుక రీచ్ తనిఖీ చేసిన కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమండ్రి,అక్టోబర్ 18(ఆంధ్రపత్రిక):** ఇసుక సరఫరా విధానం లో ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని, అందుకు అనుగుణంగా అవసరమైతే ఆఫ్ లైన్ విధానంలో గత పద్ధతినే అనుకరించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఇసుక బుకింగ్ విధానం నుంచి రవాణా వ్యవస్థ వరకూ ఎటువంటి ఆటంకం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్లైన్ లో బుకింగ్ విధానం లో సాంకేతిక పరమైన సమస్య వలనఆ బుకింగ్ కాకపోవడం వల్ల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టే బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఆమేరకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారునికి సాధ్యమైనంత ఎక్కువగా ఇసుక లభ్యత అందుబాటులో ఉంచాల్సి ఉందన్నారు. సీజ్ చేసిన ఇసుక ను ప్రభుత్వ పనుల కోసం వినిగించుకోవాలన్నారు. ఇసుక రవాణా వ్యవస్థ కోసం ఎంప్యానల్ మెంటు అయిన వాహనాల ద్వారా చేపట్టాలని, ఇందు కోసం అసోసియేషన్ తరపున ఒకరిని కేటాయించేలా వారితో మాట్లాడాలన్నారు. స్థానికంగా సమస్య పరిష్కారం కోసం క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఇసుక, మట్టి, గ్రావెల్ త్రవ్వకాలు కోసం అనుమతులు తప్పనిసరి అని, ఐతే అక్కడక్కడ జరుగుతున్న ఘటనలు చోటు చేసుకోవడం పై ఆర్డీవోలు వివరణ కోరడం జరిగింది. ప్రతి ఇసుక రిచ్ కి సమీపంలో ఉన్న సచివాలయం ద్వారా ఇసుక రవాణా కోసం టోకెన్ జారీ చెయ్యాలని, ప్రతి 10 ఆర్డర్లు కు ఒక పోలీసు బందోబస్తు నడుమ ఇసుక సరఫరా పాయింట్ నుంచి ఇసుక సరఫరా విధానం పర్యవేక్షణా చేపట్టాల్సి ఉంటుందనీ కలక్టర్ ఆదేశించారు. ఈమేరకు స్థానిక డి ఎస్పీ తో ఆర్డీవో సమన్వయం చేసుకోవాలన్నారు. బోట్స్ మ్యాన్ సొసైటిలకి ఇసుక లొడ్డింగ్ చార్జీలు సంబంధించి వెంటనే చెల్లింపులు జరపాలని జాయింట్ కలెక్టర్ ఈమేరకు చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ నేపధ్యంలో ఆర్డీవో అధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు, పౌర సరఫరాల అధికారులు సమన్వయం చేసుకోవడం, ఆర్ ఎస్ కె వారీగా మిల్లర్ల ప్రతినిధితో సమావేశం నిర్వహించాలన్నారు. ఏ మిల్లుకు పంపాలో రైతు యొక్క ఆసక్తి ముఖ్యం అన్నారు. గన్ని బ్యాగుల కేటాయింపులను ఆయా ప్రాంతాలలో కోతలకు అనుసరించి ఉండాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం అర్జిలను వివిధ కేటగిరి లగా గుర్తించి ప్రాధాన్యతా మేరకు పరిష్కారం చెయ్యాలని కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, శాఖాదికారులు నుంచి వచ్చిన అర్జీలు పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. రీ ఓపెన్ అవుతున్న అర్జీలు పరిష్కారం స్థాయి మెరుగు పరచడం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఇంకా అధికారులు అర్జీలు చూడనవి 7 ఉన్నాయని, అర్కి వొచ్చిన 24 గంటల్లో చూసి, చర్యలు తీసుకోవాలన్నారు. 10 రోజుల మించి ఒక్క అర్జు కూడా పెండింగులో ఉండరాదని స్పష్టం చేశారు. గురువారం మధ్యాహ్నం కొవ్వూరు మండలం వాడపల్లి ఇసుక రీచ్ తనిఖీ ఆర్డీవో రాణి సుస్మిత తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం చిడిపి గ్రామంలో రెవెన్యు గ్రామ సభకి కలెక్టర్ హాజరయ్యారు.



ఆర్డీవోని మర్యాదపూర్వకంగా కలిసిన

# ఎమ్మెల్యే బత్తుల



**రాజమండ్రి,అక్టోబర్ 18(ఆంధ్రపత్రిక):** రాజమండ్రి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్. డి.వో) మరియు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్. కృష్ణ నాయిక్ ని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల నియోజకవర్గంలోని పరిస్థితులపై ఆర్డీవో వివరించారు.

# రిలయన్స్ స్మార్ట్ బజార్ ప్రారంభం



**ఎమ్మిగనూరు, అక్టోబర్ 18(ఆంధ్రపత్రిక):** పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాల వద్ద నూతనంగా రిలయన్స్ స్మార్ట్ బజార్ ను వైసీపీ సీనియర్ నాయకులు, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై రుద్ర గౌడ్ ప్రారంభించారు. శుక్రవారం రిలయన్స్ స్మార్ట్ బజార్ ప్రారంభం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో శక్తి నర్సింహం నిర్వాహకులు వై గౌడప్ప గౌడ్, వైసిపి యూత్ నాయకులు కుమార్ గౌడ్ , గౌడ్ కుటుంబ సభ్యులు రిలయన్స్ మార్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోరిక తీర్చలేదని కోడలను హతమార్చిన మామ

- పరారీలో మామ - బాధిత మహిళ అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు



నందికొట్కూర్,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక) సభ్య సమాజం తలదించుకునే సంఘటన నందికొట్కూరు మండలంలో నాగుటూరు గ్రామంలో, చోటు చేసుకుంది, మామ, లైంగిక వేధింపులకు గురి చేయడంతో పాటు,కోడలు కోరిక తీర్చలేదని బండ రాయితో హతమార్చిన సంఘటన శుక్రవారం సాయంత్రం వెలుగులోకి వచ్చింది,వివరాలు ఇలా ఉన్నాయి, జూపాడు బంగ్లా మండలం మండ్లెం గ్రామానికి చెందిన గొల్ల పొనుగంటి రమణయ్య కూతురు శిరీషను 12 సంవత్సరాల క్రితం నాగుటూరు గ్రామా నికి చెందిన గొల్ల కురుమన కుమారుడు నరసింహులుకు ఇచ్చి వివాహం చేశారు, కట్నం కింద లక్షన్నర డబ్బు, ఐదు తులాల బంగారు, అందజేశామని బాధితురాలి అన్న అశోక్ తెలిపారు,బావ నరసింహులు తొలుత, అక్కను కొన్ని రోజులు బాగా చూసుకున్న గత కొన్ని సంవత్సరాల నుండి అక్కను శరీ రంపై సిగరెట్టుతో కాల్చుతూ శరీరంపై కాలుతూ పలుమార్లు మా దృష్టికి తీసుకు వచ్చింది, పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు పెట్టి, మంద లించిన పద్ధతి మార్చుకోకపోవడం, అక్కను చాలా బాధ పెట్టారు అని బాధిత మహిళ అన్న అశోక్ యాదవ్ ఫిర్యాదులో పేర్కొన్నాడు, అక్క చాలా సార్లు చనిపోతాను అని చెప్పిన కూడా పిల్లలు ఉన్నారని వారి కోసం అన్న బతుకు, పిల్లలు అనాధలు అవుతారని చెప్పుకుంటూ వచ్చామని తెలిపాడు, కానీ గత కొన్ని రోజుల నుండి మామ అయిన కురుమన్న, లైంగిక కోరిక తీర్చాలని తమను వేధిస్తున్నాడని, ఇంట్లో చెప్పినా కూడా ఎవరు పట్టించుకోవడం లేదు, అని తమ దృష్టికి కూడా తీసుకువచ్చిందని బాధ్యత మహిళా అన్న తెలిపాడు, నువ్వు,మీ ఇంట్లో చెప్పి,మా, పరువును తీశావు, ఏదో ఒక రోజు నిన్ను చంపేస్తానని కూడా చెప్పాడని బాధిత మహిళ అన్న అశోక్ యాదవ్ ఫిర్యాదులో పేర్కొన్నాడు.

# భాగ్యనగరంలో చిరుతపులి హల్‌చల్

**హైదరాబాద్,అక్టోబరు 18 (ఆంధ్రపత్రిక):** భాగ్యనగరంలో చిరుత పులి హల్ చల్ చేసింది. దాన్ని చూసి స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ సంఘటన హైదరాబాద్ లో కలకలం రేపింది. మియాపూర్ మెట్రో స్టేషన్ సమీపంలో శుక్రవారం రాత్రి చిరుత కదలికలు కనిపించాయి. ఈ మేరకు పలువురు యువకులు దానిని వీడియో తీశారు. అనంతరం మెట్రో అధికారులు, పోలీసులకు సమాచారం చేరవేశారు. అప్రమత్తమైన పోలీసులు మియాపూర్ పరిసర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. ఇంట్లో నుంచి ఎవరూ బయటకు రావద్దని సూచించారు. చిరుతను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఎవరికైనా అది కంటపడితే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. దాన్ని పట్టుకునేందుకు అటవీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. స్థానికుల సాయంతో చిరుతను బంధించేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే వీడియోలో ఒకే చిరుత కనిపిస్తోంది. పరిసర ప్రాంతాల్లో ఇంకా ఏమైనా చిరుతలు ఉన్నాయేమోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు.

# బస్సులో ప్రయాణించిన వైఎస్ షర్మిల..

(మొదటిపేజీ తరువాయి)

బస్‌స్టాండ్ నుంచి తెనాలికి ప్రయాణించారు. ఇందుకు సంబం ధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతు న్నాయి. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. తెలంగాణ, కర్ణాటకలో బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లే ఏపీలోనూ కల్పించాలని ఆమె అన్నారు. ఉచిత ప్రయాణ సౌకర్యం అవసరమా అని బస్సులోని మహిళలను షర్మిల అడిగి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కావాలని మహిళలు చెప్పారు. గత ఎన్నికలకు ముందు కూటమి నేతలు ఏపీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారని షర్మిల అన్నారు. ఇచ్చిన హామీని ఎందుకు నెరవేర్చడంలేదని నిలదీశారు. కాగా, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఏర్పడగానే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణ సదుపాయాలు కల్పించిన విషయం తెలిసిందే. బస్సులో ప్రయాణంపై షర్మిల ఎక్స్‌లో స్పందిస్తూ 'విజయవాడ బస్టాండ్ నుంచి తెనాలికి బస్సులో తోటి మహిళా ప్రయాణికులతో కలిసి ప్రయాణించడం జరిగింది. చంద్రబాబు అధికారంలో వచ్చి నాలుగు నెలలు అయింది. అయినా ఉచిత బస్సు ప్రయాణంపై ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఉచిత ప్రయాణం ఎప్పుడు అని అడుగుతున్నారు. తెలంగాణలో వారంలో అమలు చేశారు. కర్ణాటకలో కూడా అమలు చేస్తున్నారు. కానీ మీకు మాత్రం పథకం అమలు చేయడానికి ఇబ్బందులు ఏమిటి ? రాష్ట్రంలో ప్రతి రోజూ 20 లక్షల మంది మహిళలు ప్రయాణం చేస్తున్నారు. రోజు మహిళల ద్వారా రూ.7-10 కోట్లు అంటే నెలకు రూ.300 కోట్లు ఆదాయం వస్తుంది. ఉచిత ప్రయాణం కల్పిస్తే ఈ రూ.300 కోట్లు ఆర్టీసీకి ఇవ్వాల్సి వస్తుంది అని భయమా ?. మహిళల చేత ఓట్లు వేయించుకున్నారు. ఇప్పుడు మహిళల కోసం రూ.300 కోట్లు ఖర్చు చేయలేరా ? మీ సూపర్ సిక్స్ హామీల్లో 4 పతకాలు మహిళలవే. ఇందులో ఉచిత ప్రయాణం ఒక్కటే తక్కువ ఖర్చు. ఇలాంటి తక్కువ ఖర్చు పథకం కూడా మీకు అమలు చేయడానికి ధైర్యం రావడం లేదా..?ఇదే అమలు చేయనప్పుడు ఇక పెద్ద పథకాల సంగతి ఏంటి? 5 ఏళ్లు ఇలానే కాలయాపన చేస్తారా?ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు భద్రత ఉంటుంది. ఇది చాలా మంచి పథకం. చంద్రబాబుని డిమాండ్ చేస్తున్నాం. వెంటనే ఉచిత ప్రయాణం అమలు చేయండి. అలాగే ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వండి. మహిళలకు భరోసా కావాలి. మహిళలకు భద్రత విషయంలో ముందడుగు పడాలి. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించాలని ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు పంపిస్తున్నాం. రాబోయే రెండు మూడు రోజుల్లో పెద్ద ఎత్తన పోస్ట్ కార్డులు పంపిస్తాం. ఇది చూసైనా వెంటనే చంద్రబాబు మహిళలకు ఉచిత ప్రయా ణం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం' అని అన్నారు.

# సుప్రీం చారిత్రక నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు. ఇప్పటికే అంటే సరిగ్గా రెండేళ్ల క్రితం రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభమైంది. యూట్యూబ్ వేదికగా వాటిని ప్రసారం చేస్తున్నారు. ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ 'సేన లబ సేన' కేసుపై జరిగింది. మహారాష్ట్ర శివసేన పార్టీలో శిందే వర్గం తిరుగుబాటు, ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడం వంటి పరిణామాలపై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. అసలైన శివసేన తమదేనంటూ ఠాక్రే, శిందే వర్గాల మధ్య పోరు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది. కేసుల విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయడానికి అనుకూలంగా సుప్రీంకోర్టు 2018లోనే నిర్ణయం తీసుకున్నప్పటికీ.. ఆచరణలోకి రాలేదు. అయితే, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్.వి.రమణ పదవీ విరమణ రోజు.. ఆయన నేతృత్వంలోని ధర్మాసనం కార్యకలాపాలను దేశ ప్రజలంతా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. సుప్రీంకోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం అదే తొలిసారి. ఆ తర్వాత రాజ్యాంగ ధర్మాసనం విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయాలని రెండేళ్ల క్రితం నిర్ణయం తీసుకున్నారు. ఈ చారిత్రక నిర్ణయంతో పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 వంటి కీలక కేసులకు సంబంధించిన విచారణల వంటివాటిని దేశ ప్రజలంతా ప్రత్యక్షంగా వీక్షించారు.

# కవలల మృతితో కంట తడి పెట్టిన దొంతికుర్రు



కాట్రేనికోన అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక) : తల్లి గర్భం నుంచి నిమిషాల వ్యవధిలో ఈ భూమిపైకిదవచ్చారు. 32 ఏళ్ల తర్వాత నిమిషాల వ్యవధిలోనే ఈ భూమిని వదిలి మృత్యుఒడిలోకి చేరుకున్నారు. హైదరాబాదులో రసాయనాల ట్యాంకులో పడి దొంతికుర్రు కవలలు మృతి చెందిన ఘటనతో ఆ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం దొంతికుర్రు గ్రామ శివారు కోతులచెరువు గ్రామానికి చెందిన వస్కా సత్యనారాయణ, సీతమ్మలకు నలుగురు కుమారులు. ఇద్దరు కుమారుల తరువాత కవలలు జన్మించారు. ఉపాధి కోసం కవల సోదరులు రామ్, లక్ష్మణ్ (32) హైదరాబాదుకు వలస వెళ్లారు. గుండ్లపోచంపల్లిలో ఉంటూ కూలిపనులు చేసుకుని తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈనెల 16వ తేదీన జీడిమెట్ల పారిశ్రామికవాడలో మూతపడిన సాబూరి ఫార్మా ప్రైవేటు సంస్థలో ఫాబ్రికేషన్ పనులకు వెళ్లారు. ఒక షెడ్డుపైన రేకులను తొలగిస్తుండగా రామ్ అదుపుతప్పి రసాయనాల ట్యాంకులో పడిపోయాడు. రామ్ ఉక్కిరి బిక్కిరి అవుతుండగా అతడిని కాపాడేందుకు వెంటనే లక్ష్మణ్ ఆ ట్యాంకులోకి దిగిన వెంటనే లక్ష్మణ్ కూడా స్పృహ కోల్పోయాడు, వెంటనే రామ్, లక్ష్మణ్ లను ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే వారిద్దరూ మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. పుట్టుకలోను, మృత్యువులోను వీడని ఈ అన్నదమ్ముల అనుబంధం గ్రామస్తులకు మనోవేదన కలుగచేసింది. దొంతికుర్రు గ్రామంలో రామ్,లక్ష్మణ్ మృతితో విషాదం నెలకొంది. పదేళ్ల క్రితం ఉపాధి కోసం కలిసి వెళ్లిన సోదరులు కలిసే ఈ లోకాన్ని వీడటాన్ని కుటుంబ సభ్యులతోపాటు గ్రామస్తులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈరోజు వారి మృతదేహాలు హైదరాబాదు నుండి స్వస్థలం దొంతికుర్రు కోతుల చెరువుకు రావడంతో గ్రామస్థులు ఒక్కసారిగా ఉద్వేగానికి లోనయ్యారు. రామ్, లక్ష్మణ్ ల తండ్రి సత్యనారాయణ తెలుగుదేశం వీరాభిమాని కావడంతో తన కుమారుల మృతదేహాలపై తెలుగుదేశం జెండాను కప్పారు. వీరి కుటుంబ సభ్యులను స్థానిక శాసనసభ్యుడు దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు) పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని కలుగజేసారు. అనంతరం గ్రామస్థులు,తెలుగుదేశం నాయకులు ,కార్యకర్తలు అశ్రునయనాలతో వారికి అంత్యక్రియలు నిర్వహించారు.

## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థులకు

# ప్రభుత్వ కళాశాల కాంట్రాక్టు ఉద్యోగుల మద్దతు



కోరుకొండ, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక) : తెలుగుదేశం పార్టీ కూటమి తరుపున పోటీచేసే ఉపాధ్యాయ పట్టభద్రులు శాసనమండలి అభ్యర్ధులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు ఉద్యోగుల ఫెడరేషన్ సంపూర్ణ మద్దత్తు ప్రకటించిందని కాంట్రాక్టు ఉద్యోగి వి కనకరాజు ఒక ప్రకటనలు తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 2025 మార్చినెలలో జరగనున్న గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఉభయగోదావరిజిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ఉభయగోదావరిజిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మొత్తం4 శాసనమండలి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరుపున పోటీచేసిన కూటమి మద్దత్తు ప్రకటించిన అభ్యర్థులకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగుల ఫెడరేషన్ చైర్మన్ రౌతు గోపి పిలుపు నిచ్చారని ఏపీజిసిఈఎఫ్ జోన్ -2 కన్వినర్ డాక్టర్ వి కనకరాజు కనకరాజు తెలియజేశారు. కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, ప్రభుత్వానికి బాసటగా నిలవాలన్నారు. ఆంధ్రరాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు, కేజీబీవీ మోడల్ స్కూల్ ,సోషల్ వెల్ఫేర్ ,ట్రైబల్ వెల్ఫేర్, మహాత్మాజ్యోతిరావ్ పూలే రెసిడెన్సియల్ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, యూనివర్శిటీలు, మెడికల్ కాలేజీలు, ప్రభుత్వపాఠశాలలు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు తదితర ప్రభుత్వవిద్యా సంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, ఉపాధ్యాయులు అందరూ విధిగా ఓటు నమోదు చేసుకుని, తెలుగుదేశం కూటమి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కృషిచేయాలని కనకరాజు తెలియజేశారు. వివిధ ప్రభుత్వ జూనియర్ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్లు అందరు పసుపు రిబ్బన్లు దుస్తులకు ధరించి విధులకు హాజరై భోజనం విరామసమయంలో కళాశాలలోని ఉపాధ్యా యులందరూ మానవహారం నిర్వహించి తెలుగుదేశం కూటమి అభ్యర్ధులకు ప్రభుత్వానికి తమ సంఘీభావాన్ని తెలియజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా కనకరాజు మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 114 వివిధ ప్రభుత్వశాఖలలో కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కొరకు చేసిన చట్టం ( యాక్ట్ 30/2023) తక్షణమే అమలు పరిచి అందులో ఉన్న లోపాలను సవరించి ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ విభాగాలలో పని చేస్తున్న వేలాదిమంది కాంట్రాక్టుఉద్యోగులు సంఘీభావం తెలియజేస్తున్నట్లు వివరించారు.

# మద్యం దుకాణాలు మా ఇళ్ల దగ్గరలో వద్దు



వి.ఆర్.పురం, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక) : వి.ఆర్.పురం. మండలంలోని వి.ఆర్ పురం. రేఖపల్లి గ్రామాలలో మద్యం దుకాణాలు మా ఇళ్ల దగ్గర లో వద్దని గ్రామస్తులు అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్నారు. ఇంతటి సామాజిక స్పృహ ప్రజలకు కలగడానికి కారణాలు ఏమిటి..? ఇంత చైతన్యం ఎలా వచ్చింది..? మద్యం దుకాణాలలో మందు కొన్న మందుబాబులు కొందరు అక్కడే చుట్టూ పక్కల కూర్చొని తాగి సీసాలు అక్కడే పడేసి... మరి కొందరు ఉత్సాహంతులైన యువకులు మందేసి బాటిల్ కూడా అక్కడే పగలగొడతారు చుట్టుపక్కల ఉన్న స్త్రీలు ఆడపిల్లలు అక్కడ నడవాలంటే భయపడుతున్నారు సదరు కొందరు మందుబాబులు తాగేసి గోడలు తడికలు కూడా పాడు చేసే వాళ్ళు ఉన్నారు. ఆ దారిలో రాత్రి పదింటి వరకు నడవాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. కనబడని కారణాలు కూడా కొన్ని ఉన్నాయి అందుకని చుట్టుపక్కల ఈ మద్యం దుకాణాలను వ్యతిరేకిస్తున్నారు. ఇది కొంతవరకు నిజమైన.. ఇన్నాళ్లు ఊళ్ళో వున్నా ప్రభుత్వ మందు షాప్ లను ఇక్కడ ప్రజలు ఎందుకు వ్యతిరేకించ లేదని కొందరు మద్యంప్రియులు ప్రశ్నిస్తున్నారు. మన ఊళ్ళో మద్యం దుకాణం వద్దు అనుకునేవాళ్లు ఊళ్ళో సందు సందులో వున్నా బెల్టు షాప్ లను వీరు ఎందుకు వ్యతిరేకించడం లేదు.. మద్యం షాప్ లు వద్దు అనుకునే గ్రామస్తులు మా ఊళ్ళో మద్యం తాగాము.. మాకు మద్యం షాప్ లు వద్దు అని గ్రామ పంచాయతీ లో తీర్మానం చేసి జిల్లా కలెక్టర్ కు పంపితే ఆయన తగిన చర్యలు తీసుకొనే వారు...మద్యం..సారా మాకు వద్దు అనే వారు ఉంటే గ్రామాల్లో కూటీర పరిశ్రమక్రింద విరాజిల్లు తున్న బెల్ట్ షాప్ లు సారా కాచే వారు ఇంత మంది వుండే వారా..? ప్రజలు గమనించాలి . నిజం గా మనకి ఇబ్బందిగా వున్నప్పుడు పోరాటం చేయాలి.. అలా పోరాడాలి అంటే ఊళ్ళో వుండే బెల్ట్ షాప్ లు సారా బట్టీలు కూడా కట్టడిచేయాలి.. అవి మన బంధువులు స్నేహితులని ఉపేక్షించకూడదు... మనకు ఈ ప్రభుత్వం ఉచిత పథకాలు ఇచ్చిన ఆ సొమ్ము లో సింహం భాగం మందు బాబులు కొనే మద్యం దే... అది అందరు గమనించాలి.. మందు లేనిదే పండగ లేదు.. చావు దగ్గర కూడా ఇదే ప్రధానం.. ఊరి చివరకు సాయంత్రం వెళితే ఎంతమంది మందు తాగుతూ కనబడతారు.

### మా ఊళ్లో మద్యం షాపును వేరే చోటకు మార్చండి : సర్పంచ్ సోడి నరసమ్మ



విఆర్ పురం, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక) : మా గ్రామ పంచాయితీలో వచ్చిన మద్యం షాపు వేరే చోట పెట్టమని మేము చెప్పలేదని జన ఆవాసాలకు దూరంగా ఈ పంచాయితీలోనే ఉంచమని తీర్మానం చేయడం జరిగిందని వడ్డిగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్ సోడి నరసమ్మ అన్నారు. శుక్రవారం ఆమెఒక పత్రిక ప్రకట న విడుదల చేశారు. మాకు కేటాయించిన మద్యం షాపు వడ్డీగూడెం పంచాయితీ పరిధిలోని పెట్టాలని వేరే పంచాయితీలో పెట్టే ఆలోచన విరమించుకోవాలని సర్పంచ్ సోడి నరసమ్మ కోరారు. పెట్టే షాపు కూడ జనాలకు ప్రజలకు విద్యార్థులకు ఇబ్బందులు కలుగ కుండా యేర్పాటు చేయాలని తెలిపారు.

# జగ్గంపేటలో అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జన్మదిన వేడుకలు

**ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి నాయకులు హాజరు**

**పోటెత్తిన ఎన్డీఏ నాయకులు పార్టీ శ్రేణులు**



గోకవరం / జగ్గంపేట అక్టోబర్ 18 (ఆంధ్ర పత్రిక) : జగ్గంపేట శాసనసభ్యులు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ జన్మదిన వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆయన సతీమణి జ్యోతుల మణి, తనయుడు జ్యోతుల నవీన్ కుమార్ దంపతులు, మనవడు అనీష్ నెహ్రూ సమక్షంలో కేక్ కట్ చేసారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నలుమూలల నుండి వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, ఎన్డీఏ పార్టీ నాయకులతో, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలతో జగ్గంపేటలోని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ క్యాంపు కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలు సభాప్రాంగణం కిక్కిరిసిపోయింది. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, రాజమండ్రి మాజీ ఎంపీ గిరజాల వెంకటస్వామి నాయుడు, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ (బాబు), మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, మాజీ శాసనమండలి నేత రెడ్డి సుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్సీ చైతన్య రాజు, టిడిపి సీనియర్ నాయకులు గన్ని కృష్ణ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, పలువురు అధికారులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరై జ్యోతులు నెహ్రూకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే నెహ్రూకు భారీ గజమాలతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగానే ఎమ్మెల్యే బొకేలు పూలదండలు వద్దని చెప్పడంతో పెన్నులు, పుస్తకాలు మొక్కలు తీసుకుని ఎమ్మెల్యేకు పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చిన వారందరికీ విందు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులతో పాటు వేలాదిమంది కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ప్రజల వద్దకు రైతు ప్రభుత్వం

**❖ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ❖ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ**

కోరుకొండ, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు రెవెన్యు మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆదేశాలతో శుక్రవారం రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు ప్రారంభంఅయ్యాయి. రాజానగరం నియోజకవర్గంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ప్రత్యేక పర్యవేక్షణలో సీతానగరం మండలం కూనవరం గ్రామంలో ఏర్పాటు చేసిన భూసమస్యల పరిష్కారం వేదిక (గ్రామసభ)లో ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని రైతులకు, ప్రజలకు ఇది సువర్ణావకాశం అని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మీ భూసమస్యలను, గత ప్రభుత్వం హయాంలో జరిగిన అవకతవకలు, 22ఏ అక్రమాలు, రికార్డులు తారుమారు, అడంగల్ లోపాలు, ఏ వన్ రిజిస్టర్ లోపాలు, ఈనం అండ్ జిరాయితీ భూములు అవకతవకలు, ఆన్లైన్ టాంపరింగ్, సరిహద్దు వివాదాలు లేక ఏ ఇతర భూసమస్యలైనా ఈరెవెన్యూ సదస్సుల ద్వారా ప్రతి గ్రామానికి తహశీల్దార్ తో పాటు రెవెన్యు అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తారని ఈ సందర్భంగా తెలియజేసారు. అదేవిధంగా కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ గ్రామంలో ఈ సర్వేకు సంబంధించి 12 దరఖాస్తులు వచ్చినట్లు డిప్యూటీ తహసిల్దార్ అంబటి రజిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ సుస్వాగతం ప్రజాప్రతినిధులు, రైతులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లతో వినియోగదారులకు అన్యాయం...?

**సిపిఎం జిల్లా నాయకులు పూనం సత్యనారాయణ**



ఆర్ పురం' అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక) :స్మార్ట్ మీటర్లతో వినియోగదారుల ఉసురు తీయకండి సిపిఎం జిల్లా నాయకులు పూనం. సత్యనారాయణ. కూనవరం మండలం లోని సిపిఎం కార్యాలయం నుండి బైక్ ర్యాలీ గా వెళ్లి భీమవరం సబ్ స్టేషన్ వద్ద సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో గంటపాటు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. విద్యుత్ జేఈ రాజ కపూర్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం అంద జేయటం జరిగింది జిల్లా కమిటీ సభ్యులు పూనం. సత్యనారాయణ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకోవాలని వరదలకు రైతులు పంట నష్టపోయి ఉన్నారని ప్రజలు ఆర్థికంగా నష్టపోయారని రైతులు ప్రజలపై పెద్ద ఎత్తున భారం పడుతుందని కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబం పై భారాలను మోపటంపై ఎంతవరకు సబబు అని అన్నారు.ఆదాని,అంబానికి, కాటబెట్టడాని కే ఈ స్మార్ట్ మీటర్ల విధానాన్ని ఈ కూటమి ప్రభుత్వ తీసుకొచ్చారని తక్షణమే ఈ స్మార్ట్ మీటర్ల ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో రైతులను ప్రజలను కూడగట్టి పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు విద్యుత్ జై ఈ మాట్లాడుతూ మీ సమస్యలను పై అధికారులు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఎంపీపీ కారం లక్ష్మి, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, సిపిఎం నాయకులు పంకు. సత్తిబాబు, సోడి మల్లయ్య, కారం. సుందరయ్య, పోడియం. శ్రీరామ్మూర్తి, కె. సత్యనారాయణ, కె. కాంతారావు, జి. లక్ష్మణరావు, సిహెచ్ సుబ్బారావు, ప్రకాష్ రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూనవరం పంచాయతీలో ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం



కూనవరం, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ పనుల తో ఇదివరకప్పుడు లేని విధంగా పంచాయితీలకు కొత్త వైభవం తీసుకొస్తూ ఆంధ్రప్రదేశ్ పంచాయితీ వ్యవస్థ అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ తరుణంలో పల్లెపండుగ వారోత్సవాలు ప్రతి పంచాయితీలో నిర్వహస్తూ ఉపాధి హామీ నిధులతో ప్రతి ఒక్కరూ వంద రోజుల పనిని సమర్థవంతంగా వినియోగించుకొని తద్వారా గ్రామాల అభివృద్ధికి దోహదం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పిన విధంగా పల్లెటూర్లు దేశానికి పట్టుకొమ్మలు వాటిని అభివృద్ధి చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో కూనవరం సర్పంచ్ మల్లంపల్లి హేమంత్, వైస్ ఎంపీపీ బండారు సాంబ శివరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు గడ్డిపాటి ప్రసాద్, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బుడుగుల బద్రి, ఎస్కే షరీఫ్, బిజెపి నాయకులు నోముల సత్యనారాయణ, ఏపీఓ శ్రీకాంత్ శ్రీరామ్ పవన్ అశోక్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యము : ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ





అయినవిలి, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక) : గ్రామాల్లో రోడ్లు ఇతర మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా అయినవిల్లి మండలంలోని నల్లచెరువు, నేదునూరు, ఎన్.పెదపాలెం, వెలువలపల్లి, చింతన లంక, మడుపల్లి, అయినవిల్లి, అయినవిల్లిలంక ,వీరవల్లిపాలెం గ్రామాలలో సుమారు 1కోటి 46లక్షలతో చేపట్టబోయే రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనా కాలంలో రహదారి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింద ని అన్నారు. అనేక గ్రామాల్లో కనీస రోడ్డు మార్గం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు .ఈ పనులన్నీ స్వల్ప కాలంలో పూర్తిచేసి ప్రజలకు అనతి కాలంలోనే అందుబాటులోకి తెస్తామని వివరించారు . ఎన్డీఏ ప్రభుత్వం మంచి ప్రభుత్వమని భవిష్యత్తులో గ్రామాల సమగ్ర స్వరూపాన్ని మార్చేలా అనేక పథకాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ రూపకల్పన చేసినట్టు ఆయన తెలిపారు. భారతదేశము, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రధాన ఉండుటకు గ్రామాలలో అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాముఖ్యత ఇచ్చినదని కేంద్రం నుండి స్థానిక సంస్థలకు రావలసిన నిధులను నేరుగా ఆయా పంచాయతీలకే జమ చేసేలా ఏర్పాటులను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసినారని, దీనికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సంపూర్ణ సహకారం అందించడం జరిగిందని తెలిపినారు .ప్రతి గ్రామంలోని స్థానిక నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసి స్థానిక సమస్యలను ఆయన స్వయంగా వెళ్లి పరిశీలించారు. వీరవల్లి పాలెం గ్రామంలో ప్రజల నుండి అత్యధికంగా వచ్చిన విన్నపము మంచినీరు సమస్యను తప్పనిసరిగా తీర్చడం జరుగుతుందని , ప్రతి ఒక్కరికి కూడా జల దీవెన మిషన్ పథకంలో ఇంటింటికి మంచినీరు టాప్లు వేయించుటకు అధికారుల దృష్టిలో పెట్టి వెంటనే చేయించుట జరుగుతుందని , గ్రామంలో గల స్థానిక నాయకులను సమన్వయం చేసి గ్రామ సమస్యలను తీర్చడం జరుగుతుందని గ్రామస్తులకు తెలిపినారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్, జనసేన పార్టీ అధ్యక్షులు పోలిశెట్టి రాజేష్ , ప్రధాన కార్యదర్శి కుడిపూడి దుర్గారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల సుబ్బారావు, మాజీ ఎంపీపీ సలాది పుల్లయ్య నాయుడు, కల్లేపల్లి సుబ్బరాజు, బడుగు భాస్కర్ జోగేష్ నేదునూరి వీర్రాజు, గుమ్మడి వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు రాష్ట్ర సర్పంచుల సమైక్య కార్యదర్శి సలాది బుచ్చిరాజు, మద్దా చంటిబాబు అడపా నాగభూషణం,మేడిద దుర్గాప్రసాద్, పడాలగిరి, మట్టపర్తి రాజేశ్వరరావు , జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సంసాని కుమార్, గుర్రాల రాంబాబు , సయ్యపురాజు సత్తిబాబు రాజు , అంబాజీపేట మాజీ ఎంపీపీ దాసరి వీర వెంకట సత్యనారాయణ , నిమ్మకాయల సత్యనారాయణ , వీరవల్లి పాలెం దేవస్థానం చైర్మన్ ముద్రగడ పెదబాబులు , వైస్ ఎంపీపీ అడపా వెంకట నాగభూషణం , కోరపు ఈశ్వర్, వారా జయ సావిత్రి లక్ష్మీనరసింహా రామ్, బొంతు శ్రీనివాసరావు , గుమ్మడి ప్రసాద్, కల్లేపల్లి సుబ్బరాజు , వాకపల్లి శ్రీనివాసరావు, కాకర శ్రీనివాసరావు, చింతలపూడి వెంకటరత్నం , విల్ల నవీన్, సలాది బాబురావు, మేడిశెట్టి భగవాన్, బొబ్బిలి అయ్యప్ప, ఇందుగల వెంకటరామయ్య, మేడిశెట్టి అంజిబాబు , పురం శెట్టి అరుణ్ కుమార్ , దామిశెట్టి రామకృష్ణ, అడపా కోదండరాం, అడపా కళ్యాణ్, మేడిశెట్టి సత్తిబాబు, పంచాయతీ విస్తరణాధికారి శ్రీవాణి, ఎంజిఎన్ఆర్డీఎస్ ఇంజనీరింగ్ మరియు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది, ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు, అధికారులు, గ్రామ పెద్దలు డ్వాక్రా మహిళలు మరియు సిబ్బంది మెడికల్ సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డిజిటల్ మార్కెటింగ్ విధానాల ద్వారా అధిక ప్రయోజనాలు పొందాలి

**కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



విశాఖపట్నం, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక) : జిల్లాలోని పారిశ్రామిక వేత్తలు, ఇతర ఉత్పత్తి దారులు డిజిటల్ మార్కెటింగ్ విధానాలను అనుసరించాలని, మరిన్ని ప్రయోజనాలు పొందాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ప్లాట్ ఫాంలో అందరూ చేరాలని చెప్పారు. ఈ కామర్స్ విధానాలకు పెద్దపీట వేస్తూ విక్రయదారులకు, కొనుగోలు దారులకు ఇది మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న యాప్ లు ద్వారా ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతున్నాయని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు.జిల్లా పరిశ్రమలు, ఉత్పత్తుల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగ్ హాలులో జరిగింది. గత సమావేశంలో చర్చించిన అంశాలు తీసుకున్న చర్యలపై ముందుగా కలెక్టర్ సమీక్షించారు.

అనంతరం మాట్లాడుతూ, పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వచ్చే వారికి అన్ని విధాలుగా సహకరించాలని అధికారులను ఆదేశించారు. పి.ఎం. విశ్వకర్మ పథకానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్ఫలితాలు సాధించాలని సూచించారు. భూ కేటాయింపులు, సేకరణకు సంబంధించిన సాంకేతిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. స్టాండ్ అప్ ఇండియాలో భాగంగా స్కిల్ ట్రైనింగ్ అందించాలని సూచించారు. ఆటో నగర్ పారిశ్రామిక వాడలో ప్రస్తుత అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. సమావేశంలో భాగంగా పారిశ్రామిక వేత్తలు కొన్ని అంశాలపై మాట్లాడారు. కామన్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటుకు ఆటో నగర్ ప్రాంతంలో స్థలం కావాలని పారిశ్రామిక వేత్త ఒకరు అడగ్గా పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో విశాఖపట్నం ఆర్డీవో పి. శ్రీలేఖ, జిల్లా పరిశ్రమల శాఖ జి.ఎం. వి. ఆదిశేషు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, పలువురు పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# అస్సాగో ఇథనాల్ పరిశ్రమ వద్ద 22 నుండి సామూహిక దీక్షలు

**సమస్య పరిష్కారం కోసం రాజకీయాలకతీతంగా ఆహ్వానం**

**జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మరోతి శివగణేష్**



గోకవరం, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక) : అస్సాగో ఈథైల్ ఆల్కహాల్ జల వాయు శబ్ద కాలుష్య కారక పరిశ్రమకు వ్యతిరేకంగా గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డి గ్రామంలో సామూహిక ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించేందుకు ఆసక్తి కలిగిన వారందరూ పాల్గొనవలసిందిగా కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ తెలియజేశారు. ఈప్రాంత గ్రామాల ప్రజల సమస్య పరిష్కారమే లక్ష్యంగా, అస్సాగో ఇథనాల్ పరిశ్రమ వల్ల తలెత్తుతున్న సమస్యలు దృష్టిలో పెట్టుకుని, అన్ని రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక బాధ్యత కలిగిన యువకులందరికి జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బహిరంగ ఆహ్వానం కలుగుతున్నట్లు తెలియజేశారు. గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డి గ్రామంలో ఏవిధమైన ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా, గ్రామాలను ఆనుకొని, జనావాసాల మధ్యలో జల వాయు శబ్ద కాలుష్య కారక అసాగో ఈథైల్ ఆల్కహాల్ పరిశ్రమ నిర్మాణం వల్ల గుమ్మళ్లదొడ్డి, అచ్చుతాపురం, బాబాజీపేట, వెదురుపాక గ్రామాలలో ప్రజలు వాయు శబ్ద కాలుష్యాలతో దౌర్భాగ్యాన్ని అనుభవిస్తున్నారని, గర్భిణీలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని తెలియజేశారు. సమస్యకు సంభందించి పరిష్కార నిమిత్తం మొదట స్థానిక శాసనసభ్యులు పరిశ్రమ వారికి 20 రోజులు గడువు విధించారని వెల్లడించారు. గడువు ముగిసినప్పటికీ, పరిశ్రమ వాయు శబ్ద కాలుష్యాలు అరికట్ట లేక పోయారన్నారు. తదనంతరం శాసనసభ్యులు వారి తనయుడు వచ్చి, పరిశ్రమ సమస్య పరిష్కరించే దానికి మరో నాలుగు రోజులు గడువు సోమవారం వరకు విధించారని తెలియజేశారు. 21వ తేదీ సాయంత్రానికి సమస్య పరిష్కారం కాకపోతే, పరిశ్రమను మూయించేదానికి ప్రయత్నం జరగకపోతే 22 ఉదయం 5:00 గంటల నుండి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక బాధ్యత కలిగిన యువకులతో కలిసి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి సామూహిక ఆమరణ నిరహార దీక్ష గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో ప్రారంభిస్తామన్నారు. అన్ని పార్టీల ప్రతినిధులు, ఆయా ప్రభావిత బాధిత గ్రామాల ప్రజలు దీక్ష చేయడానికి లేదా సహకరించడానికి సిద్ధంగా ఉంటారని మరోతి శివగణేష్ ఆకాంక్షించారు.



## డాక్టర్ లక్ష్మీనారాయణ మృతికి రెడ్యం సోదరులు సంతాపం

◆వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పిన రెడ్యం సోదరులు

**ఖాజీపేట,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రమైన ఖాజీపేటకు చెందిన ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు డాక్టర్ మారం రెడ్డి పల్లె లక్ష్మీనారాయణ (60) సంవత్సరాలుగా స్థానికంగా ఉంటూ పేదల డాక్టర్‌గా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారని వైసీపీ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం.వెంకటసుబ్బారెడ్డి కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డిలు కొనియాడారు శుక్రవారం సాయంత్రం డాక్టర్ లక్ష్మీనారాయణ స్వగృహం ఖాజీపేటలో వారి మృతదేహంపై రెడ్యం సోదరులు పూలమాలవేసి ఘన నివాళులర్పించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి కుమారులు ప్రభుత్వ ఆసుపత్రిలోహెల్త్ అసిస్టెంట్ విజయభాస్కర్ బ్రహ్మంగారిమఠంలో ఆర్ఎంపి వైద్యుడిగా పనిచేస్తున్న ఉదయ్ కుమారులను రెడ్యం సోదరులు పరామర్శించి జరిగిన విషయాలను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు ఈ సందర్భంగా రెడ్యం సోదరులు మాట్లాడుతూ.. డాక్టర్ లక్ష్మీనారాయణ ఇరవై సంవత్సరాల వయసులో పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సీతారాంపురం మండలం మారం రెడ్డి పల్లె నుండి ఖాజీపేటకు వచ్చి 60 సంవత్సరాలుగా వైద్య వృత్తిలో రాణించారన్నారు. మా తండ్రి కీర్తిశేషులు రెడ్యం సుబ్బారెడ్డి కాలం నుండి మా కుటుంబంతో సన్నిహితంగా ఉండేవారని అటువంటి వ్యక్తి మరణించడం తాము జీర్ణించుకోలేక పోతున్నామని వారు ఆవేదన చెందారు. వారి కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ధైర్యం స్థైర్యము మనో నిబ్బరం ఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్యం సోదరులు పేర్కొన్నారు

## గ్రామాభివృద్ధికి అధిక ప్రాధాన్యత



**కల్లూరు, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేస్తున్నదని టిడిపి నాయకులు ప్రకాష్ బాబు, రమేష్ నాయుడు అన్నారు. పులిచెర్ల మండలం పాళెం పంచాయతీ తుడుంవారి పల్లెలో పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉపాధి నిధులతో మంజూరైన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఉపాధి ఏపీవో షౌకత్ అలీ మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ఉపాధి నిధులు మంజూరు చేస్తున్నారని తద్వారా గ్రామాల సమగ్ర అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సురేష్, టిఏ సుభాషిని, ఎఫ్ఏ శారద గ్రామస్తులు పాల్గొన్నారు.

# సూర్యనారాయణరెడ్డి త్యాగాన్ని అధిష్టానం గుర్తిస్తుందా!



- 1992 నుండి టిడిపి బలోపేతానికి కృషి
- ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న నేతగా గుర్తింపు
- రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్ట్ వరించేనా..!

**బద్వేలు,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** కడప జిల్లాలో బద్వేలు నియోజకవర్గం వైఎస్ఆర్ కుటుంబానికి కంచుకోటగా భావిస్తుంటారు.దశాబ్దాల కాలం నుండి బద్వేలు నియోజకవర్గంలో వైఎస్ కుటుంబానికి విడదీయరాని బంధం ఏర్పడింది. బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి తనయుడు యువ నాయకుడు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు నడుచుకుంటూ పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేస్తూ 1992 నుండి దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి హయాం నుండి వారి అడుగుజాడల్లో నడుచుకుంటూ పార్టీ కోసం పని చేసేవారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం భారీ విజయంతో అధికారంలోకి రావడంతో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మరింత జోష్‌తో ముందుకు వెళుతుంది. తమ నేత బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంచూరు. సూర్యనారాయణ రెడ్డికి నామినేట్ పోస్ట్ తప్పకుండా వస్తుందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆశలు పెట్టుకున్నారు.ఒకానొక సందర్భంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ పదవి వస్తుందని సోషల్ మీడియా వేదికగా పలు కథనాలు సైతం వచ్చాయి. కానీ ఇటీవల తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు కొన్ని నామినేట్ పోస్టులు భర్తీ చేశారు. కానీ కొన్ని జాబితాలు విడుదలయ్యాయి. ఆ జాబితాలో సూర్యనారాయణ రెడ్డి పేరు లేకపోవడంతో ఆయన అనుచర వర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. 1992 నుండి 2024 వరకు తెలుగుదేశం పార్టీ జెండాను మోసిన నాయకుడు మంచూరు. సూర్యనారాయణ రెడ్డి అని అలాంటి నాయకునికి పార్టీ గుర్తించి సూర్యనారాయణ రెడ్డి కి చంద్రబాబు నాయుడు నామినేట్ పోస్ట్ ఇవ్వాలని బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు కోరుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బద్వేలు నియోజకవర్గంకు తెలుగుదేశం పార్టీ టికెట్ అధిష్టానం ఇచ్చి ఉంటే బద్వేలు లో తెలుగుదేశం పార్టీవిజయం సాధించే వారమని తెలుగుదేశం పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. బద్వేలు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ కోసం కృషిచేసిన తమ నాయకుడు సూర్యనారాయణ రెడ్డికి తెలుగుదేశం పార్టీ అధిష్టానం గుర్తించి నామినేట్ పోస్ట్ ఇవ్వాలని జోరుగా సోషల్ మీడియా వేదికగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ విజ్ఞప్తులను తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పరిగణలోకి తీసుకొని సూర్యనారాయణ రెడ్డికి అధిష్టానం నామినేట్ పోస్ట్ ఇస్తుందా లేక స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కానీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కానీ ఇస్తుందా లేక హ్యాండ్ ఇస్తుందా అని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతుంది.



## శ్రీ శివ సూర్య హైస్కూల్‌కు కూల్ ఫ్రిడ్జ్‌ను వితరణ చేసిన పూర్వపు విద్యార్థులు

**ఖాజీపేట,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** శ్రీ శివ సూర్య హైస్కూల్‌కు గురువారం రోజున 2000 సంవత్సరంలో చదువుకున్న పూర్వపు విద్యార్థులు బబుల్ ట్యాప్ వాటర్ ఫ్రిడ్జ్ (కూల్ ఫ్రిడ్జ్) ను వితరణ చేసినట్టు మైదుకూరు పట్టణంలోని సాయినాథపురంలో గల శ్రీ శివ సూర్య హై స్కూల్ పూర్వపు కరెస్పాండెంట్ మరియు ప్రభుత్వ గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు లింగాల. సూర్యనారాయణ రెడ్డి మరియు ప్రస్తుత కరెస్పాండెంట్ యస్.పోతు లూరయ్య యస్.భాస్కర్‌లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యల్లంకి వారి పల్లెలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**కల్లూరు అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** పులిచెర్ల మండలం యల్లంకీ వారి పల్లి, 106 రామిరెడ్డిగారిపల్లిలో శుక్రవారం మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసులుఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా వివిధ పంటలలో కలుపు యాజమాన్యం గురించి వివరించారు. కలుపుల వల్ల రైతులు ఒక ఎకరా పొలంలో 20 శాతం దిగుబడిని కోల్పోతున్నారని కలుపును తగ్గించుకోవాలంటే లోతు దుక్కులు చేసుకోవాలని అలాగే కలుపు మందులు సకాలంలో సరైన మోతాదులో, సరైన పంట దశలో వాడాలని అన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న బిందు సేద్యం పరికరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం క్షేత్రస్థాయిలో వేరుశనగ, వరి సాగులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో రైతు సేవ కేంద్రం సహాయకులు విజయ, అఖిల, ఏఎంసి సిబ్బంది గణేష్, ప్రకృతి వ్యవసాయసిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# చినుకు పడితే చిత్తడే..

◆ గుంతలమయమైన మార్కెట్ రోడ్డు..



**వి.కోట, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** మేజర్ గ్రామ పంచాయతీ వికోటకు తలమానీకమైన వ్యవసాయ మార్కెట్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు అధ్వాన్న పరిస్థితిలో ఉంది. మూడు రాష్ట్రాల కూడలి కావున నిత్యం వాహనాల రద్దీ సర్వ సాధారణం.అందులోనూ మండల ఆర్థిక వ్యవస్థకు ఆయువుపట్టైన మార్కెట్ యార్డు బయట ఇబ్బందికరమైన రోడ్డు ఉండటంతో రైతులు, ద్విచక్రవాహనదారులు ఎల్లప్పుడూ నానా తంటాలు పడుతున్నారు.స్థానిక దుకాణదారుల పరిస్థితి వర్ణనాతీతం.రోజు వాహనాల రాకపోకలతో వచ్చే దుమ్మూ, ధూళితో సతమతమవుతున్నారు. వర్షం పడితే ఇక అంతే సంగతులు. ఎక్కడ నుయ్యో.. ఎక్కడ గొయ్యో.. తెలిస్తే సరేంలేదంటే ద్విచక్రవాహనాల పైనుంచి వ్యవసాయ ఉత్పత్తులతో సహా రైతులు ఎన్నిసార్లు ప్రమాదాలకు గురవుతున్నారు. గతంలో జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు చొరవతో ఒకసారి మరమ్మత్తులు చేపట్టినా మూన్నాళ్ల ముచ్చటలాగే మళ్లీ గతుకులమయమైంది. ఇకనైనా ఈ మార్కెట్ ముందు గల రోడ్డును సంబందిత అధికారులు వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.

## ఇల్లు కూలడంతో తృటిలో తప్పిన ప్రమాదం

◆ సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మార్వో జితేంద్ర



**బేస్తవారిపేట. అక్టోబర్ 18. (ఆంధ్రపత్రిక):** బేస్తవారిపేట గ్రామపంచాయతీ లోని సోమవారపేట గ్రామంలో దాదాపు 20 సంవత్సరాల క్రితం కట్టించిన కొంపల వెంకటరత్నం 60 అణువృద్ధురాలి నివాసం ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాల కారణంగా బుధవారం రాత్రి సమయంలో గోడలు పడిపోవడంతో కారె పోతుల రంగారావు అను పక్క ఇంటి వాళ్ళ ప్రహరీ గోడ మరియు స్నానపు గదితో సహా కూలిపోవడం జరిగింది. ప్రాణాపాయం జరగలేదు గ్రామస్తుల సమాచారంతో విషయం తెలుసుకున్న బేస్తవారిపేట తహసిల్దార్ జితేంద్ర వీఆర్వో శేఖర్ రెడ్డి వీఆర్ఏలు మరియు విద్యుత్ శాఖ ఉద్యోగులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కుటుంబీలను పరామర్శించి వారికి జరిగిన నష్టపరిహారాన్ని ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందేలాగా చేస్తామని భరోసా ఇచ్చారు దీనికిగాను 1,20,000 నష్టం వాటిల్లినట్టు తెలుపగా నష్టపరిహారం అందే అలాగా చూస్తామని తెలిపారు. ఎమ్మార్వో జితేంద్ర మాట్లాడుతూ ఈ వర్షాకాల సమయంలో తడిసిన కరెంటు స్తంభాలు మట్టి మిద్దెలు ఇనుప తీగల మీద బట్టలు ఆరేసే వాళ్లు ఇళ్లలోనే కరెంటు బోర్డులు నీళ్లు వేడి చేసుకునే హీటర్లు తదితర విద్యుత్ సరఫరాల దగ్గర అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలియజేశారు. సంఘ టన విషయాన్ని తెలుసుకొని వెంటనే తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని అధికారిగా తన యొక్క బాధ్యతను నిర్వర్తించిన బేస్తవారి పేట మండల తాసిల్దారు జితేంద్ర కుమార్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## మోయలేని భారాన్ని ప్రజలపై మోపిన ప్రభుత్వాలు




**ఎమ్మిగనూరు. అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** మరోసారి ట్రూ అప్ చార్జీల పేరుతో అదనపు విద్యుత్ ఛార్జీల పేరుతో మోయలేని భారాన్ని ఇప్పటికే ప్రజలపై మోపిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని సిపిఎం నాయకులు గోవిందు. రాముడు. సురేష్‌లు విమర్శించారు. శుక్రవారం విద్యుత్ సబ్ స్టేషన్ నందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గిన మన దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకు పెంచడానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు.మరల ట్రూ అప్ చార్జీల పేరుతో 2023 సంవత్సరానికిరూ. 8 వేల కోట్లు, 2024 సంవత్సరానికి రూ.11 వేల కోట్లు భారాన్ని ప్రజల పైన మోపడానికి ప్రభుత్వం సిద్ధమైందని తెలుస్తోందని ఆరోపించారు. గతంలో 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు విధానాల అమలులో భాగంగా విద్యుత్ ఛార్జీలు పెంచితే, అప్పుడు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ నిర్వహించాయని తెలియజేశారు. ఆ పోరాటంలో ముగ్గురు కార్యకర్తలు పోలీస్ కాల్పుల్లో అమరులయ్యారని గుర్తు చేశారు. ఆ తర్వాత పది సంవత్సరాల పాటు చంద్రబాబు నాయుడుకి అధికారం ఇవ్వకుండా ప్రజల నిరాకరించిన విషయాన్ని, నేడు ఉమ్మడి ఎన్డీఏ ప్రభుత్వం టిడిపి గుర్తించుకోవాలన్నారు.మరల విద్యుత్ చార్జీలు పెంచితే ప్రజలు ఉవ్వెత్తున ఉద్యమాలు నిర్వహిస్తారని ప్రభుత్వాల్ని హెచ్చరించారు. చేతివృత్తిదారులకు చేనేత, రజక, నాయి బ్రాహ్మణ వంటి వృత్తిదారులకు 200 యూనిట్ల ఉచిత కరెంటును అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమేష్, డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు రవి, చేనేత కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి కాళ్ళప్ప, సిపిఎం కార్యకర్తలు నామాల రాముడు, పరమేష్, మాబు హుస్సేన్, బజారి పాల్గొన్నారు.

## ఆశావర్కర్లపై బెదిరింపులు ఆపాలి



**ఎమ్మిగనూరు. అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** అర్బన్ హెల్త్ సెంటర్‌లో మహిళల ఆరోగ్య సమస్యల నివారణ కై విధులు నిర్వహిస్తున్న ఆశావర్కర్ల పై మెడికల్ అధికారులు బెదిరింపులు ఆపాలని సిఐటియు తాలూకా కార్యదర్శి రాముడు. ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.శివలక్ష్మి లు డిమాండ్ చేశారు. ఎహెచ్ ఆవరణలో 20 వ తేదీన జరిగే జిల్లా స్థాయి సమావేశాలపై ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశావర్కర్లుకు జాబ్ చార్ట్‌లో లేకున్న పనులు మెడికల్ అధికారులు చేయిస్తున్నారు. సంబంధం లేని రిపోర్టులు ఆశావర్కర్లతో చేయించడం ఆపాలన్నారు. చాలీ చాలని వేతనాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పిఎం అయుస్మాన్ భవ. టీకాలు. 104. 108 గర్భవతులు డెలివరీ. రక్త పరీక్షలు. డెంగ్యూ. మల్లేరియా. వ్యాక్సిన్. సర్వే తదితర పనులు చేస్తున్నప్పటికీ శ్రమకు తగిన వేతనం ప్రభుత్వాలు ఇవ్వడం లేదని విమర్శించారు. రెగ్యులర్ చేసే పనులను ఆశావర్కర్లతో చేయిస్తున్నారు. మెడికల్ అధికారులు సంబంధం లేని విషయాలపై జోక్యం చేసుకొంటూ నీ ఉద్యోగం జాగ్రత్త.. నీ జీవితం బిల్లు చేయ్యం అంటూ బెదిరిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆశావర్కర్ల సమస్యల సాధనకే 20వ తేదిన జిల్లా విస్తృత సమావేశానికి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమానికి ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి హాజర్ కానున్నారు. ఈ కార్యక్రమంలో రంగ లక్ష్మి. రాణి. సుమిత్ర. లింగమ్మ. విశాలాక్షి. రాధ. రాజేశ్వరి. లక్ష్మీ. రేవతిలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ డిస్లెక్సియా అవగాహన ర్యాలీ




**వి.కోట, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** స్థానిక వి కోట బాలుర ఉన్నత పాఠశాలలో డిస్లెక్సియాపై ఉపాధ్యాయులు అవగాహనా ర్యాలీ జరిపించారు. ప్రపంచ డిస్లెక్సియా వారాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ కార్యక్రమం అందరికీ సమానమైన విద్యా వాతావరణాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంద్వారా పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు డిస్లెక్సియా గురించి మెరుగైన అవగాహనను కలిగి తగిన సహాయాన్ని అందించేందుకు ప్రేరణ ఇస్తుందన్నారు. అనేకమంది విద్యార్థులు తరగతుల్లో ఇబ్బంది పడుతూ వారు ఇతరుల నుండి నాడి సంబంధిత తేడా కలిగి ఉండవచ్చని, డిస్లెక్సియా కలిగి ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించి మెరుగైన విద్యను అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరసురాములు నాయుడు, మండల విద్యాశాఖ అధికారి మురుగేశ్, నాగవేణి, సహిత విద్యా ఉపాధ్యాయులు సరిత, అరుణోదయరాజ్, నాగరాజు, పిల్లలు వారి తల్లిదండ్రులు ర్యాలీలో పాల్గొని జయప్రదం చేశారు.

## మరమ్మత్తుల కారణంగా నేడు విద్యుత్ కోత

వి.కోట, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక): పలమనేరు డివిజన్ పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్ల మరమ్మత్తుల కోసం మూడవ శనివారమైన అక్టోబర్ 19 ఉదయం నుండి మధ్యాహ్నం 1.00 దాకా విద్యుత్ కోత విధించబడునని ప్రజలు, రైతులు గమనించగలరని ఏడీ కోరారు. పలమనేరు పరిధిలోని వి.కోట, బైరెడ్డిపల్లి, గంగవరం మండలాల విద్యుత్ వినియోగదారులు అంతరాయానికి సహకరించాలని కోరారు.

# చంద్రబాబుతోనే గ్రామ స్వరాజ్యం

### గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం టీడీపీ నాయకులు రఘునాథరెడ్డి

**మంత్రాలయం, అక్టోబరు 18 (ఆంధ్రపత్రిక):** ఎన్డీయే ప్రభుత్వం సంక్షేమముతో పాటు గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని టీడీపీ నాయకులు, మాజీ సర్పంచ్ ఎన్.రఘునాథరెడ్డి అన్నారు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని రచ్చుమర్రి ఎం. తాండా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టే 20 లక్షల రూపాయలతో సీసీరోడ్డుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడమే ఎన్డీయే ప్రభుత్వం లక్ష్యమన్నారు. చంద్రబాబుతోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమని, గత ప్రభుత్వంలో గ్రామాలు ఎక్కడా అభివృద్ధికి నోచుకోలేదని ఆయన అన్నారు.రచ్చుమర్రి గ్రామంలో ఇప్పటికీ నీటి కొరత ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో పర్సెంటేజీలకు అలవాటుపడి గ్రామాన్ని అభివృద్ధి చేయలేదని ఆయన విమర్శించారు.త్వరలో సూపర్ సిక్స్‌లో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో జలజీవన్ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు ఇస్తామని, ఇటీవలే ప్రభుత్వ అధికారులు గ్రామంలో ఎన్ని కుళాయిలు అవసరమో సర్వే చేసి గుర్తించిందని ఆయన అన్నారు.గత ప్రభుత్వం హయంలో గ్రామంలో డ్రైనేజీ ,మురుగు నీరు సమస్యను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ ఏఈ మల్లయ్య, ఎంపిడివో శోభరాణి, ఏపిడి తిమ్మారెడ్డీ, ఆర్డీవో ప్రభావతి, మండల జెడ్పీటిసి గోవిందమ్మ, మాజీ జడ్పీటిసి లక్ష్మయ్య,మాలపల్లి మాజీ సర్పంచ్ చావడి వెంకటేష్, సర్పంచ్ సుజాత,టీడీపీ నాయకులు బంద్రాళ్ళ నరసింహులు, కోసిగి హుసేని, యాగంటి ఈరన్న, హనుమంతు,మజ్జిగ బంగారయ్య, ఆనంద్ కుమార్, చిదానంద, జనసేన ఏసేపు, తిక్కయ్య,శ్రీనివాసులు, గోనపాటి ముక్రప్ప, పంచాయతీ సెక్రటరీ, సచివాలయా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ట్రూ అప్ చార్జీలు రద్దు చేసేంతవరకు పోరాడుతాం

**నందికొట్కూర్, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** ట్రూ అప్ చార్జీలు ఇంధనం సర్దుబాటు చార్జీలు రద్దు అయ్యేంతవరకు పోరాడుతామని సిపిఎం నాయకులు పి. పక్కిరి సాహెబ్ డిమాండ్ చేశారు, శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ ఏడిఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు టీ గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పి పక్కిరి సాహెబ్ మాట్లాడుతూ, గతంలో తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసిపి కరెంటు చార్జీల పేరుతో బాదుడే బాదుడు అని వాళ్ళు వీళ్లు ఇద్దరూ విమర్శించారు, జగన్మోహన్ రెడ్డి బాదుడు పరిపాలన అయిపోయింది, ఇప్పుడు కూటమి బాదుడు ఉమ్మడి బాదుడు విద్యుత్ పేరుతో 8 వేల 114 కోట్ల రూపాయలు ఇంధన సర్దుబాటు ట్రూ అప్ చార్జీల పేరుతో కరెంటు వాడుకున్న రెండు కోట్ల మంది వినియోగ దారుల మీద భారం వేయటానికి రంగం సిద్ధం చేశారన్నారు, 2022 23 సంవత్సరంలో వాడుకున్న కరెంటు కు ఆరోజు బిల్లు కట్టివేస్తూ మీరు కట్టిన బిల్లు చాలలేదు అని మళ్లీ రెండేళ్ల తర్వాత జనం దగ్గర వసూలు చేయడానికి ట్రూ అప్ చార్జీల పేరుతో విధానం తప్ప ప్రపంచంలో ఏ వస్తువు ఏ సరుకు వాడుకున్న రెండేళ్లు మూడేళ్లు తర్వాత మళ్లీ అదనంగా వసూలు చేయడం సిస్టం లేదు అందుకు సర్దుబాటు ట్రూ అప్ రద్దు చేయలన్నారు, 2023 24 వాడుకున్న బిల్లు కట్టిన కరెంటుకు ఇంకా 11 కోట్లు కలుపుకొని 20 వేల కోట్లు రూపాయలు కరెంటు వాడుకున్న ప్రతి ఒకరిపై నా వేస్తున్నారు, హిందూజాలని బడ కంపెనీలకు కట్టబెట్టడం అక్రమంగా విద్యుత్తు కొనుగోలు పేరుతో వేల కోట్లుకోట్లు



దండుకున్నారు అన్నారు, తక్షణమే ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని లేకపోతే వినియోగదారులని సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు, అనంతరం వినతి పత్రాన్ని విద్యుత్ ఏడిఏ శ్రీనివాసులు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో, సిపిఎం నాయకులు డి.బాబు, రసీదు, గణేశు, జావీదు, కరిముల్లా, పాండు, కలాం, తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణతో భేటీ అయిన ఎమ్మెల్యే

# పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత



**పుట్టపర్తి, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** సినీ హీరో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణతో ప్రత్యేక భేటీ అయిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత.శ్రీ సత్యసాయి జిల్లా అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించి ముఖ్యమంత్రిని ఒప్పించి హంద్రీ నీవా ద్వారా కృష్ణా జలాలు తీసుకొచ్చి అన్ని చెరువులను నింపే బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యేలు సింధూర రెడ్డి,పరిటాల సునీత కోరారు.సత్యసాయి జిల్లాలో పారిశ్రామికంగా అభివృద్ధి జరగాలంటే సాగునీరు త్రాగునీరు ఎంతో ముఖ్యమని తెలిపారు.జిల్లాకు పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చూడాలని వారు కోరారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జ్ విజయమ్మ



**అట్లూరు,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** అట్లూరు గ్రామాలు అభివృద్ధి చెందుతేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బిజెపి నియోజకవర్గ అభ్యర్థి బొజ్జ రోషన్నలు పేర్కొన్నారు. శుక్రవారం పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు పాపుదిప్పు మల్లికార్జున్ రెడ్డి, సర్పంచ్ సుధా, మండల మాజీ పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డిల ఆధ్వర్యంలో కొండూరు గ్రామం మెయిన్ రోడ్ సమీపాన బీసీ కాలనీ వద్ద సిమెంట్ రోడ్డుకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ కింద సీసీ రోడ్లు అవసరమైన చోట డ్రైనేజీ ఏర్పాటు చేసేందుకు సుమారు 40.5లక్షల రూపాయ లు నిధులు మంజూరయ్య యని తెలిపారు.ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాను సారం గ్రామాలలో పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామాలలో ఏఏ పనులు అవసరమో వాటిని అధికారులు గుర్తించి ఆ పనులు చేపట్టేందుకు వీలవుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో భాస్కర్ బాబు, డి.ఇ.సూర్యనారాయణరెడ్డి మండల నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య తెలుగు యువత అధ్యక్షులు జె.కృష్ణారెడ్డి సర్పంచ్ రమణ. పెద్దమునిరెడ్డి పోత్తపి నరసింహ నర్సారెడ్డి నరసింహారెడ్డి గంగిరెడ్డి, కాకి రుషి కేశవ, లక్కిరెడ్డి నారాయణరెడ్డి, గురు ప్రసాద్ రెడ్డి, పి.రాధాకృష్ణారెడ్డి, పి.చిలిపి కృష్ణారెడ్డి,బత్తల వెంకటసుబ్బయ్య, పరమేష్ యాదవ్, మస్తాన్ యాదవ్, మల్లి. ఈశ్వర్ రెడ్డి, బుర్రి, రాజా యాదవ్, పరుశురాముడు, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం



**చౌడేపల్లి,అక్టోబర్18 (ఆంధ్రపత్రిక):** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం లోక సుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకా న్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. రాహుకాల అభిషేకానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేక ము అలంకరణ గావించారు. అనంతరం రాహుకాల సమయంలో రాహుకాల అభిషేకాన్ని నిర్వహించారు. పాత కళ్యాణ కట్ట వద్ద భక్తులకు శుక్రవారం ఉచిత అన్న ప్రసాద శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమానికి పలమనేరుకు చెందిన నవీన్, అతని మిత్ర బృందం ఉచిత అన్న ప్రసాదానికి కూరగాయలు విరాళంగా అందించారు. ఆలయ ఇఓ మరియు ఉప కార్యనిర్వాహణాధికారి ఏకాంబరం, అర్చక, అధికార సిబ్బంది పాల్గొన్నారు.

# సాగులో ఉన్న భూములను సర్వే చేయించండి

## - తహసిల్దార్‌ను కోరిన బాధితులు



**చౌడేపల్లి,అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** దశాబ్దాల తరబడి తమ సాగులో ఉన్న భూములను సర్వే చేయించి చూపించాలని పలువురు రైతులు తాసిల్దార్‌కు మొరపెట్టుకున్నారు. మండలంలోని పెద్ద కుండామారి పంచాయతీ గోవిందరాజు, చెరువు సమీపంలో పెద్ద కొండామరి చెందిన నాలుగు కుటుంబాల వారు దాదాపు 40 ఏళ్ల నుంచి ప్రభుత్వం ఇచ్చిన 14 ఎకరాలను సాగు చేసుకుంటున్నామని. తమ కుటుంబాల్లో 70 మంది అదే భూమిపై ఆధారపడి జీవిస్తున్నామన్నారు. అయితే తమ భూముల్లో కొందరు పట్టాలు చేయించుకుని. అక్రమంగా చొరపాటు చర్యలు చేపడుతున్నారని లక్ష్మమ్మ, వెంకటలక్ష్మమ్మ, జ్యోతమ్మ, లక్ష్మమ్మలు తహసిల్దార్ తో మొరపెట్టుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన సంబంధిత భూములను సర్వే చేయించి ఇప్పించాలని తహసిల్దార్ హనుమంతు నాయక్‌కు వినతిపత్రం అందించారు. విచారణ చేసి న్యాయం చేస్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు.

# తెరుచుకున్న నూతన మద్యం దుకాణం



**అమడగూరు, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** మండలంలో మద్యం దుకాణం తెరుచుకుంది.నూతన మద్యం పాలసీలో భాగంగా ఇటీవల నిర్వహించిన మద్యం టెండర్లలో దక్కించుకున్న మద్యం దుకాణంను శుక్రవారం మండలంలో ప్రత్యేక పూజల నడుమ ప్రారంభించారు. ఈ సందర్భంగా మద్యం దుకాణం యజమాని రామచంద్రారెడ్డి (రామలాల్) మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ, ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మకాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, శ్యాంబాబు, కాలే నాయక్, గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామానాయక్, ప్రభాకర్ రెడ్డి,చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చేతుల్లోనే ఉజ్వల భవిష్యత్తు

## - వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.విశ్వనాధ కుమార్



**కడప,అక్టోబర్ 18(ఆంధ్రపత్రిక):** విద్యార్థులు ఒక ప్రణాళిక బద్ధంగా చదివి తమ అత్యున్నత లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రయత్నం చేయాలని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.విశ్వనాధ కుమార్ అన్నారు. కడపలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ పునర్నవ ఫీస్ట్ పేరుతో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ ఫైన్ ఆర్ట్స్‌లో 4 సంవత్సరాలు, ఆర్కిటెక్చర్‌లో 5 సంవత్సరాల విద్య అమూల్యమైనదని ఇట్టి సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని అత్యున్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నైపుణ్యం కలిగిన పరిజ్ఞానం కలిగిన ఫైన్ ఆర్ట్స్,ఆర్కిటెక్చర్ విద్యార్థులకు సైతం మంచి ఉద్యోగాలు లభిస్తున్నాయని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులు ఉద్యోగం ఉపాధి కోసమే కాకుండా నలుగురికి ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా ఎదగడానికి తమవంతు కృషి చేయడం ద్వారా అభివృద్ధికి దోహదం చేయాలన్నారు. రిజిస్ట్రార్ ఎన్.రాజేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ జీవితానికి ఒక ఉన్నత లక్ష్యాలు నేర్పరచుకొని నిరంతరం శ్రమిస్తూ సమయపాలన పాటిస్తూ ఎన్ని అడ్డంకులు ఎదురైన వాటిని అధిగమిస్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు.విద్య విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపుతుందని తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట అభ్యాస వైకల్యాలపై అవగాహన ర్యాలీ




**చౌడేపల్లి, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయ ఆవరణలో ఉన్న భవిత సెంటర్ విద్యార్థులకు సంబంధించి నిర్దిష్ట అభ్యాస వైకల్యాలుపై అవగాహన ర్యాలీ జరిగినది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు కేశవరెడ్డి, తిరుమలమ్మలు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ చదువులో వెనకబడిన విద్యార్థులను ఎవరైతే ఉన్నారో వారిలో అభ్యసనలో నాలుగు రకాలకు సంబంధించి లోపాలు ఉంటాయని,ఆ వైఫల్యాలను ప్రత్యేక శిక్షణ ద్వారా సరిదిద్దవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, భవిత సెంటర్ విద్యార్థులు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు. చౌడేపల్లి ఐఈ డిఎస్ఎస్ బాలాజీ. భవిత సెంటర్ ఉపాధ్యాయులు, రామ మోహన్, నరేష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

## వడ్డివారి పల్లి కదిరి నరసింహస్వామి

# ఆలయంలో చోరీ





**చౌడేపల్లి, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** మండలంలోని కాటిపేరి పంచాయతీ వడ్డివారిపల్లి వద్ద గల కదిరి నరసింహ స్వామి ఆలయంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఆలయ తలుపులు హుండీని బదలగొట్టి భారీ స్థాయిలో నగదును చోరీ చేశారని గ్రామస్తులు తెలిపారు. నాలుగేళ్ల క్రితం స్వామి వారి ప్రాణ ప్రతిష్ట జరిగిందని. అప్పటినుంచి హుండీ లేపుక్కింపు నిర్వహించలే దన్నారు. హుండీలో అత్యధికంగా భక్తులు నగదును కానుకలుగా వేశారని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుని వెళ్లారని వారు అన్నారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

# రీసర్వే భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు

## -మండల తాహసిల్దార్ రామనాథరెడ్డి



**అమడగూరు, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని గతంలో రీసర్వే జరిగిన గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని మండల తాహసిల్దార్ రామనాథ రెడ్డి తెలిపారు.ఆయా గ్రామాల్లో భూములకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం పొందేందుకు ఈ గ్రామసభలు దోహదపడనున్నాయి.నేడు దాదింవారిపల్లిలో గ్రామ సభను నిర్వహించారు.అలాగే ఈ గ్రామసభలు ఈనెల 21న కరిమిరెడ్డిపల్లి,23న యస్. కురువపల్లి, 24న రామనాథపురం, 26న గడిదంవా రిపల్లి,28న చీకిరేవులపల్లి, 30న ఈడిగవారిపల్లి, వచ్చేనెల నవంబర్ 01న పూల కుంట్లపల్లి,02న కసముద్రం గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్న ట్లు తాహసిల్దార్ కార్యాలయం నుండి అర్ఐ ఈశ్వరయ్య ఓ ప్రకటనలో తెలియజేశారు.

# ట్రూఆఫ్ చార్జీలు రద్దు చేయాలి

## -డిఈ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా....




**హిందూపురం, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** స్థానిక డిఈ కార్యాలయం వద్ద ట్రూఆఫ్ చార్జీలు రద్దు చేయాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమం ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జడ్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ట్రో ఆఫ్ చార్జీలు రద్దుచేసి కరెంటు చార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చి ట్రోప్ చార్జీల పేరుతో వేలకు వేల రూపాయలు కరెంటు చార్జీలతో వసూలు చేస్తూ ఉన్న భువన కార్మికులు, ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులు, ఇండ్ల పనివారు, సెక్యూరిటీ గార్డ్స్, అంగళ్లలో పనిచేసేటువంటి పేదలు వేలకు వేల రూపాయలు కరెంటు చార్జీలు కట్టలేక వడ్డీలతో అప్పులు చేసి వడ్డీ వ్యాపారస్తులకు భయపడి దాచుకోవాల్సినటువంటి పరిస్థితి ఉందన్నారు. ఎన్ డి ఏ ప్రభుత్వానికి భాగస్వాములైన టిడిపి, జనసేన పార్టీలు పేదల పరిస్థితులు పేదల ఇబ్బందులను గమనించి ట్రూ ఆఫ్ చార్జీలు వెంటనే రద్దు చేయాలన్నారు. అదేవిధంగా నూతనంగా ఏర్పాటు చేస్తున్నటువంటి మందు దుకాణాలు స్కూలు దగ్గర, గుళ్ళ దగ్గర, కాలేజీ దగ్గర మహిళలు తిరిగే చోట నిర్వహించరాదని దీనివలన మహిళలపై అత్యాచారాలు,దాడులు జరిగే ప్రమాదాలు ఉంటాయి. కాబట్టి ఇట్లాంటి ప్రదేశాల్లో మందుల షాపులు నిర్వహించరాదని అందుకు ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎంవి.రమణ,సదాశివరెడ్డి, సిఐటియు రాము, నందీస్, నాగప్ప, బాబు రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# స్కౌట్ విద్యార్థులకు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ చేయూత



**హిందూపురం, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర స్థాయిలో జరిగే తృతీయ సోపాన్ రాజ్యాపురస్కార్ టెస్టింగ్ క్యాంపు శుక్రవారం నుండి మంగళవారం వరకు లేపాక్షి మండలం పులమతి జెడ్పి స్కూల్‌లో నిర్వహించడానికి జిల్లా చీఫ్ కమీషనర్, జిల్లా విద్యా శాఖ అధికారులు నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమం జరుపడానికి మండలంలోని మండల విద్యాశాఖ అధికారి, ఆర్గనైజషన్ టీం వారు స్కౌట్ విద్యార్థులు సౌకర్యం కోసం శ్రీ రమామణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత,సమాజ సేవకులు, మంచి సహకారం అందజేయు మనసున్న వ్యక్తి,లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్‌ని కలిసి విద్యార్థులకు తమ వంతు సహకారం ఇవ్వాలని కోరగా విద్యార్థులకు మొదటి రోజు నుండి ముగింపు రోజు వరకు మార్నింగ్ టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి పూట భోజనం మొత్తం తన సొంత ఖర్చుతో శ్రీ రమామణి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా కీ.శే.రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం (మొదటి రోజు) స్కౌట్ విద్యార్థులకు భోజనం సదుపాయాలను లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్ కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, భారత్ స్కౌట్స్, గైడ్స్ టీం ఆర్గనైజషన్ మెంబెర్స్, రమానందన్ మిత్ర మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.సీ.సీ విద్యార్థులకు ట్రెక్కింగ్‌లో శిక్షణ



**హిందూపురం, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** తిరుపతి కేంద్రంగా ఈనెల 6 నుండి 13వ తేదీ వరకు నిర్వహించిన ట్రెక్కింగ్ శిక్షణలో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి ఐదు డైరెక్టర్లకు సంబంధించి 510 మంది ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో కర్నూలు గ్రూపులో భాగమైన 6 ఆంధ్ర బెటాలియన్ తరపున పాల్గొన్న 10 విద్యార్థులలో స్థానిక కిరికిర ఎల్.ఆర్.జి. విద్యాల యానికి చెందిన బి.ఎన్. నీరజ్, ఎం.భరత్ తేజలతో పాటు థర్డ్ ఆఫీసర్ కె.ఎన్. హరికుమార్ పాల్గొన్నారు. 8 రోజుల పాటు జరిగిన శిక్షణలో దాదాపు 150 కిలో మీటర్లు అటవీ ప్రాంతంలో యాత్రను కొనసాగించి లక్ష్యాన్ని పూర్తి చేశారు. ట్రెక్కింగ్ లో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల సెక్రటరీ బాల సుందరం, ప్రధానోపా ధ్యాయులు ప్రసాద్,ఈఏవో సంజీవరెడ్డి,ఉపాధ్యాయల, తల్లిదండ్రులు అభినందించారు.

# గొర్రెలు మేకలకు డి వార్మింగ్



**చౌడేపల్లి, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** చౌడేపల్లి పరిధిలోని చిట్టిరెడ్డి పల్లి లో గొర్రెలు మేకలకు డి వార్మింగ్ మందును వేయించారు. పశు వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్, ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలకు డి వార్మింగ్ మందును పంపిణీ చేశారు. డి వార్మింగ్ చేయడం వల్ల జీవాల వృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. అనంతరం చిట్రెడ్డిపల్లిలో 120 జీవాలకు మందును వేయించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లెలు ప్రగతి సాధించడంమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## టిడిపి నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున



**దేవనకొండ, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** దేవనకొండ మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసిన పల్లెపండుగ వారోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం టీడీపీ సీనియర్ నాయుకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, గ్రామ సర్పంచ్ చెన్నమ నాయుడు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పల్లెలు ప్రగతి సాధించినపుడే పట్టణాలు కూడా అభివృద్ధి చెందుతాయని సంకల్పంతో కూటమి ప్రభుత్వం పల్లె పండుగ అనే బహుత్తర కార్యక్రమంను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసిందని కూటమి ప్రభుత్వంపై ప్రజలు తమపై ఉంచుకున్న నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, నాగార్జున, సచివాలయ సిబ్బంది,ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది, నాయకులు చింతామను రవికుమార్, లాలప్ప, చింపిరన్న, ఎర్రమల, లింగన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నవంబర్ 28 నుండి డిసెంబర్ 6వ తేదీ వరకు

# శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు



- అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలి
- జెఈవో వీరబ్రహ్మం

**తిరుమల, అక్టోబరు 18 (ఆంధ్రపత్రిక):** శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు నవంబరు 28 నుండి డిసెంబర్ 6వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని టిటిడి జెఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన అధికారులతో కలిసి అమ్మవారి ఆలయం, పుష్కరిణి, మాడవీధులు, నవజీవన్ కంటి ఆసుపత్రి సమీపంలోని ఖాళీ స్థలం, ఘంటసాల సర్కిల్, హైస్కూల్ పరిసరాలు, పసుపు మండపం, పూడిరోడ్డు తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు అమ్మవారి మూలమూర్తి దర్శనంతో పాటు వాహన సేవలు వీక్షించేలా టిటిడిలోని అన్ని విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాలలో చివరిరోజైన పంచమి తీర్థం నాడు విశేషంగా వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం పూడి రోడ్డు, రేణిగుంట, మార్కెట్ యార్డ్ ప్రాంతాల్లో స్థలాలను సిద్ధం చేయాలన్నారు. అదే విధంగా భక్తులు సేదతీరేందుకు నవజీవన్ కంటి ఆసుపత్రి, హైస్కూలు, గోశాల(పూడి రోడ్డు) వద్ద జర్మన్ షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరిణిలోకి వెళ్లేందుకు, తిరిగి వెలుపలికి వచ్చేందుకు తగిన విధంగా గేట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. తమిళనాడు భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున తమిళంలో సైన్ బోర్డులు సిద్ధం చేయాలన్నారు. టిటిడి సివిఎస్వో శ్రీధర్ మాట్లాడుతూ, అమ్మవారి బ్రహ్మోత్సవాలలో భద్రతాపరంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకొని పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. పంచమి తీర్థం రోజున భక్తులు సేద తీరేందుకు ఏర్పాటు చేసే షెడ్లలో, క్యూలైన్లు, పుష్కరిణి వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. అదే విధంగా తిరుమల నుంచి పసుపు ఊరేగింపు మార్గాలను ముందే పరిశీలించి ఆ మార్గంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో సిఈ సత్యనారాయణ, ఎస్ఈ జగదీశ్వర్ రెడ్డి, ఎస్ఈ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, డెప్యూటీ ఈవోలు గోవింద రాజన్, గుణ భూషణ్ రెడ్డి, సెల్వం, శివ ప్రసాద్, విజివో సదా లక్ష్మీ, అదనపు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సునీల్ కుమార్, ఈఈలు నరసింహ మూర్తి, మల్లికార్జున ప్రసాద్, రవిశంకర్ రెడ్డి, తిరుచానూరు పంచాయతీ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం

- గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా...



గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం- 1994 గూడూరు డివిజన్లో పటిష్టంగా అమలు అయ్యే విధంగా అందరూ సహకరించాలని గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా అన్నారు. శుక్రవారం గూడూరు పట్టణం లోని గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా నేషనల్ హెల్త్ మిషన్ సబ్ డివిజనల్ మల్టీ మెంబర్ అప్రాప్రీయేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ శిశు లింగ నిర్ధారణ చట్టం 1994 అమలుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను కమిటీ సభ్యులకు వివరించారు. ఎక్కడైనా చట్టం ఉల్లంఘన జరిగితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కమిటీ సభ్యులు ఈ యాక్ట్‌పై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.వో పద్మావతి, బాబు, నెహ్రూ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన టీఎన్ఎస్ఎఫ్



**కడప, అక్టోబరు 18 (ఆంధ్రపత్రిక):** కడప నగరం ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ కూడలిలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కడప జిల్లా టిఎన్ఎస్ఎఫ్ 20 లక్షల ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా ఆరు నూతన పాలసీలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపిన శుభసందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ మాట్లాడుతూ ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త అనే ఆలోచనతో కొత్త పాలసీలు రాష్ట్ర ప్రగతిని మారుస్తాయి అని అనడంలో సందేహం లేదన్నారు. 1) ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ. 2) ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ. 3) ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ. 4) ఏపీ ఎం.ఎస్.ఎం.ఈ ఎంటర్ ప్యునర్ డెవలప్మెంట్ పాలసీ. 5) ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పాలసీ. 6) ఏపీ ఎలక్ట్రానిక్స్ పాలసీ ఇదొక గేమ్ చేంజర్ జాబ్ ఫస్ట్ అనే ఆశయంతో ఈ పాలసీలు రూపకల్పన చేయడం శుభ పరిణామం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ఉపాధి, ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పాలసీలు రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్షయ్ కుమార్ రెడ్డి నాయకులు బిల్లా నవీన్, ఫరీద్, హర్ష, శివానందరెడ్డి, వర్ధన్, వెంకటేష్, శ్రీను, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రూ అప్ పేరిట ప్రజలపై భారాలు వేయుట నిలుపుదల చేయాలి

- సి.పి.ఎం నాయకులు




**గూడూరు, అక్టోబరు 18 (ఆంధ్రపత్రిక):** డి.స్కం లు ప్రతిపాదించిన ట్రూ అప్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపుట సమంజసం కాదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం తిరుపతి జిల్లా గూడూరులోని ఐ.సి.ఐ.యస్ రోడ్డు ప్రాంతంలో నున్న విద్యుత్ కార్యాలయం వద్ద సి.పి.ఎం. సి.ఐ.టి.యు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సి.పి.ఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివ కుమార్ మాట్లాడుతూ రూ 8,114 కోట్ల ట్రూ అప్ చార్జీల భారం ప్రజలపై మోపేందుకు సిద్ధంగా ఉందని, వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించాల్సిన నాయకులు ట్రూ ఆఫ్ చార్జీలపై నిర్ణయం తీసుకోకుండా ఇప్పటివరకు కాలయాపన చేయడం సమంజసం కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెలాఖరు నాటికి మండల చైర్మన్ టెక్నికల్ సభ్యులు పదవీకాలం పూర్తవుతున్న సమయంలో హడావుడిగా నియంత్రణ మండలి నిబంధనల స్ఫూర్తికి భిన్నంగా, ఏకపక్షంగా రూ. 8,114 కోట్లు టు ఆఫ్ బారాలపై విచారణ ప్రక్రియ సాగించడం దానిని మొక్కుబడి తంతుగా మార్చడం తగదని, కూటమి ప్రభుత్వం అధికారంలో రాక ముందు ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు గుర్తు చేశారు. అనంతరం విద్యుత్ కార్యాలయంలోని ఏఈ ఏడుకొండలు కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా కమిటీ సభ్యులు పి.శ్రీనివాసులు గూడూరు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి.వి.రమణయ్య, ఎస్.సురేష్, పామంజి మణి, అడపాల ప్రసాద్, బి.చంద్రయ్య, బి.చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో సిసి రోడ్డుకు భూమి పూజ
- ఎంపీడీవో ఫజల్ రెహమాన్
- టిడిపి మండల అధ్యక్షుడు ఉన్నం ఎల్లనాగయ్య



**బేతంచెర్ల, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో జమ్ములమ్మ నగర్‌లో నూతన సిసి రోడ్డు ఏర్పాటుకు ఎంపీడీవో ఫజల్ రెహమాన్, మండల టిడిపి అధ్యక్షుడు ఉన్నం ఎల్ల నాగయ్య, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మండల ఎంపీడీవో మండల టిడిపి అధ్యక్షుడు ఉన్నం ఎల్లనాగయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా ఎంజి ఎన్ఆర్ఇజిఎస్, పథకంలో సిసి రోడ్లకు 35 లక్షల రూపాయలు గ్రాంట్ విడుదల కావడం జరిగిందని, ఈ నిధుల కింద పంచాయతీ వారోత్సవాల్లో సిసి రోడ్ల పనులకు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినటి నుండి, గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమం మా ప్రభుత్వ ధ్యేయమని వారు ముక్తకంఠంగా చెప్పారు.

గత వైయస్ఆర్ ప్రభుత్వం లో జరిగిన అక్రమాలు, అన్యాయాలు జరిగాయని, గుండాలు రాజకీయాలు చేశారని, అలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు ఛీ కొట్టి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకోవడం జరిగిందని టిడిపి ప్రభు త్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఈ సందర్భంగా వారు అన్నా రు. అదేవిధంగా పల్లె పండగ అనేది ఎంతో ప్రతిష్టా త్మకమైన పండగని ఇది ప్రజలందరి గ్రామాల పండగని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచా యతీరాజ్ ఏఈ డిటి మహేష్ కుమార్, ఎన్ఆర్ఈజిఎస్ ఏపీవో శేషన్న, టెక్నికల్ అసిస్టెంట్ మోహన్, సచివాలయం అధికారులు, గ్రామ నాయకులు వారాల రాముడు లొడ్డ రామ మద్దయ్య, లొడ్డ శేఖర్, మద్దిలేటి స్వామి, నల్లారెడ్డి, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు వజ్రాయుధం-సమాచార హక్కు చట్టం



**బద్వేలు, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** బద్వేలు వ్యవసాయ డివిజన్ కార్యాలయం నందు శుక్రవారం సమాచార హక్కు చట్టం,2005 పై మండల స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండల వ్యసాయ అధికారులు జి.రామకృష్ణయ్య కె.చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. అవగాహణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎం.నాగరాజ సహాయ వ్యవసాయ సంచాలకులు పాల్గొని సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహణ కల్పించడం జరిగింది.. వివిధ సెక్షన్స్ ను వివరించారు. సెక్షన్6, 7(1) ప్రకారం దరఖాస్తు చేసుకున్న వ్యక్తులకు 30 రోజుల్లోపు అడిగిన సమాచారం పూర్తి స్థాయిలో ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. సెక్షన్ 4(1) (బి) ప్రకారం కార్యాలయ ఆవరణలో సమాచార హక్కు బోర్డు ఏర్పాటు చేయాలి సమాచార అధికారి, సహాయ సమాచార అధికారి, అపెలెట్ అథారిటీల పేర్లు హోదా,మొబైల్ నెంబర్ విధిగా ప్రదర్శించాలి. సెక్షన్ 7లో కాల పరిమితిని కూలంకషంగా వివరించడం జరిగింది. సెక్షన్ 8,9 లలో బహిర్గతం నుండి మినహాయించబడిన సమాచార వర్గాలను వివరించారు. సెక్షన్ 19(1) ప్రకారం పై స్థాయి అధికారులు కు అప్పీల్ చేసుకోవచ్చు. సెక్షన్ 20(1)(2) ప్రకారం సమాచారం పూర్తి స్థాయిలో లేదా సంతృప్తి కలగని సమాచారం ఇవ్వని సందర్భాలలో సమాచార అధికారిపై జరిమానా, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి అని సూచించారు. సమాచారం తెలుసుకోవడం ప్రజల హక్కు సమాచార హక్కు చట్టం ప్రకారం కోరిన సమాచారం అందుబాటులో లేకుంటే సంబంధిత శాఖల అధికారులు కు సదరు దరఖాస్తును బదలాయించ వచ్చును. రిజెక్ట్ చేసిన సందర్భాలలో కారణాలు తెలపాల్సి ఉంటుంది. కావున కోరిన సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత సంబంధిత సమాచార అధికారి పై ఉంటుంది. కావున ప్రజలు ఈ సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకొని అవసరమైన సమాచారాన్ని ప్రభుత్వ అధికారులు, సంస్థలు నుండి పొందగలరు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు,ఆఫీస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# కమిషనర్ మనోజ్ రెడ్డి మార్నింగ్ విజిట్



**కడప, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మనోజ్ రెడ్డి మార్నింగ్ విజిట్‌లో భాగంగా శుక్రవారం ఉదయం కడప నగరంలోని ప్రధాన ప్రాంతాలను సందర్శించారు. ఆయన మార్నింగ్ విజిట్‌లో ఆర్టీసీ బస్టాండ్, గురుకుల విద్యాపీట్, బ్రహ్మయ్య షడ్, అప్సర సర్కిల్ టిటీడీ కళ్యాణ మండపం ప్రకాశ్ నగర్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్శనలో వర్షం కారణంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిల్వ ఉన్న నీటిని తొలగించేందుకు, అక్కడి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. నీటి నిల్వ సమస్యల పరిష్కారానికి తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. గురుకుల విద్యాపీట్ నుండి బ్రహ్మయ్య షడ్ వరకు వర్షపు నీరు నిల్వ ఉండడంతో ఏర్పడిన సమస్యలను పరిష్కరించేందుకు ఇంజనీరింగ్ విభాగం శానిటేషన్ విభాగం కలిసి సమిష్టిగా పని చేయాలని కమిషనర్ అన్నారు. ఈ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అప్సర సర్కిల్ నుండి టీటీడీ కళ్యాణ మండపం వరకు ఉన్న చెత్త పాయింట్లను వెంటనే తొలగించి పరిసరాలను శుభ్రపరచాలని శానిటేషన్ అధికారులను ఆదేశించారు. పర్యావరణ శుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని సూచించారు. తదుపరి, ప్రకాశ్ నగర్ వద్ద విశ్వేశ్వరయ్య సర్కిల్ సమీపంలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను పరిశీలించారు. ఈ పనులు నాణ్యతతో, శ్రద్ధగా పూర్తవ్వాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దు

సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం



**నందికొట్కూరు, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** నందికొట్కూరు సీబిఎన్ సేవ సంఘం మరియు అర్బన్, రూరల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలోని విద్యార్థిని, విద్యార్థులకు మరియు యువతకు చెడు వ్యసనాల నుంచి దూరం కావాలని అదేవిధంగా గంజాయి మాదకద్రవ్యాలకు అరికట్టాలని, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, సుబ్రహ్మణ్యం, నందికొట్కూరు టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి సూచించారు, శుక్రవారం సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈనెల 22 తారీకు నాడు 3కె రన్ ర్యాలీ నిర్వహించి పట్టణంలోని యువతకు అవగాహన పెంచుటకు అధికారులు సన్నతమై, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు హోమ్ డిపార్ట్మెంట్ సహకారంతో గంజాయి పై ఉక్కు పాదం మోపాలని పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరులను గుర్తు చేసుకుంటూ నవ సమాజం నిర్మించడానికి ప్రజలందరికీ ఈరోజు జరుగుతున్న మోసాల పైన, సైబర్ క్రైమ్ మోసాల పైన ర్యాలీ ఉంటుందని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీబిఎన్ సేవ సంఘం జనరల్ సెక్రటరీ కాటేపోగు రాజు, అధ్యక్షులు తమ్మడపల్లి ఏసేపు, ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీ తెలుగు శ్రీనివాసులు, వలి మరియు గ్రామీణ వైద్యుల ఆర్.ఎం.పి అసోసియేషన్ అధ్యక్షులు డా.వెంకటరమణ, పగిడాల డా.నాగరాజ్, ఎండీ కుమార్, మల్లయ్య, డా.వనజ. అనురాధ. తదితరులు పాల్గొని రాబోయే 3కె రన్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# డిసెంబర్ 14,15, సీపీఎం కడప జిల్లా 12వ మహాసభలు జయప్రదం చేయండి



**కడప అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** శుక్రవారం ఉదయం 11 గంటలకు కడప స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం జిల్లా కార్యాలయం నందు, సిపిఎం కడప జిల్లా 12వ మహాసభలు, కడప నగరంలో డిసెంబర్ 14,15,శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్‌తో కూడిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పాత్రికేయుల సమావేశం నిర్వహించి కరపత్రాలు విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ నేడు భారతదేశంలో మొన్న జరిగిన 18వ సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోడీ బిజెపి తన సొంత బలాన్ని పూర్తిగా కోల్పోయిందని మిత్రపక్షాలైన టిడిపి, జేడీయు, బాబు, నితీష్‌లపై ఆధారపడి నేడు ఎన్డీఏ ప్రభుత్వం నడుస్తోందని గుర్తు చేశారు. బిజెపి ఫాసిస్ట్ విధానాలకు నాడు ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అండగా నిలిస్తే నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాసటగా ఉన్నారని ఎద్దేవ చేశారు. సొంత ప్రయోజనాల కోసం జగన్ జాడల్లోనే, బాబు మోడీ సర్కార్కు మద్దతు నడుస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను బాబు మోడీకి తాకట్టు పెడుతున్నారని ఇది ప్రజలు ఎప్పటికీ క్షమించరని అన్నారు. నాడు జగన్ తన ఎంపీల బలాన్ని ప్రాజెక్టులకు నిధులు సాధించడానికి,

**బిజెపి ఫాసిస్ట్ విధానాలకు బాసటగా బాబు,జగన్ ఉన్నారు. జగన్ జాడల్లోనే బాబు, మోడీ సర్కార్కు మద్దతు నడుస్తోంది. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్**

కేంద్రంపై ఒత్తిడి లేకుండా బిజెపి పని సులభం చేశారని, నేడు చంద్రబాబు చేస్తున్న పని కూడా అదేనని, వీరి ఇరువురు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను బిజెపికి తాకట్టు పెట్టినవారుగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. మరోవైపు జనసేన పవన్ కళ్యాణ్ తన నటన చాతుర్యంతో తిరోగమన విధానాలైన ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి, బజరంగ్దళ్, బిజెపి, సనాతన ధర్మం పేరిట మళ్లీ దేశంలో రాష్ట్రంలో మతవ్యవస్థను, కుల వ్యవస్థను, వర్ణ వ్యవస్థను, కుల వివక్షతను, శ్రీ స్వేచ్ఛ హరణ, మైనార్టీలపై వివక్షత దాడులు పెంచే బిజెపి అజెండాను నెత్తినెత్తుకొని ప్రచారం చేస్తున్నాడని, ప్రజలు వీరి అజ్ఞానాన్ని చూసి, విని, ముక్కున వేలు పెట్టుకొని చూస్తున్నారని, అయినా ఆయన ధోరణిలో మార్పు రాలేదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మానసిక అభివృద్ధిని, పురోగతిని, తిరోగమనం వైపు మళ్ళించాలని చూస్తే ప్రజలు ఎప్పటికీ అటువంటివారిని క్షమించరని హెచ్చరించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం, కడప జిల్లా 12వ మహాసభలు, కడప నగరంలో 2024 డిసెంబర్ 14,15, తేదీలలో శని, ఆదివారాల నందు నిర్వహిస్తున్నామని, మొదటి రోజు ప్రదర్శన "బహిరంగ సభ" నిర్వహిస్తామని, సిపిఎం జాతీయ రాష్ట్ర నాయకత్వం కడప బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. రెండవ రోజు "ప్రతినిధుల మహాసభ"ల్లో కడప జిల్లా సమగ్ర అభివృద్ధి పై, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికై, పారిశ్రామిక అభివృద్ధి కొరకు, వ్యవసాయ సంక్షోభం నుండి రైతాంగాన్ని వెలుపలకు తెచ్చే చర్యలపై, కార్మిక వర్గం పనికి తగ్గ వేతనం కొరకు, విద్యార్థి, యువకుల ఉపాధి అవకాశాల అభివృద్ధికి, మహిళల స్వేచ్ఛ, భద్రత ప్రగతి కొరకు, మైనార్టీల రక్షణలకు "సబ్ కమిటీ"లు వేసి చర్చించి "తీర్మానాలు" చేసి భవిష్యత్తు మూడు సంవత్సరాలు ఉద్యమాల, పోరాటాల, కార్యక్రమాలు, రూపొందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐ.ఎన్.సుబ్బమ్మ, ఏ.రామ్మోహన్, బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు కే.శ్రీనివాసు రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







# ప్రజలతో మమేకం కండి..

- పార్టీకి, నాకూ... చెడ్డపేరు తీసుకుని రావద్దు
- కేడర్‌ను విస్మరించినా సహించేది లేదు
- ఉచిత ఇసుకలో వేలు పెడితే ఊరుకునేది లేదు
- పార్టీ శ్రేణులకు చంద్రబాబు ఘాటు హెచ్చరిక




**అమరావతి, అక్టోబర్ 18 (ఆంధ్రపత్రిక):** ఏ ఒక్క ఎమ్మెల్యే వల్ల పార్టీకి, తనకు చెడ్డపేరు వస్తే సహించేది లేదని తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వార్నింగ్ ఇచ్చారు. ఈ విషయంలో నేతలకు స్పష్టత ఉండాలని మందలించారు. పార్టీ నేతలు ఎమ్మెల్యేలు, ఎంపీలను గౌరవించాలని అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... ఎంపీలు, ఎమ్మెల్యేలను కలుపుకుని పోవాలని అన్నారు. కొంత మంది ఎమ్మెల్యేలు కేడర్‌ను పట్టించుకోవడం లేదని అన్నారు. కేడర్‌నీ నిర్లక్ష్యం చేస్తున్నారని.. తన దగ్గర అన్ని వివరాలు ఉన్నాయని చెప్పారు. ఏ వ్యక్తి కూడా పార్టీ, కేడర్ లేకుండా గెలవలేరని చంద్రబాబు అన్నారు. 'పార్టీ ఇచ్చిన విజయం మీది. పార్టీ వద్దు అనుకునే వారు ఇండిపెండెంట్‌గా గెలవాలి. పార్టీని రీస్ట్రక్చర్ చేసిన ప్రతిసారీ కార్యకర్తలు అర్థం చేసుకుని మద్దతుగా నిలిచారు. కార్యకర్తలు అధిష్ఠానం నిర్ణయాలకు మద్దతు పలికారు. పార్టీ ద్వారా గెలిచిన వారు పార్టీ సిద్దాంతాలు, నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలి. పొలిటికల్ గవర్నరెన్స్ అంటే ప్రజలకు చేసే మంచిలో మనం భాగస్వాములుగా ఉండటం. పార్టీని క్యారీ చేయాలి. ఇది జరగకపోవడంతోనే గతంలో నష్టం జరిగింది. తప్పు చేసిన వారిని చట్టబద్ధంగా శిక్షిద్దాం. ఇష్టం వచ్చినట్లు అరెస్టులు జరగాలి అంటే కుదరదు. అది నా విధానం కాదు. చెడ్డపేరు తెచ్చుకునేందుకు మాత్రం నేను సిద్ధంగా లేను. ఇసుక విషయంలో ఎవరు వేలు పెట్టవద్దు. ఇసుక విషయంలో తప్పు చేస్తే ఎవరినీ ఉపేక్షించవద్దని అధికారులకు స్పష్టంగా చెప్పా. ఇసుక విధానం సక్రమంగా అమలు కాకపోతే అధికారులను కూడా బాధ్యులను చేస్తా. అధికారులు నిబంధనల అమల్లో కఠినంగా ఉండాలి' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 2029లో మళ్లీ మీ అందరినీ గెలిపించుకోవాలని చూస్తున్నా.. మీ పనితీరు కూడా బాగుండాలి. మీ పనితీరుపై మళ్లీ త్వరలో ఐవీఆర్ఎస్ ద్వారా సమాచారం, ఫీడ్ బ్యాక్ తీసుకుంటా. ప్రజలనుంచి వస్తున్న వినతులను పరిష్కరించే విషయంలో ఎమ్మెల్యేలు శ్రద్ధ చూపాలి. ప్రజల నుంచి వచ్చే వినతుల పరిష్కారంపై పర్యవేక్షణకు మంత్రులతో సబ్ కమిటీ వేయాలని నిర్ణయం తీసుకున్నాం. ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేస్తాం. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని పరిష్కరించే విధానం తీసుకువద్దాం. కేంద్ర ప్రభుత్వం ఏపీలో హైవేల నిర్మాణంపై లక్ష కోట్లు ఖర్చు పెట్టబోతోంది. అలాగే రైల్వేలో రూ. 75 వేల కోట్ల పనులు ఏపీలో జరగనున్నాయి. ఈ పనులు వేగంగా పూర్తి అయ్యేలా మనం కూడా సహకరించాలి. వీటిపై ఎమ్మెల్యేలు, ఎంపీలు ఓనర్ షిప్ తీసుకుని పనిచేయాలి. అప్పుడు ప్రజల్లో మంచి పేరు వస్తుంది. ఆ ప్రాజెక్టులు వేగంగా పూర్తి అయ్యేలా దృష్టిపెట్టాలి. పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు బాధ్యత తీసుకోవాలి. మంత్రులు జిల్లాలకు వెళ్లినప్పుడు ఎమ్మెల్యేలకు, జిల్లా పార్టీ అధ్యక్షులకు తప్పకుండా సమాచారం ఇవ్వాలి. కూటమి నేతలతో కూడా సమన్వయం చేసుకోవాలి' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.



మంగళగిరిలోని టి.డి.పి. జాతీయ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు మరియు శాసన సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి...

# ఏపీ హైకోర్టులో సజ్జల క్వాష్ పిటిషన్



**విజయవాడ,అక్టోబరు 18(ఆంధ్రపత్రిక):**ఏపీ హైకోర్టులో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. లుక్ అవుట్ నోటీసును క్వాష్ చేయాలంటూ హైకోర్టులో పిటిషన్ వేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సజ్జల రామకృష్ణారెడ్డి.. ఏపీ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. లుక్ అవుట్ నోటీసును క్వాష్ చేయాలంటూ కోర్టును ఆశ్రయించారు. ఈనెల 25వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోర్టు ఆదేశాలు జారీ చేసిన ఎల్ఓసీ ఇవ్వటంపై కోర్టు ధిక్కరణ కింద క్వాష్ పిటిషన్ వేశారు.

# విజయవాడలో గంజాయి కలకలం

## 148 కేజీల గంజాయి, తుపాకీ స్వాధీనం



**విశాఖపట్నం,అక్టోబరు 18(ఆంధ్రపత్రిక):** విశాఖ ఏజెన్సీ కేంద్రంగా జరుగుతున్న గంజాయి రవాణా గుట్టురట్టయింది. గుట్టు చప్పుడు కాకుండా ఇతర రాష్ట్రాలకు గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న విజయవాడ పటమట పోలీసులు.. రామవరప్పాడు రింగ్ రోడ్ వద్ద తనిఖీలు నిర్వహించి కారులో తరలిస్తున్న రూ.10 లక్షల విలువ చేసే 148 కేజీల గంజాయి పట్టుకున్నారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని ఓ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం చెన్నైకి చెందిన దినేష్ కుమార్ తన స్నేహితుడు ముత్తుతో కలిసి విశాఖలోని ఏజెన్సీ ప్రాంతంలో గంజాయిని కొనుగోలు చేశాడు. గతంలో మధ్యవర్తి ద్వారా గంజాయిని చెన్నైకి సరఫరా చేసిన దినేష్.. డబ్బు అధికంగా వస్తుందన్న ఆశతో కొత్త కారు కొనుగోలు చేసి మరీ దందా కొనసాగించాడు. బిహార్లోని పట్నాకు వెళ్లి రూ.75 వేలతో ఓ తుపాకీని కొనుగోలు చేశాడు. ఎవరైనా ఎదురుతిరిగితే వారిని బెదిరించేందుకే తుపాకీని కొనుగోలు చేశాడని విజయవాడ డీసీపీ మహేశ్వరరావు తెలిపారు. నిందితునిపై గతంలో పలు కేసులున్నాయని వెల్లడించారు.

# శ్రీవారి ఆర్జిత సేవ టికెట్లు విడుదల



**తిరుమల, అక్టోబరు 18 (ఆంధ్రపత్రిక):**కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే తిరుమల శ్రీ వేంకటేశ్వరుడి దర్శనభాగ్యం కోసం ప్రపంచ నలుమూలల నుంచి భారీగా భక్తులు తరలివస్తుంటారు. నిత్యం లక్షల సంఖ్యలో భక్తులు శ్రీవారిని దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలో స్వామివారి దర్శనమే కాకుండా ఆయనకు సేవ చేసే భాగ్యాన్ని కూడా టీటీడీ కల్పించింది. ఈ మేరకు భక్తుల సౌకర్యార్థం కోసం 2025 జనవరికి సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్ల కోటాను ఈ నెలలో టీటీడీ అందుబాటులోకి తేనుంది. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించి 2025 జనవరి కోటాను అక్టోబర్ 19న ఉదయం 10 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవాటికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం అక్టోబరు 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని టీటీడీ ప్రకటించింది. ఈ టికెట్లు పొందిన భక్తులు అక్టోబర్ 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి. కాగా కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా టికెట్లను అక్టోబర్ 22న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.



గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సౌత్ జోన్ స్టీపుల్ చేజ్‌లో జరిగిన అథ్లెట్ల పోటీలు.







మహిళలకు ఉచిత బస్సు సర్వీసును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పల్లె వెలుగు బస్సులో ప్రయాణించిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి..

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com